త్ర - హత్యాయ। తత్। పృథివీమ్। అప్రథయః। తత్। అస్తభ్నాః। ఉత - ఉ। దివమ్ ॥ ౭ ॥

**పదార్థః-** హే **అపూర్వ్య** అపూర్వ. నాస్తి పూర్వం యస్మాత్ సోఽపూర్వః. అపూర్వ ఏవ అపూర్వ్యః. 'పాదార్ఘాభ్యాం చ' అ. ౫।౪।౨౫ ఇతి తాదర్థ్యే యత్. **మఘవన్** ఐశ్వర్యశాలిన్ పరమాత్మన్! **యత్** యదా త్వమ్ **వృత్రహత్యాయ** సృష్ట్యుత్పత్తి కాలే వృత్రాణాం ద్యావాపృథివీప్రథనోత్తమ్భనవిఘ్నభూతానాం మేఘానాం హననాయ. వృత్రోపపదాద్ హన్తేః 'హనస్త చ అ. 3।౧।౧౦౮' ఇతి క్యప్ తకారాన్తాదేశశ్చ. **జాయథాః** ఉద్యుక్తోఽభావః. అడభావశ్ఛాన్దసః. **తత్** తదైవ త్వమ్ పృథివీమ్ భువమ్ **అప్రథయః** విస్తారితవాన్, **ఉత ఉ** అపి చ **తత్** తదైవ **దివమ్** సూర్యమ్ **ఉత్ అస్తభ్నాః** ఉపరి ధారితవాన్. ॥ ౭ ॥

**భావార్థః-** అస్మాకం సౌరమణ్డలస్య జన్మనః పూర్వం గగనే జ్వలద్వాయు సంఘాతరూపా ప్రకాశపుఞ్జమయీ కాచిన్నీహారికాఽఽవిద్యత. అస్మాకం భూమిరన్యే చ గ్రహాస్తత ఏవ ప్రవిభక్తాః. నీహారికాయా అవశిష్టోఽంశః సూర్యో జాతః. నీహారికాయాః ప్రవిభక్తాఽస్మాకం భూరపి ప్రథమం జ్వలద్వాయుపిణ్డరూపైవాసీత్, శనైః శనైః శైత్యమాపద్యమానా సా ద్రవరూపతాం ప్రపేదే. తతో భూయాన్ జలరాశిః సూర్యస్య తీవ్రతాపాద్ వాష్పీభవన్ మేఘత్వం ప్రాప్య సూర్యపృథివ్యోరన్తరాలే స్థితః. తతో

మేఘకృతాఽన్ధతమసవశాత్ పృథివ్యాం సర్వత్ర చిరస్థాయినీ రాత్రిర్వ్యాప్తా. సూర్యతాపస్పర్శాభావాచ్చ ద్రవరూపా పృథివీ శైత్యం ప్రాప్య స్థలరూపతాం గతవతీ. తత ఈశ్వరీయనియమైః స వికరాలో మేఘరాశిర్వృష్ట్యా పునరపి భూమిమేవ ప్రాప్య సముద్రాకారేణ స్థితః. మేఘరూపవృత్రహననానన్తరం చ స్థలరూపా పృథివీ గ్రీష్మవర్షాదివివిధఋతూనాం ప్రాదుర్భావేణ సరిత్పర్వతవృక్షవనస్పత్యాదియుతా సువిస్తీర్ణా సఞ్జాతా. సూర్యశ్చాపి స్వాకర్షణబలేన తాం స్వం పరితః పరిభ్రామయన్నూర్ధ్వమాకాశే పరమేశ్వరమహిమ్నా నిరాలమ్బం స్థితః. స ఏవార్థో మన్త్రగిరా సమాసేనోక్తః. ॥ ౭ ॥

అత్రేన్ద్రపవమానధాతృసవితృవిష్ణువాయునామ్నా పరమేశ్వరస్య స్మరణాదేతద్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సంగతిరస్తీతి వేద్యమ్.

ఇతి షష్ఠే ప్రపాఠకే తృతీయార్ధే ద్వితీయా దశతిః.

ఇతి షష్ఠేఽధ్యాయే ద్వితీయః ఖణ్డః.

౬౦౧. ఈ మంత్రదేవత ఇంద్రుడు. ఈ మంత్రములో ఇంద్ర పరమాత్మయే భూమి మరియు సూర్యుని విస్తీర్ణపరచినాడను విషయము కలదు.

**పదార్థము :**-(అపూర్వ్య) అద్వితీయ (మఘవన్) ఐశ్వర్యశాలివగు ఓ పరమేశ్వరా! (యత్) ఎపుడు నీవు (వృత్రహన్త్యాయ) సృష్ట్యుత్పత్తికాలములో ద్యావా పృథివీలను వ్యాప్తపరచు మరియు ఆకాశమునందు స్థిరపరచుటయందు విఘ్నములవంటి మేఘములను వధించుటకొరకు (జాయథాః) తత్పరము (తత్) ఐనప్పుడు మన (పృథివీమ్) భూమిని (అప్రథయః) విస్తీర్ణమొనర్చినాడు (ఉత ఉ) మరియు (తత్) అప్పుడే (దివమ్) సూర్యుని (ఉత్ అస్తభ్నాః) ఆకాశమున ధరింపజేసినాడు.॥౭॥

**భావార్థము :**- మన సౌరమండలము జన్మించుటకు పూర్వము ఆకాశములో నుండుచున్న గ్యాసుల సమూహమువంటి ప్రకాశపుంజముల ఒక మంచువంటి నీహారిక యుండెడిది. మనభూమి మరియు జన్మించిన గ్రహములు, దానినుండియే వేరైనవి. నీహారికయొక్క మిగిలిన భాగపు అంశము సూర్యుడని యనబడినాడు. నీహారికనుండి వేరుగాయైనట్టి మనభూమియును మొదట నుండుచున్న గ్యాసుల పిండములుగనేయుండెను. క్రమక్రమముగ చల్లబడుచు అవి ద్రవరూపమును పొందినవి. అపుడు అత్యధిక జలరాశులు సూర్యుని తీవ్రతాపముచే ఆవిరిగాయై మేఘముల రూపమున సూర్యుడు మరియు భూమి మధ్యన స్థిరమైపోయినవి. అపుడు మేఘములచే యొనర్చబడిన గాఢాంధకారము కారణమున భూమిపై అంతటను చిరస్థాయియగు రాత్రి వ్యాప్తమైపోయినది. సూర్యతాపముయొక్క స్పర్శమాత్రమైనను లేనందున ద్రవరూపమున గల భూమి చల్లగనై స్థలరూపమును పొందినది. అపుడు ఈశ్వరీయ నియమములచే యవి భయంకర మేఘరాశిగయై వర్షించుచు మరల భూమిపైననే చేరి సముద్రరూపములో స్థిరపడినవి. మేఘరూప వృత్రుల సంహారము తరువాత స్థలరూప పృథివి గ్రీష్మ, వర్ష మున్నగు వివిధ ఋతువుల ఉత్పన్నమువల్ల నదులు, పర్వతములు, వనస్పతులు మున్నగువానితో

గూడినదిగనై అతివిస్తీర్ణమైపోయినది. సూర్యుడు కూడ తన ఆకర్షణ శక్తిచే దానిని తన నలువైపులలో త్రిప్పుచు పైని ఆకాశములో పరమేశ్వరుని మహిమచే ఎట్టి ఆధారములేకుండనే స్థిరముగనుండినది. ఈ విషయములనే ఈ మంత్రశబ్దముల ద్వార సంక్షిప్తముగ చెప్పబడినది. ॥౭॥

ఈ దశతిలో ఇంద్ర, పవమాన, ధాత, సవిత, విష్ణు, వాయు నామములచే పరమేశ్వరుని స్మరణయుండుటచే ఈ విషయములకు పూర్వదశతి విషయములతో సంబంధము గలదు.

**ఆరవప్రపాఠకములోని మూడవఅర్ధముయొక్క రెండవ దశతి సమాప్తమైనది.**

**ఆరవఅధ్యాయములో రెండవఖణ్డము సమాప్తమైనది.**

601. O Eternal God, When Thou manifestest Thyself for the destruction of sins, Thou makest this earth firm and upholdest the heavens. II 7II



## తృతీయా దశతిః

౬౦౨. ఋషిః – వామదేవః। దేవతా – ప్రజాపతిః।

ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ ప్రథమాయాః ప్రజాపతిర్దేవతా.

తం ప్రజాపతిం పరమాత్మానం జీవాత్మానం రాజానం వా ప్రార్థయతే.

౨ ౩ ౨౩ ౨౩ ౧ ౨ర ౩ ౨౩ ౧ ౨ర
౬౦౨. మయి వర్చో అథో యశో౽థో యజ్ఞస్య యత్పయః ।

౩ ౨ ౩౧ ౨ ౩౧ ౨ర
పరమేష్ఠీ ప్రజాపతిర్దివి ద్యామివ దృంహతు ॥ ౧ ॥

౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨
**ప. వి:–** మయి । వర్చః । అథ । ఉ । యశః । అథ । ఉ । యజ్ఞస్య। యత్ । పయః। పరమేష్ఠీ –

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౩
పరమే – స్థి । ప్రజాపతిః – ప్రజా – పతిః । దివి । ద్యామ్ – ఇవ । దృంహతు ॥ ౧ ॥

**పదార్థః- పరమేష్ఠీ** సర్వోచ్చాపదప్రతిష్ఠితః. పరమే స్థానే సర్వోచ్చే పదే తిష్ఠతీతి పరమేష్ఠీ. పరమోపపదాత్ స్థా ధాతోః 'పరమే కిత్' ఉ. ౪ । ౧౦ ఇతి ఇనిః ప్రత్యయః, కిద్వచ్చ,

కిల్త్వాద్ధాతోరాకారలోపః, సప్తమ్యా అలుక్. **ప్రజాపతిః** బ్రహ్మాణ్డస్థానాం సకలానాం ప్రజానామ్ అధిపతిః పరమేశ్వరః, శరీరస్థానాం మనోబుద్ధిప్రాణేన్ద్రియాదీనాం ప్రజానాం పతిః జీవాత్మా, రాష్ట్రస్థానాం ప్రజానాం పతిః రాజా చ **మయి** ప్రార్థయితరి **వర్చః** బ్రహ్మవర్చసమ్, **అథ ఉ** అపి చ **యశః** కీర్తిమ్, **అథ ఉ** అన్యచ్చ **యజ్ఞస్య** ఉపాసనాయజ్ఞస్య, రాష్ట్రయజ్ఞస్య వా **యత్ పయః** యత్ ఆనన్దరూపం సమృద్ధిరూపం వా ఫలం భవతి తత్ **దృంహతు** స్థిరయతు, **ద్యామ్ ఇవ** యథా ప్రజాపతిః పరమేశ్వరః ఆకాశే సూర్యం, ప్రజాపతిః ఆత్మా మస్తిష్కే దీప్తం విజ్ఞానమ్, ప్రజాపతిః రాజా చ రాష్ట్రే విద్యాప్రకాశం ద్రఢయతి తద్వత్. ॥౧॥

**అత్ర శ్లేషోపమాలఙ్కారౌ. ॥౧॥**

**భావార్థః- పరమాత్మకృపయా, ఆత్మనః పురుషార్థేన, రాజ్ఞశ్చ రాజధర్మపాలనేన మనుష్యై- ర్బ్రహ్మవర్చసం యశో యజ్ఞానుష్ఠానఫలం చ సద్య ఏవ ప్రాప్తుం శక్యతే. ॥౧॥**

౬౦౨. ఈ మంత్రమునకు దేవత ప్రజాపతి. దీనియందు ప్రజాపతి పరమాత్మ, జీవాత్మ, లేక రాజుతో ప్రార్థన యొనర్చబడినది.

**పదార్థము :-** (పరమేష్ఠీ) సర్వోన్నత పదవిపై ప్రతిష్ఠితమైయున్న (ప్రజాపతిః) బ్రహ్మాండమునందలి ప్రజలందరి అధిపతియగు పరమాత్మ శరీరముయొక్క మనస్సు, బుద్ధి, ఇంద్రియములు మున్నగు ప్రజల నాయకుడగు జీవాత్మ మరియు రాష్ట్రమునందలి ప్రజల అధిపతియగు రాజు (మయి) ప్రార్థించుచున్న నాయందు (వర్చః) బ్రహ్మవర్చస్సు (అథ ఉ) మరియు (యశః) కీర్తి (అథ ఉ) మరియు (యజ్ఞస్య) ఉపాసనాయజ్ఞముయొక్క లేక రాష్ట్రయజ్ఞముయొక్క (యత్ పయః) ఆనందరూప, లేక సమృద్ధరూపమను ఏ ఫలముగలదో దానిని (దృంహతు) అటులనే స్థిరపరచవలెను. (ఇవ) ఎటుల (దివి ద్యామ్) ప్రజాపతి పరమేశ్వరుడు ఆకాశములో సూర్యుని, ప్రజాపతియగు జీవాత్మ మస్తిష్కములో ఉజ్వల విజ్ఞానమును మరియు ప్రజాపతియగు రాజు రాష్ట్రములో విద్యాప్రకాశమును స్థిరపరచెదరో, అటుల.॥౧॥

ఈ మంత్రములో శ్లేష మరియు ఉపమాలంకారములు గలవు.॥౧॥

**భావార్థము :-** పరమేశ్వరుని కృపవల్ల ఆత్మయొక్క పురుషార్థముచే రాజుయొక్క రాజధర్మపాలనవల్ల మనుష్యులు బ్రహ్మవర్చస్సు, యశస్సు మరియు యజ్ఞానుష్ఠాన ఫలములను శీఘ్రముగా ప్రాప్తించుకొనగలుగుదురు.॥౧॥

602. May God Who is the Lord of all His subjects, make me endowed with splendour, reputation and the spirit of self sacrifice, as He has firmly established the Sun in the heaven. II1II

౬౦౩. ఋషిః – గోతమః। దేవతా – పవమానః సోమః।

ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ ద్వయోః పవమానః సోమో దేవతా. పరమాత్మానం ప్రార్థయతే.

౨ ౩౧ ౨ ౩౧౨ ౩ ౨౩ ౧ ౨ర
౬౦౩. సం తే పయాంసి సముయన్తువాజాః సం వృష్ణ్యాన్య

౩ ౧౨ ౩౧ ౨ ౩౧ ౨
భిమాతి షాహః। ఆప్యాయమానో అమృతాయ

౩౧ ౨ర ౩౧ ౨
సోమ దివి శ్రవాꣳస్యుత్తమాని ధిష్వ ॥ ౨ ॥

౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧
**ప.వి:–** సమ్ । తే । పయాంసి । సమ్ । ఉ । యన్తు । వాజాః । సమ్ । వృష్ణ్యాని । అభిమాతిషా
౨ ౩ ౧ ౨ర ౩౧ ౨ ౩ ౧ ౨ర ౩౧ ౨ ౩ ౧
హః– అభిమాతి –సాహః । ఆప్యాయమానః – ఆ–ప్యాయమానః । అమృతాయ – అ–మృ
౨ర ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨ ౩
తాయ । సోమ । దివి । శ్రవాꣳసి । ఉత్తమాని । ధిష్వ ॥ ౨ ॥

**పదార్థః-** హే **సోమ** పవిత్రతాసంపాదక కరుణారసాగార పరమాత్మన్! **అభిమాతిషాహః** కామాదిశత్రు పరాజయకారిణః **తే** తవ **పయాంసి** ప్రేమరసాః ఆనన్దరసాశ్చ **సం యన్తు** అస్మాన్ ప్రాప్నువన్తు, **ఉ** అపి చ **వాజాః** బలాని **సమ్** అస్మాన్ ప్రాప్నువన్తు. **వృష్ణ్యాని** పురుషార్థయుక్తకర్మాణి **సమ్** అస్మాన్ ప్రాప్నువన్తు. **ఆప్యాయమానః** హృది వర్ధమానః త్వమ్. ఓప్యాయీ వృద్ధౌ. **అమృతాయ** అమరత్వప్రదానాయ **దివి** అస్మాకమ్ ఆత్మని **ఉత్తమాని** ఉత్కృష్టతమాని **శ్రవాంసి** యశాంసి **ధిష్వ** నిధేహి. అత్ర 'సుధితవసుధితనేమధితధిష్వధిషీయ చ. అ. ౭ । ౪ । ౪౫' ఇతి లోణ్మధ్యమైకవచనే దధాతేరిత్వమిడాగమో వా ప్రత్యయస్య ద్విర్వచనాభావశ్చ నిపాత్యతే. ॥ ౨ ॥

**అత్ర యథా సోమశ్చన్ద్రో వర్ధమానః సన్ గగనే ఉత్తమాం చన్ద్రికాం ప్రసారయతీతి ధ్వన్యతే. తేన పరమాత్మా చన్ద్ర ఇవేత్యుపమాధ్వనిః. ॥ ౨ ॥**

**భావార్థః-యథా యథా పరమాత్మధ్యానమస్మాకం వర్ధతే తథా తథాస్మదన్తఃకరణే పరమాత్మా వర్ధమాన ఇవాస్మభ్యమానన్దమాత్మబలం కర్మనిష్ఠత్వముత్తమాని యశాంసి చ ప్రయచ్ఛతి. ॥ ౨ ॥**

౬౦౩. దిగువ రెండు మంత్రముల దేవత పవమానసోముడు. వీనియందు పరమాత్మ ప్రార్థనగలదు.

**పదార్థము :-**(సోమ) పవిత్రత నిచ్చునట్టి కరుణారస సాగరుడవగు ఓ పరమేశ్వరా! (అభి మాతిషాహః) కామక్రోధాది శత్రువులను పరాస్తమొనర్చునట్టి (తే) నీయొక్క (పయాంసి) ప్రేమరసము,

మరియు ఆనందరసము (సంయన్తు) మాకు ప్రాప్తించవలెను (ఉ) మరియు (వాజాః) బలము (సమ్) మాకు ప్రాప్తించవలెను. (వృష్ణ్యాని) పురుషార్థయుక్తమగు కర్మలు (సమ్) మాకు ప్రాప్తించవలెను (ఆప్యాయమానః) హృదయమునందు వృద్ధియగుచున్న నీవు (అమృతాయ) మాకు అమరత్వము ప్రదానమొనర్చుము. అందులకై (దివి) మా ఆత్మలలో (ఉత్తమాని) గొప్ప ఉత్కృష్టమగు (శ్రవాంసి) యశస్సులను (దిష్వ) నిహితమొనర్చుము.॥2॥

ఇచ్చట వృద్ధిచెందుచున్న చంద్రుని ఆకాశములో ఉత్తమ వెన్నెలను వ్యాప్తపరచుటకొరకు ధ్వనించుచున్నది. కావున చంద్రుడు పరమాత్మవంటివాడని ఇచ్చట ఉపమా ధ్వని వెల్లుచున్నది.॥2॥

**భావార్థము :-** ఎట్లెట్లు పరమాత్మయందు మన ధ్యానము వృద్ధియగుచుండునో అట్లట్లే మన అంతః కరణములో పరమాత్మ పెరుగుచుండి మనకు ఆత్మబలము, కర్మనిష్ఠత మరియు ఉత్తమ యశస్సును వృద్ధిపరచుచున్నాడను అనుభూతి కలుగుచుండును.॥2॥

603. O God ! Thou art the punisher of all haughty persons. May we attain all powers and knowledge of all kinds which showers happiness on all. Thou Who art Perfect, grant to the immortal soul good reputation in the light or delight of spiritual knowledge. II2II

౬౦౪. ఋషిః – గోతమః। దేవతా – పవమానః సోమః।

ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ సోమాఖ్యస్య పరమేశ్వరస్య మహిమానమాహ.

2 3 1 2ర 3 23 2 3 1 2 3 2 1
౬౦౪. త్వమిమా ఓష ధీః సోమవిశ్వాస్త్వమపో అజనయస్త్వం గాః । త్వమా

2ర 3 2 1 2 3 1 2ర3 1 2ర
త నోరుర్వా౩ న్తరిక్షం త్వం జ్యోతి షా వి తమోవవర్థ ॥ 3 ॥

2 3 2 1 2ర 1 2ర 3 1 2ర 3 2
**ప. వి:–** త్వమ్ । ఇమాః । ఓషధీః – ఓష –ధీః। సోమ । విశ్వాః । త్వమ్ । అపః।

3 2 3 2 3 1 2 1 2ర
అజనయః। త్వమ్ । గాః । త్వమ్ । ఆ అతనోః । ఉరు। అన్తరిక్షమ్ । త్వమ్ । జ్యోతిషా । వి ।

1 2ర 3
తమః । వవర్థ ॥ 3 ॥

**పదార్థః**- హే **సోమ** సర్వోత్పాదక పరమాత్మన్! యః సవతి చరాచరం జగత్ స సోమః. షు ప్రసవైశ్వర్యయోః. 'అర్తిస్తుసు...' ఉ. ౧ । ౧౪ ఇతి మన్. **త్వమ్** సర్వశక్తిమాన్ **ఇమాః** ఏతాః దృశ్యమానాః **విశ్వాః** సమస్తాః **ఓషధీః** రోగనివారికాః సోమలతాద్యాః, **త్వమ్** సర్వోపకారీ **అపః** జలాని, **త్వమ్** సర్వప్రాణిపాలకః **గాః** ధేనూః **అజనయః** ఉత్పాదితవానసి. **త్వమ్** సర్వవిస్తారకః **ఉరు** విశాలమ్ **అన్తరిక్షమ్** మధ్యలోకమ్ **ఆ అతనోః** విస్తారితవానసి. **త్వమ్** సర్వప్రకాశకః **జ్యోతిషా** సూర్యప్రకాశేన **తమః** రాత్ర్యాః అన్ధకారమ్ **వి వవర్థ** నివారయసి. వృఞ్ వరణే ధాతోః సామాన్యార్థే లిటి 'బభూథాతతన్థజగృమ్భవవర్థేతి నిగమే' అ. ౭ । ౨ । ౬౪ ఇతి నిపాతనాద్ ఇట్ ప్రతిషేధే రూపమ్. ''వవరిథేతి భాషాయామ్. క్రాదిసూత్రాదేవాస్య ప్రతిషేధే సిద్ధే నియమార్థం వచనమ్. నిగమ ఏవ, న భాషాయా'' మితి కాశికావృత్తిః. ॥ 3 ॥

**భావార్థః- పరమాత్మనైవేదం చరాచరరూపం సర్వం జగదుత్పాదితం పాలితం పోషితం వ్యవస్థాపితం చ సర్వాన్ సుఖయతి. ॥ 3 ॥**

౬౦౪. ఈ మంత్రములో సోమపరమేశ్వరుని మహిమను వర్ణించబడినది.

**పదార్థము :**-(సోమ) సర్వోత్పాదకుడవగు ఓ పరమాత్మా! (త్వమ్) సర్వశక్తిమంతుడవగు నీవు (ఇమాః) ఈ దృశ్యమానమగు (విశ్వాః) సకల (ఓషధీః) రోగనివారకమగు సోమలత మున్నగు ఓషధులను (త్వమ్) సర్వోపకారివగు నీవు (అపః) జలములను (త్వమ్) సకలప్రాణుల పాలనకర్తవగు నీవు (గాః) గోవులను (అజనయః) ఉత్పన్నమొనర్చినావు. (త్వమ్) సర్వమును విస్తారపరచునట్టి నీవు (ఉరు) విశాలమగు (అన్తరిక్షమ్) ఆకాశమును (ఆతనోః) విస్తీర్ణమొనర్చినావు (త్వమ్) సర్వప్రకాశకుడవగు నీవు (జ్యోతిషా) సూర్యుని జ్యోతిచే (తమః) రాత్రియొక్క చీకటులను (వి వవర్థ) నివారించెదవు. ॥3॥

**భావార్థము :**- పరమాత్మనే ఈ చరాచరరూప జగత్తంతటిని ఉత్పన్నము, పాలనము పోషణము మరియు వ్యవస్థిత మొనర్చుచు అందరకు సుఖముల నిచ్చుచున్నాడు. ॥3॥

604. O All - impelling God, Thou hast created all the medicinal plants, waters and the milchkine and Thou hast spread the spacious firmament and Thou has dispelled the darkness with light. II3II

౬౦౫. ఋషిః – మధుచ్ఛన్దాః। దేవతా – అగ్నిః । ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథ తిసృణామగ్నిర్దేవతా. పరమాత్మస్తవనవిషయమాహ.

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩౨౩ ౧ ౨
**౬౦౫.** అగ్నిమీడే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్ ।
౧ ౨ ౩ ౧ ౨
హోతారం రత్నధాతమమ్ ॥ ౪ ॥

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩
**ప. వి:–** అగ్నిమ్ । ఈడే । పురోహితమ్ – పురః–హి తమ్ । యజ్ఞస్య। దేవమ్ । ఋ
౧ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
త్విజమ్ । హో తా రమ్ । ర త్నధాతమమ్ – ర త్న –ధాతమమ్ ॥ ౪ ॥

**పదార్థః-** అహమ్ **పురోహితమ్** ధ్యానావస్థాయాం సమక్షం నిహితమ్, **యజ్ఞస్య** దేవపూజాసంగతి కరణదానాత్మకస్య యాగస్య **దేవమ్** ప్రకాశకమ్, **ఋత్విజమ్** సర్వాన్ ఋతూన్ గ్రీష్మవర్షాదీన్ యజతే సంగమయతీతి తమ్, ఋతౌ ఋతౌ ఇజ్యతే పూజ్యతే యః తం వా. అత్ర ఋతు శబ్ద ఉపపదే యజేః 'ఋత్విగ్దధృక్...' అ. ౩ । ౨ । ౫౯ ఇతి క్విన్ ప్రత్యయో నిపాత్యతే. **హోతారమ్** దాతారమ్. జుహోతి దదాతి సుఖాదికం యః స హోతా తమ్. హు దానాదనయోః. **రత్నధాతమమ్** సద్గుణరూపాణాం సువర్ణరజతహీరకాదిరూపాణాం వా రత్నానాం దాతృతమమ్ **అగ్నిమ్** అగ్నివత్ ప్రకాశమానం ప్రకాశకం మాలిన్యదాహకమ్ అగ్రనాయకం పరమాత్మానమ్ **ఈడే** పూజయామి. ॥ ౪ ॥

యాస్కాచార్య ఇమామృచమేవం వ్యాచష్టే - 'అగ్నిమ్ ఈడే' అగ్నిం యాచామి. ఈడిరధ్యేషణాకర్మా పూజాకర్మా వా. పురోహితో వ్యాఖ్యాతో యజ్ఞశ్చ. (పురోహితః పుర ఏనం దధతి. నిరు. ౨ ।౧౨. యజ్ఞః కస్మాత్? ప్రఖ్యాతం యజతికర్మేతి నైరుక్తాః. యాచ్యో భవతీతి వా. యజురున్నో భవతీతి వా. బహుకృష్ణాజిన ఇత్యౌపమన్యవః. యజూంష్యేనం నయన్తీతి వా. నిరు. ౩ । ౧౯) దేవో దానాద్వా దీపనాద్వా ద్యోతనాద్వాద్యుస్థానో భవతీతి వా. యో దేవః సా దేవతా. హోతారం హ్వాతారమ్, జుహోతేర్హోతేత్యౌర్ణవాభః. రత్నధాతమం రమణీయానాం ధనానాం దాతృతమమ్. నిరు. ౭ ।౧౫. ఋత్విక్ శబ్దం చ స ఏవం నిర్వక్తి -''ఋత్విక్ కస్మాత్? ఈరణః, ఋగ్యష్టా భవతీతి శాకపూణిః. ఋతుయాజీ భవతీతి వా.'' నిరు. ౩ ।౧౯.

**భావార్థః- పరమేశ్వరపూజనాయ న కోఽప్యేక ఏవ ఋతుః, ప్రత్యుత స సదా సర్వత్ర సర్వైరారాధనీయస్తత్ప్రకాశాత్ ప్రేరణాం బలం చ ప్రాప్య యజ్ఞాదిషు ప్రవృత్తిర్విధేయా. ॥ ౪ ॥**

౬౦౫. ఈ మూడు మంత్రముల దేవత అగ్ని. ఈ మంత్రములో పరమాత్మస్తుతి విషయము కలదు.

**పదార్థము :-**నేను (పురోహితమ్) ధ్యానావస్థయందెవడు ఎదుటికి వచ్చినిలుచునో, అట్టి (యజ్ఞస్య) దేవపూజ, సంగతీకరణము మరియు దానరూప యజ్ఞమును (దేవమ్) ప్రకాశకుడు

(ఋత్విజమ్) వసంత, గ్రీష్మ, వర్ష మున్నగు ఋతువులన్నింటిని సంగతమొనర్చునట్టి, లేక ప్రతి ఋతువునందును పూజించదగిన (హోతారమ్) సుఖములు మున్నగువాని నిచ్చునట్టి (రత్నధాతమమ్) సద్గుణరూప మరియు బంగారము, వెండి, రత్నములు మున్నగు అతిశయముగ ఇచ్చునట్టి దాతయగు (అగ్నిమ్) అగ్నివలె ప్రకాశవంతుడు, మలినమును దహించివేయువాడు, అగ్రనాయకుడగు పరమాత్మను (ఈడే) పూజించెదను. ॥౪॥

**భావార్థము :-** పరమేశ్వరుని పూజించుటకొరకు ఏదోయొక ఋతువని, దినమనిలేదు. కాని ఆయనను నిరంతరము, అంతటను అందరును పూజించుచుండవలెను. మరియు ఆయన నుండి ప్రేరణను, బలమును పొంది యజ్ఞము మున్నగువానియందు ప్రవృత్తులమై యుండవలెను. ॥౪॥

605. I Praise Self - refulgent God, the Upholder of universe from the very eternity, the Illuminator of all Yajnas or philanthropic activities and the Only Object of adoration in all seasons, the Most Bounteous and the Greatest Possessor of Shining Wealth. (both Spiritual and material). II4II

౬౦౬. ఋషిః - వామదేవః। దేవతా - అగ్నిః। ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ వేదవాచః పరమాత్మన ఏవ యశో గాయన్తీత్యాహ.

౧ ౨ 3 ౨ర 3 ౨ 3 ౨ 3౧ ౨ 3 ౧ ౨ర
౬౦౬. తే మన్వత ప్రథమం నామగోనాం త్రిః సప్త పరమం నామ జానన్।

౧ ౨ 3 ౨ 3క ౨ర 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ర3 ౧ ౨
తాజానతీరభ్య నూషత క్షా ఆవిర్భువన్నరుణీర్యశ సా గావః ॥౫॥

౨ 3 ౨ ౧ ౨ర ౧ ౨ర 3౨ 3 ౨ ౧ ౨ర
**ప. వి:-** తే। అమన్వత। ప్రథమమ్। నామ। గోనామ్। త్రిః। సప్త। పరమమ్। నామ।
3 ౨ 3 ౨ 3 ౨ 3 ౨ 3౨ 3 ౨ 3 ౨ ౧ ౨ర
జానన్। తాః। జానతీః। అభి-అనూషత। క్షాః। ఆవిః। ఆ-విః। భువన్। అరుణీః। యశసా।
౧ ౨ర
గావః ॥౫॥

**పదార్థః-** హే అగ్రణీః పరమాత్మన్! **తే** ప్రసిద్ధా విద్వాంసః **నామ** త్వదీయం నామధేయమ్ **ప్రథమమ్** శ్రేష్ఠమ్ **అమన్వత** మన్యన్తే. **గోనాం త్రిః సప్త** వేదవాచామ్ ఏకవింశతిః అపి, సప్త గాయత్ర్యాదీని, సప్త అజితగత్యాదీని, సప్త చ కృత్యాదీని ఇతి వేదానామ్ ఏకవింశతిః ఛన్దాంసి అపి ఇత్యర్థః. గవామ్ ఇతి ప్రాప్తే పాదాన్తత్వాద్ 'గోః పాదాన్తే. అ. ౭।౧।౫౭' ఇతి నుడాగమః. **నామ** త్వదీయం

నామధేయమ్ **పరమమ్** శ్రేష్ఠమ్ **జానన్** జ్ఞాపయన్తి. **జానతీః** తవ నామ శ్రేష్ఠం జ్ఞాపయన్త్యః **తాః** ప్రసిద్ధాః **క్షాః** అర్థగర్భా వేదవాచః. క్షా క్షియతేర్నివాసకర్మణః. నిరు. ౨।౬. క్షాయయన్తి నివాసయన్తి గూఢమర్థం స్వాత్మని యాస్తాః క్షాః. క్షి నివాసగత్యోః. **అభ్యనూషత** త్వాం స్తువన్తి. అత ఏవ **గావః** తాః వేదవాచః **యశసా** త్వన్మహిమగాన జనితయా కీర్త్యా **అరుణీః** అరుణ్యః ఆరోచమానాః సత్యః **ఆవిర్భువన్** అధ్యేతౄణాం హృది స్వార్థ సముద్ఘాటనేన ప్రకటితా జాయన్తే. తథా చోక్తమ్ - ఉత త్వః పశ్యన్న దదర్శ వాచముత త్వః శృణ్వన్న శృణోత్యేనామ్. ఉతో త్వస్మై తన్వం౧ విసస్రే జాయేవ పత్య ఉశతీ సువాసాః. ఋ. ౧౦।౭౧।౪ ఇతి. ॥౫॥

**అత్ర 'జానన్, జానతీః' ఇత్యుభయత్ర ణ్యర్థగర్భో జ్ఞా ధాతుర్విజ్ఞేయః, వేదవాచామచేతనత్వేన జ్ఞానాసంభవాత్. ॥ ౫ ॥**

**భావార్థః-వేదవాచః సంభూయ యస్య పరబ్రహ్మణో మహిమానం గాయం గాయం న శ్రామ్యన్తి, యస్య చ యశోమయస్య మాహాత్మ్యకీర్తనేన తాః స్వయమపి యశోమయ్యః సఞ్జాతాః, తన్మహి- మాఽస్మాభిరపి కుతో న గేయః. ॥ ౫ ॥**

౬౦౬. వేదవాణులు పరమాత్మ యశస్సునే గానమొనర్చుచుండునని ఈ మంత్రములో వర్ణించబడినది.

**పదార్థము :**- అగ్రనాయకుడవగు ఓ పరమాత్మా! (తే) ప్రసిద్ధ విద్వాంసులు (నామ) నీ నామమును (ప్రథమమ్) ముఖ్యము, శ్రేష్ఠమని (అమన్వత) నమ్ముదురు (గోనాం త్రిః సప్త) ఇరువదొక్క వేదవాణులు అనగా గాయత్రిమున్నగు ఇరువదొక్క ఛందములుగల ఋచలుకూడ (నామ) నీ నామమును (పరమమ్) శ్రేష్ఠమని (జానన్) ఎరుగును (జానతీః) నీయొక్క నామమును సర్వశ్రేష్ఠమని ఎరుగుచు (తాః) ఆ అర్థ గర్భితమైన వేదవాణులు (యశసా) నీయొక్క మహిమగానజనితమైన యశస్సుచే (అరుణీః) ప్రకాశవంతమగుచు (ఆవిర్భువన్) అధ్యయనమొనర్చువారి హృదయములందు ప్రకాశించుచుండును. మరియు తన రహస్యార్థములను విప్పుచుండును. ॥౫॥

**భావార్థము :**-వేదవాణులు కలిసి ఏ పరబ్రహ్మయొక్క మహిమను గానమొనర్చుటయందు అలుపులేని తన్మయత్వమునొందుచుండునో, ఏ యశస్వియగు పరబ్రహ్మ మహాత్మ్యముయొక్క కీర్తనవల్ల వారు స్వయముగనే యశోమయులగుచుందురో, అట్టి పరమేశ్వరుని మహిమను మనముకూడ తప్పక గానమొనర్చుట మంచిది. ॥౫॥

606. Wise men regard God as the Origin of the Vedic language and the Veda consisting of 21metres as the best. The Vedic speech gives instruction to the people of the earth, telling them about every important subject and it manifests itself with its splendour like the redcoloured rays. II5II

౬౦౭. ఋషిః - గృత్సమదః। దేవతా - అగ్నిః । ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ నదీ దృష్టాన్తేన పరమాత్మనో మహిమానమాహ.

2 3 1 2ర 3 1 2 3 2 3 2 3క 2ర
౬౦౭. సమన్యా యన్త్యుప యన్త్యన్యాః సమానమూర్వం న ద్యస్పృణన్తి ।

2 3 2 3 1 2 3 1 2 3 1 2ర 3 1 2 3 1 2
తమూశుచిం శుచయో దీదివాంసమపాన్నపా తముప యన్త్యాపః ॥ ౬ ॥

2 3 2 3 2 1 2ర 1 2ర 3 2 3 2
**ప.విః-** సమ్ । అన్యాః- అన్-యాః । యన్తి । ఉప యన్తి । అన్యాః- అన్-యాః।
3 2 3 2 3 2 3క 2 3 2 3 1 2ర 1 2ర
సమానమ్ - సమ్-ఆనమ్ । ఊర్వమ్ । న ద్యః । పృణన్తి । తమ్ । ఉ । శుచిమ్ । శుచయః ।
3 2 2 3 2 1 2ర 1 2ర 3 1 2ర
దీదివాంసమ్ । అపామ్ । నపా తమ్ । ఉప । యన్తి । ఆపః ॥ ౬ ॥

**పదార్థః- అన్యాః** కాశ్చన నద్యః **సం యన్తి** పరస్పరం సంస్పృజ్య సముద్రం గచ్ఛన్తి, **అన్యాః** ఇతరాశ్చ **ఉపయన్తి** స్వతన్త్రతయా పృథక్ పృథక్ సముద్రమ్ ఉపగచ్ఛన్తి, **నద్యః** తాః సర్వా అపి సరితః **సమానమ్** ఏకమేవ **ఊర్వమ్** సముద్రాగ్నిమ్ **పృణన్తి** ప్రీణయన్తి. పృణ ప్రీణనే, తుదాదిః. తథైవ **తమ్ ఉ** తమేవ **శుచిమ్** పవిత్రమ్, **దీదివాంసమ్** దేదీప్యమానమ్. దివుః దీప్త్యర్థః, లిటః క్వసుః. **అపామ్** ఆప్తానాం ప్రజానామ్ **నపాతమ్** న పాతయితారమ్ అగ్నిం పరమాత్మానమ్ **ఆపః** ఆప్తాః ప్రజాః **ఉప యన్తి** ఉపగచ్ఛన్తి. ॥ ౬ ॥

**అత్ర వ్యంగ్యసామ్యయోర్ద్వయోర్వాక్యయోరేకోఽపి సామాన్యోధర్మః 'పృణన్తి, ఉపయన్తి' ఇతి పృథక్ శబ్దాభ్యాం నిర్దిష్ట ఇతి ప్రతివస్తూపమాలఙ్కారః. 'సమ, సమా', 'న్యా, న్యా', 'యన్త్య, యన్త్య', 'శుచి, శుచ', 'పయన్త్య, పయన్త్యా' ఇతి చ సర్వత్ర ఛేకానుప్రాసః. ॥ ౬ ॥**

**భావార్థః-యథా వ్యాప్తా నద్య ఏకమేవ సముద్రాగ్నిం ప్రీణయన్తి తథైవాప్తాః ప్రజా ఏకమేవ పర- మాత్మాగ్నిం ప్రాప్నువన్తి. ॥ ౬ ॥**

౬౦౭. ఈ మంత్రములో నదుల దృష్టాంతముచే పరమాత్మ మహిమను వర్ణించబడినది.

**పదార్థము :-**(అన్యాః) కొన్ని నదులు (సం యన్తి) పరస్పరము కలిసికొనుచు సముద్రమును చేరుచుండును (అన్యాః) మరికొన్ని నదులు (ఉపయన్తి) స్వతంత్రరూపమున వేర్వేరుగనే సముద్రమునకు చేరుచుండును. (నద్యః) ఆ నదులన్నియును (సమానమ్) ఒకేరీతిలో (ఊర్వమ్) సముద్రముయొక్క

అగ్నిని (పృణన్తి) తృప్తిపరచుచుండును. ఇదే విధముగ (తమ్ ఉ) అదే (శుచిమ్) పవిత్రమగు (దీదివాంసమ్) దేదీప్యమానముగ (అపామ్) ఆప్తులగు ప్రజలను (నపాతమ్) పతితమొనర్చనట్టి, ఉన్నత పరచునట్టి పరమాత్మరూప అగ్నిని (ఆపః) ఆప్తప్రజలు (ఉపయన్తి) పొందుచుందురు.।౬॥

ఈ మంత్రములో వ్యంగ్య, సామ్యముగల రెండు వాక్యములలో ఒకే సామాన్య ధర్మము 'పృణన్తి' మరియు ' ఉపయన్తి' అను వేర్వేరు శబ్దములచే వర్ణించబడిన కారణమున 'ప్రతి వస్తూపమాలంకారము గలదు. 'సమ, సమా', 'న్యా, న్యా' 'యన్తు, యన్త్య' 'పయన్త్య' పయన్త్యా లలో ఛేకానుప్రాసము గలదు.।౬॥

**భావార్థము :-** వ్యాప్తమగు నదులెటుల ఒకే సముద్రమును నింపుచుండునో, అటులనే ఆప్తప్రజలు ఒకే పరమాత్మను ప్రాప్తించుకొనుచుందురు. ।౬॥

607. As some rivers go to the sea, others also join the sea and they thus fill it up. In the same way, the subjects which are pure in their character and are calm like the water, approach wise men who shine on account of their purity and calm nature and who do not allow noble deeds to die out. They help people to complete their noble deeds by giving their Moral and financial support. ll6ll

౬౦౮. ఋషిః – వామదేవః। దేవతా – రాత్రిః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ రాత్రిర్దేవతా. రాత్రిరూపాం యువతిం వర్ణయతి.

౧ ౨ర౩ ౧ ౨ ౩౧ ౨ర ౩ ౧ ౨ర
**౬౦౮. ఆ ప్రాగా ద్భద్రా యువతిరహ్నః కేతూన్త్సమీర్త్సతి ।**

౧ ౨ ౩ ౨ ౩౧౨౩ ౧౨౩ ౧౨౩౧ ౨
**అభూద్భద్రా నివేశనీ విశ్వస్య జగతో రాత్రీ ॥ ౭ ॥**

౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨
**ప.పా:-** ఆ । ప్ర । ఆ । అగాత్ । భద్రా । యువతిః । అహ్నః- అ -హ్నః । కేతూన్ ।

౩ ౧ ౨ర ౩ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ర ౧౨ర ౧౨ర ౧ ౨ర
సమ్-ఈర్త్సతి । అభూత్ । భద్రా । నివేశనీ - ని -వేశనీ । విశ్వస్య । జగతః । రాత్రీ ॥ ౭ ॥

**పదార్థః-** **ప్రథమః** రాత్రిపక్షే. **భద్రా** సుఖకరీ **యువతిః** రాత్రిరూపా యువతిః **ఆ ప్రాగాత్** ప్రకృష్టతయా ఆగతాస్తి, **అహ్నః** దివసస్య **కేతూన్** కిరణాన్ **సమీర్త్సతి** సంవేష్టయతి. ఋధు వృద్ధౌ, సంపూర్వోఽత్ర వేష్టనార్థః. స్వార్థే సని 'ఆప్ జ్ఞప్యృధామీత్. అ. ౭ । ౪ । ౫౫.' ఇతి ధాతోరచ

ఈకారాదేశః. ఏషా **రాత్రీ** రాత్రి - యువతిః. రాత్రేశ్చాజసౌ. అ. ४।१।३१ ఇతి రాత్రిశబ్దాద్ జీపి దీర్ఘాన్తం రూపమ్. **విశ్వస్య** సమ్పూర్ణస్య **జగతః** సంసారస్య **నివేశనీ** విశ్రామదాయినీ **భద్రా** కల్యాణకరీ చ **అభూత్** జాతాऽస్తి.

అథ **ద్వితీయః** యోగనిద్రాపక్షే. **భద్రా** సుఖకరీ **యువతిః** యోగనిద్రారూపా యువతిః ఆ ప్రాగాత్ సద్య ఏవ యోగమార్గే ప్రాప్తాऽస్తి. **అహ్నః** దివసోపలక్షితస్య సాంసారిక విషయభోగస్య **కేతూన్** ప్రభావాన్ **సమీర్త్సతి** సంకోచయతి. ఏషా **రాత్రీ** సమాధిదశారూపా యోగనిద్రా **విశ్వస్య** సమ్పూర్ణస్య **జగతః** క్రియామయస్య మనో వ్యాపారస్య **నివేశనీ** ప్రస్వాపయిత్రీ, అత ఏవ **భద్రా** ఆనన్దజనికా **అభూత్** సమ్పన్నాऽస్తి. ॥ ౨ ॥

**అత రాత్రౌ యువతిత్వారూపాద్ రూపంకాలఙ్కారః. యథా కాచిద్ యువతిరితస్తతో గృహే వికీర్ణం వస్తుజాతం సఞ్చినోతి, పత్యే చ సుఖకరీ విశ్రామదాయినీ చ భవతి, తథైవేయం రాత్రిర్దివసే వికీర్ణాన్ కిరణాన్ సంకోచయతి సర్వేభ్యో విశ్రామదాయినీ చ జాయతే ఇతి తాత్పర్యమ్. ॥ ౨ ॥**

**భావార్థః-రాత్రిరివ యోగసమాధినిద్రా యోగిభ్యో భద్రాऽऽహ్లాదకరీ విశ్రామదాయినీ చ భవతి. ॥ ౨ ॥**

౬౦౧. ఈ మంత్రమునకు దేవత రాత్రి. రాత్రిరూప యువతియొక్క వర్ణన ఇందు కలదు.

**పదార్థము :-మొదట రాత్రి పక్షములో:-** (భద్రా) సుఖమునిచ్చునట్టి (యువతిః) రాత్రిరూప యువతి (ఆ ప్రాగాత్) చక్కగా వచ్చినది. (అహ్నః) పగలుయొక్క (కేతూన్) కిరణములను (సమీర్త్సతి) మడతపెట్టుచున్నది. అనగా ప్రోగు చేయుచున్నది. (రాత్రీ) ఈ రాత్రిరూప యువతి (విశ్వస్య) సంపూర్ణ (జగతః) ప్రపంచమునకు (నివేశనీ) విశ్రాంతి నిచ్చు మరియు (భద్రా) కల్యాణకారిణి (అభూత్) యైనది.

**రెండవది యోగనిద్రపక్షములో :-** (భద్రా) సుఖదాయిని (యువతిః) యోగనిద్రారూప యువతి (ఆ ప్రాగాత్) శీఘ్రముగానే యోగమార్గమునకు వచ్చినది. (అహ్నః) ప్రాపంచిక విషయభోగరూప పగటియొక్క (కేతూన్) ప్రభావములను (సమీర్త్సతి) సంకుచితమొనర్చుచున్నది. ఈ (రాత్రీ) సమాధి స్థితివంటి యోగనిద్ర (విశ్వస్య) సంపూర్ణ (జగతః) క్రియాశీలమగు మనోవ్యాపారములను (నివేశనీ) నిద్రింపజేయునట్టి మరియు ఇందుకొరకు (భద్రా) ఆనందజనకముగ (అభూత్) యైనది. ॥౨॥

ఈ మంత్రములో రాత్రియందు యువతిత్వ ఆరోపణకారణమున రూపకాలంకారము గలదు. తాత్పర్యమేమన. 'ఏ యువతియైనను ఎటుల గృహములో చెల్లా చెదరుగ పడియున్న వస్తువులను

మడతపెట్టి ఒక్కచోటికి చేర్చునో మరియు భర్తకొరకు సుఖదాయిని, విశ్రాంతి నిచ్చుదానిగ నుండునో, అటులనే ఈ రేయింబవళ్లు విడిపోయిన కిరణములను కూర్చిపెట్టును. మరియు ఎల్లరకు విశ్రాంతి నిచ్చునవిగ నగును. ॥౭॥

**భావార్థము :**- రాత్రివంటి యోగసమాధిరూప నిద్ర, యోగులకు భద్రము, ఆహ్లాదకరము మరియు విశ్రాంతిదాయినిగ నుండును. ॥౭॥

608. (1) The Science of God (బ్రహ్మవిద్యా) is the giver of happiness to all people, like a young wife to her husband and she gives knowledge and thus serves all. She manifests herself well.

(2) The night, affording rest to the whole world was a source of happiness. Now has come this blissful young Dawn, that urges the light of the day. II7II

౬౦౯. ఋషిః - భరద్వాజో బార్హస్పత్యః। దేవతా - వైశ్వానరః।

ఛన్దః - జగతీ। స్వరః - నిషాదః.

అథ వైశ్వానరోఽగ్నిర్దేవతా. పరమేశ్వరం ప్రతి స్తుతివచాంసి గచ్ఛన్తీత్యాహ.

౬౦౯. ప్రక్షస్య వృష్ణో అరుషస్య నూ మహః ప్ర నో వచో విదథా జాతవేదసే।
వైశ్వానరాయ మతిర్నవ్యసే శుచిః సోమ ఇవ పవతే చారురగ్నయే॥ ౮ ॥

**ప. వి:-** ప్రక్షస్య- ప్ర -క్షస్య। వృష్ణః। అరుషస్య। ను। మహః। ప్ర। నః। వచః। విదథా। జాతవేదసే - జాత -వేదసే। వైశ్వానరాయ - వైశ్వ -నరాయ। మతిః। నవ్యసే। శుచిః। సోమః। ఇవ। పవతే। చారుః। అగ్నయే॥ ౮ ॥

**పదార్థః-** **ప్రక్షస్య** సర్వైః పదార్థైః సంపృక్తస్య, సర్వవ్యాపకస్య. పృచీ సమ్పర్కే బాహులకాద్ ఔణాదికః సః ప్రత్యయః. **వృష్ణః** సుఖాదివర్షకస్య, **అరుషస్య** ఆరోచమానస్య వైశ్వానరస్య పరమాత్మనః. అరుషీః ఆరోచనాత్ ఇతి నిరుక్తమ్. ౧౨।౭. **ను** నిశ్చయేన **మహః** అతీవ మహత్త్వం పూజ్యత్వం వా వర్తతే. మహి వృద్ధౌ, మహ పూజాయామ్. **విదథా** విదథే జ్ఞానయజ్ఞే. అత్ర 'సుపాం సులుక్.... అ. ౭।౧।౩౯' ఇతి. సప్తమ్యా ఆకారాదేశః. **జాతవేదసే** సర్వేషామ్ ఉత్పన్నపదార్థానాం జ్ఞాత్రే తస్మై

వైశ్వానరాయ పరమాత్మనే **నః వచః** అస్మాకం స్తుతివచనమ్ **ప్ర** ప్రపవతే ప్రకర్షేణ గచ్ఛతి. కిఞ్చ నవ్యసే నవీయసే వైశ్వానరాయ సర్వజనహితకరాయ తస్మై **అగ్నయే** అగ్రనాయకాయ పరమాత్మనే అస్మాకమ్ **శుచిః** పవిత్రా, **చారుః** రమ్యా **మతిః** బుద్ధిః, విచారసరణిః **పవతే** ప్రవృత్తా భవతి. కథమివ? **ఇవ** యథా **శుచిః** పవిత్రః **చారుః** మనోజ్ఞః **సోమః** సోమౌషధిరసః **పవతే** ద్రోణకలశం గన్తుం ప్రవాహితో భవతి, యద్వా, యథా **శుచిః** ప్రదీప్తః **చారుః** ఆహ్లాదకః **సోమః** చన్ద్రః **వైశ్వానరాయ** సూర్యాయ, సూర్యం పరితః ఇత్యర్థః **పవతే** అన్తరిక్షే గచ్ఛతి.।౮॥

**అత్రోపమాలఙ్కారః. ॥ ౮ ॥**

**భావార్థః-సర్వాన్తర్యామిణం సుఖవర్షకం తేజస్వినం సర్వజ్ఞం సర్వజనహితకారిణం మార్గదర్శకం పరమేశ్వరం ప్రతి సుస్తోత్రాణి సర్వైః ప్రవర్తనీయాని. ॥ ౮ ॥**

౬౦౯. ఈ మంత్రదేవత వైశ్వానర అగ్ని. దీనియందు పరమాత్మ యెడ స్తుతి వచనములను ప్రవృత్తమొనర్చు వర్ణన కలదు.

**పదార్థము :-** (ప్రక్షస్య) సకల పదార్థములందు చేరియున్న, అనగా సర్వవ్యాపకుడు (వృష్ణః) సుఖములు మున్నగువానిని వర్షింపజేయువాడు (అరుషస్య) దీప్తిమంతుడగు పరమాత్మ (ను) నిశ్చయముగనే (మహః) అత్యంత మహత్వము మరియు పూర్ణత్వము, పూజ్యత్వము గలిగియున్నాడు. (విదథా) జ్ఞానయజ్ఞములో (జాతవేదసే) సమస్త ఉత్పన్న పదార్థముల నెరిగినట్టి వైశ్వానర పరమాత్మకొరకు (నః వచః) మా స్తుతివచనములు (ప్ర) ఉత్తమముగ ప్రవృత్తమగుచుండును. మరియు (నవ్యసే) అత్యంత నవీనము (వైశ్వానరాయ) సకల జనులకు హితము గలిగించునట్టి (అగ్నయే) ఆ అగ్రనాయకుడగు పరమేశ్వరునకు మా యొక్క (శుచిః) పవిత్ర (చారుః) రమణీయ (మతిః) బుద్ధి, ఆలోచనాధారలు (పవతే) ప్రవృత్తమగుచున్నవి. (ఇవ) ఎటుల (శుచిః) పవిత్రము (చారుః) మనోహరమునగు (సోమః) సోమ ఓషధీరసము (పవతే) ద్రోణకలశములందు చేరుటకొరకు ప్రవహించుచుండునో లేక అటులనే (శుచిః) ప్రకాశించు (చారుః) ఆహ్లాదకారి (సోమః) చంద్రుడు (వైశ్వానరాయ) సూర్యుని ప్రదక్షిణ యొనర్చుటకు (పవతే) అంతరిక్షములో నడుచుచుండును.।౮॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు.।౮॥

**భావార్థము :-** సర్వాంతర్యామి, సుఖములను వర్షింపజేయువాడు, తేజోవంతుడు, సర్వజ్ఞుడు, సకలజనుల హితకారి, మార్గదర్శకుడునగు పరమేశ్వరుని యెడ ఉత్తమ స్తోత్రములను ప్రజలెల్లరును గానము మరియు వ్యాప్తము నొనర్చుచుండవలెను.।౮॥

609. Let our tongues praise in the Yajna, the splendour of God Who pervades all, is the Showerer of happiness, is Omniscient and Omnipotent. Our noble pure wisdom and intention are manifest nicely like the bliss of the Lord and are dedicated to Him. II8II

౬౧౦. ఋషిః - భరద్వాజో బార్హస్పత్యః। దేవతా - విశ్వేదేవాః।

ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ విశ్వేదేవాః దేవతాః. తాన్ ప్రత్యుచ్యతే.

౧౨ ౩౧ ౨ర ౩ ౨౩ ౧ ౨ర
**౬౧౦.** విశ్వే దేవామమ శృణ్వన్తు యజ్ఞముభే రోద సీ

౩౧ ౨ర౩ ౧౨ ౨ ౩౧౨ ౩౧౨
అపాంనపాచ్చమన్మ। మావోవచాసి పరిచక్ష్యాణి

౩ ౨ఉ ౩ ౧౨
వోచం సుమ్నేష్విద్వో అన్తమా మదేమ ॥ ౯ ॥

౧౨ర ౩౨ ౧ ౨ర ౩ ౨ ౩౧ ౨ ౧౨ర౩౧౨ ౩౨
**ప. వి:-** విశ్వే । దేవాః। మమ । శృణ్వన్తు । యజ్ఞమ్ । ఉభే ఇతి । రోద సీ ఇతి । అపామ్।
౧౨ర ౩ ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౧౨ ౩ ౧ ౨ర ౩ ౧
నపాత్ । చ । మన్మ। మా । వః। వచాంసి । పరిచక్ష్యాణి - పరి-చక్ష్యాణి । వోచమ్ । సుమ్నే
౨ ౩ ౧౨ర ౩
షు - ఇత్ । వః। అన్తమాః । మదేమ ॥ ౯ ॥

**పదార్థః**- ప్రథమో౽ధ్యాత్మ విషయకః. **విశ్వే దేవాః** జ్ఞానప్రకాశకాః శరీరస్థాః సర్వే మనోబుద్ధిజ్ఞానేన్ద్రియ రూపాః దేవాః, **ఉభే రోదసీ** ఉభౌ ప్రాణాపానౌ, **అపాం నపాత్ చ** ప్రాణానాం న పాతయితా జీవాత్మా పరమేశ్వరశ్చ **మమ** మదీయమ్ **యజ్ఞమ్** విషయేన్ద్రియ సంసర్గేణ ప్రాప్యమ్ **మన్మ** విజ్ఞానమ్ **శృణ్వన్తు** పూరయన్తు. శ్రవణార్థానాం ధాతూనాం పూరణార్థే బహుధా ప్రయోగదర్శనాత్. హే శరీరస్థాః దేవాః ! **వః** యుష్మదర్థమ్ అహమ్ **పరిచక్ష్యాణి** నిన్ద్యాని **వచాంసి** వచనాని **మా వోచమ్** న కథయేయమ్ - అహో, కుణ్ఠితం మదీయం మనః, కుణ్ఠితా బుద్ధిః, అశక్తాని ఇన్ద్రియాణి ఇత్యాదిప్రకారేణ నిరాశావచనాని నోచ్చారయేయమ్, ప్రత్యుత యుష్మచ్ఛక్తేర్గుణగానపూర్వకం యుష్మత్సకాశాదధికాధికం లాభం ప్రాప్నుయామ్. వయం సర్వే౽పి **వః** యుష్మాకం, పూర్వోక్తానాం మనోబుద్ధీన్ద్రియప్రాణజీవాత్మానామ్ **అన్తమాః** నికటతమాః సన్తః **సుమ్నేషు** యుష్మత్ప్రదత్తేషు సుఖేషు **మదేమ** తృప్యేమ.

అథ **ద్వితీయో** రాష్ట్ర విషయకః. **విశ్వే దేవాః** సర్వే విద్వాంసః, **ఉభే రోదసీ** ఉభే రాజపరిషదౌ. సభా సమితిశ్చ. సభా చ మా సమితిశ్చావతాం ప్రజాపతేర్దుహితరౌ సంవిదానే. అథర్వ... ౭।౧౨।౧ ఇతి మన్త్రోక్తే. **అపాం నపాత్ చ** ప్రజానాం న పాతయితా రాజా చ **మమ** మదీయమ్ **యజ్ఞమ్** రాష్ట్రయజ్ఞవిషయకమ్ **మన్మ** విచారమ్ **శృణ్వన్తు** ఆకర్ణయన్తు. హే ఉక్తాః

దేవాః ! **వః** యుష్మదర్థమ్, అహమ్ **పరిచక్ష్యాణి** నిన్ద్యాని **వచాంసి** వచనాని **మా వోచమ్** న ప్రోచ్చారయేయమ్. వయమ్ వః యుష్మాకమ్ **అన్తమాః** అన్తికతమాః సన్తః **సుమ్నేషు** యుష్మత్ప్రదత్తేషు సుఖేషు **మదేమ** ఆనన్దేమ. ॥ ౬ ॥

**అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౬ ॥**

**భావార్థః- మనుష్యైః శరీరస్థానాం దేవానామాత్మమనోబుద్ధిప్రాణేన్ద్రియాణాం, రాష్ట్రస్థానాం చ దేవానాం విద్వదమాత్యన్యాయాధీశనృపత్యాదీనాం సాహాయ్యేన సర్వవిధః సముత్కర్షః సాధనీయః. ॥ ౬ ॥**

౬౧౦. విశ్వేదేవాః అను ఈ మంత్రదేవత ఆయనయెడ ఇట్లు చెప్పబడినది.

**పదార్థము :-మొదట అధ్యాత్మపక్షములో :-** (విశ్వేదేవాః) జ్ఞానప్రకాశక శరీరమునందుగల సమస్త మనస్సు, బుద్ధి, జ్ఞానేంద్రియరూప దేవతలు ( ఉభే రోదసీ) ప్రాణము, అపానము రెండును (అపాం నపాత్ చ) ప్రాణములను పతితముగానీయనట్టి జీవాత్మ మరియు పరమాత్మ (మమ) నాయొక్క (యజ్ఞమ్) విషయములు మరియు ఇంద్రియముల కలయికచే లభించునట్టి (మన్మ) విజ్ఞానమును (శృణ్వన్తు) పూర్ణపరచవలెను. శరీరమునందుగల ఓ దేవతలారా! (వః) మీకొరకు నేను (పరిచక్ష్యాణి) నిందనీయ (వచాంసి) వచనములను (మా వోచమ్) పలుకకుందును. అయ్యో! నా మనస్సు మందబుద్ధిగ య్యైపోయినది. ఇంద్రియములు బలహీనమ్మైపోయినవి. మున్నగు నిరాశావచనములను పలుకకుందునుగాక! కాని నీ శక్తియొక్క గుణగానమొనర్చుచు నీ వద్దినుండి అధికాధిక లాభమును పొందుచుందునుగాక! మే మెల్లరము (వః) నీకు (అన్తమాః) అతి సమీపస్థులమై (సుమ్నేషు) నీవు ప్రసాదించిన సుఖములందు (మదేమ) తృప్తిగనుందుము.

**రెండవది రాష్ట్ర పక్షములో :-** (విశ్వేదేవాః) విద్వాంసులందరును (ఉభే రోదసీ) రాజ్య పరిషత్తులు రెండింటియందును, అనగా సభ మరియు సమితి (అపాం నపాత్ చ) ప్రజలను పతనముగానీయనట్టి రాజు (మమ) నాయొక్క (యజ్ఞమ్) రాష్ట్రయజ్ఞవిషయమునకు సంబంధించిన (మన్మ) ఆలోచనలను (శృణ్వన్తు) వినవలెను. పైన సూచించిన ఓ దివ్యపురుష [దేవత]లారా! (వః) మీ యెడ నేను (పరిచక్ష్యాణి) నిందనీయ (వచాంసి) వచనములను (మా వోచమ్) పలుకకుందును. మేము (వః) నీకు (అన్తమాః) సమీపమున నుండి (సుమ్నేషు) మీరిచ్చినట్టి సుఖములందు (మదేమ) ఆనందితులమ్మైయుందుము. ॥౬ ॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౬ ॥

**భావార్థము :-** మనుష్యులు శరీరస్థ దేవతలగు ఆత్మ, మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియముల మరియు రాష్ట్రస్థ దేవతలగు విద్వాంసులు, రాజ్యమంత్రులు, న్యాయాధీశుడు, రాజు మున్నగువారి సహాయముతో సకల విధములగు అభివృద్ధులను పొందుచుండవలెను. ॥౬ ॥

610. May all truthful enlightened persons listen to my prayer, whether they are on earth or in heaven in emancipated state. May God Who does not allow noble actions to die out, also listen to my prayer. May I never go against your instructions, but repeat them when ever occasions of joy occur. May we always enjoy true happiness, being nearest to you, O wise men. II9II

౬౧౧. ఋషిః - వామదేవః। దేవతా - లిఙ్గోక్తాః।

ఛన్దః - మహాపఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ మన్త్రోక్తా ద్యావాపృథివ్యాదయో దేవతాః. యశః ప్రార్థ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౨ ౩ ౧ ౨
౬౧౧. యశో మా ద్యావాపృథివీ యశో మేన్ద్రబృహస్పతీ। యశో భగస్య

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౨
విన్దతు యశో మా ప్రతి ముచ్యతామ్। యశస్వ్యా౩స్యాః

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సంసదోఽహం ప్రవదితా స్యామ్ ॥౧౦॥

౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౩
**ప. వి:-** యశః। మా। ద్యావా పృథివీ ఇతి। యశః। మా। ఇన్ద్రబృహస్పతీ - ఇన్ద్ర౩

౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨
బృహస్పతీ ఇతి। యశః। భగస్య। విన్దతు। యశః। మా। ప్రతి। ముచ్యతామ్। యశస్వీ।

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩
అస్యాః। సంసదః - సమ్ - సదః। అహమ్। ప్రవదితా - ప్ర-వదితా। స్యామ్ ॥౧౦॥

**పదార్థః- ద్యావాపృథివీ** ద్యావాభూమీ ప్రాణాపానౌ మాతాపితరౌ సభాసమితీ వా **మా** మామ్ **యశః** కీర్తిం ప్రాపయతామ్, **ఇన్ద్ర బృహస్పతీ** విద్యుద్వాయూ పరమాత్మజీవాత్మానౌ క్షత్రియబ్రాహ్మణౌ వా **మా** మామ్ **యశః** కీర్తిం ప్రాపయతామ్. **భగస్య** రజతసువర్ణమణి ముక్తాదిరూపస్య సత్యాహింసాస్తేయజ్ఞాన - వైరాగ్యాదిరూపస్య సురాజ్యచక్రవర్తి రాజ్యాదిరూపస్య చ ధనస్య **యశః** కీర్తిః **విన్దతు** మాం ప్రాప్నోతు **యశః** సర్వవిధా కీర్తిః **మా** మామ్ **ప్రతి ముచ్యతామ్** ధారయతు. ముచ్లృ మోచనే తుదాదౌ పఠ్యతే, బాహులకాదత్ర దివాదిః ప్రయుక్తః, ప్రతిపూర్వశ్చ ధారణార్థేఽపి వర్తతే. **అహమ్** ప్రార్థీ **అస్యాః** ఏతస్యాః **సంసదః** పరిషదః **యశస్వీ** కీర్తిశాలీ **ప్రవదితా** వక్తా స్యామ్ భూయాసమ్. ॥౧౦॥

అత్ర 'యశః' ఇత్యస్య పునః పునరావృత్త్యా యశసో బహుస్పృహణీయత్వం సూచ్యతే. 'యశో' ఇత్యస్య చతుః కృత్వః 'యశో మా' ఇత్యస్య చ ద్విరావృత్త్యా లాటానుప్రాసః. ॥ ౧౦ ॥

భావార్థః- బ్రహ్మాణ్డే ద్యావాపృథివ్యౌ, దేహే ప్రాణాపానౌ, సమాజే మాతాపితరౌ, రాష్ట్రే సభాస- మిత్యౌ స్వస్వయశసా యథా భాసేతే, యథా చ పరమాత్మజీవాత్మనో ర్విద్యుత్పవనయోర్బ్రాహ్మణ- క్షత్రియయోశ్చ యశః సర్వత్ర వ్యాప్తం, తథైవ వయమపి ధనధాన్యజ్ఞానస్వాస్థ్యదీర్ఘాయుష్యచక్రవర్తి రాజ్యాధ్యాత్మయోగాదిసమృద్ధిః పరమకీర్తిశాలినో వివిధానాం పరిషదాం యశస్వినో వక్తారశ్చ భూయాస్మ. ॥ ౧౦ ॥

౬౧౧. ఈ మంత్రములో 'ద్యావాపృథివీ' మంత్రోక్త దేవతలై యున్నారు. దీనియందు యశస్సును గురించి ప్రార్థించబడినది.

**పదార్థము :-** (ద్యావాపృథివీ) సూర్యుడు, భూమి, ప్రాణాపానములు, మాతాపితరులు, సభా సమితులు (మా) నాకు (యశః) కీర్తిని ప్రాప్తింపజేయవలెను (ఇన్ద్రబృహస్పతీ) విద్యుత్తు వాయువు, పరమాత్మ జీవాత్మలు, క్షత్రియులు బ్రాహ్మణులు (మా) నాకు (యశః) యశస్సును ప్రాప్తింపజేయవలెను (భగస్య) వెండిబంగారములు, మణి మౌక్తికములు మున్నగునవి, సత్య అహింసలు, చౌర్యములేనట్టి జ్ఞానము, వైరాగ్యము వానివంటి సురాజ్యము, చక్రవర్తి రాజ్యమువంటి ధనము (యశః) కీర్తి (విన్దతు) నాకు ప్రాప్తించవలెను. (యశః) సకలవిధములగు కీర్తి (మా) నాకు (ప్రతిముచ్యతామ్) ధరింపజేయవలెను. (అహమ్) నేను (అస్యాః) ఈ (సంసదః) సభలో (యశస్వీ) యశస్సుగల (ప్రవదితా) వక్తను (స్యామ్) అగుదునుగాక! ॥౧౦॥

ఈ మంత్రములో 'యశః' అను శబ్దము పదేపదే వచ్చుటవల్ల యశస్సుయొక్క అత్యంత శ్రేష్ఠత్వము సూచిత మగుచున్నది. 'యశో' యనునది నాల్గుసార్లు మరియు 'యశోమా' యనునది రెండుసార్లు వచ్చుట యందు లాటానుప్రాస అలంకారము గలదు. ॥౧౦॥

**భావార్థము :-** బ్రహ్మాండములో సూర్యుడు భూమి మరియు శరీరములో ప్రాణాపానములు, సమాజములో తల్లిదండ్రులు, రాష్ట్రములో సభాసమితులు తమ తమ యశస్సులతో ఎటుల భాసిల్లుచుందురో అటులనే మనముకూడ ధనధాన్యములు, జ్ఞానము, ఆరోగ్యము, దీర్ఘాయువు, చక్రవర్తి రాజ్యము, అధ్యాత్మయోగము మున్నగు సంపదలతో వివిధ సభలలో యశోవంతులగు వక్తలుగ గావలెను. ॥౧౦॥

611. May Heaven and earth make me glorious. May the king and the preceptor make me glorious, May I attain the reputation or glory of righteousness and knowledge. May good reputation never leave me. Being renowned and glorious, may I be the best or the most powerful speaker of this assembly. II10II

౬౧౨. ఋషిః – హిరణ్యస్తూపః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్రో దేవతా. ఇన్ద్రనామ్నా పరమాత్మనృపత్యాదేర్వీర్యాణి వర్ణ్యన్తే.

౧ ౨౩ ౨ ౩క౨ర౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ ౩౧ ౨ ౩ ౨
౬౧౨. ఇన్ద్రస్య నువీ ర్యాణి ప్రవోచం యాని చకార ప్రథమాని వజ్రీ।

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
అహన్నహిమన్వపస్తతర్ద ప్ర వక్షణా అభినత్పర్వతానామ్ ॥౧౧॥

౧ ౨ర ౩క౨ ౨ ౩ ౧ ౨ర ౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
**ప. వి:–** ఇన్ద్రస్య । ను । వీర్యాణి । ప్ర వోచమ్ । యాని । చకార । ప్రథమాని । వజ్రీ ।
౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
అహన్ । అహిమ్ । అను – అపః । తతర్ద । ప్ర । వక్షణాః । అభినత్ । పర్వతానామ్ ॥౧౧॥

**పదార్థః-** ప్రథమః పరమాత్మ సూర్య విద్యుత్పరః. అహమ్ **ఇన్ద్రస్య** వీరస్య పరమాత్మనః, పదార్థవిచ్ఛేదకస్య సూర్యస్య, పరమైశ్వర్యసాధనభూతాయాః విద్యుతో వా **ను** శీఘ్రమ్ **వీర్యాణి** సృష్ట్యుత్పత్తి స్థితిసంహారాదిరూపాణి, ఆకర్షణప్రకాశనాదిరూపాణి, భూజలాన్తరిక్షయానయన్త్రసఞ్చాలనరూపాణి వా వీరకర్మాణి **ప్రవోచమ్** వర్ణయామి, **యాని ప్రథమాని** యాని ఉత్కృష్టాని కర్మాణి సః **వజ్రీ** శక్తిధరః **చకార** కరోతి. తేషామేవ వీరకర్మణామన్యతమమ్ ఆహ-స పరమాత్మా, స సూర్యః, సా విద్యుద్ వా **అహిమ్** అన్తరిక్షస్థం మేఘమ్. అహిరితి మేఘనామ. నిఘం ...౧।౧౦ **అహన్** హన్తి, **అపః** మేఘస్థాని ఉదకాని **అను తతర్ద** తర్దనేన అధః పాతయతి, **పర్వతానామ్** గిరీణామ్ **వక్షణాః** నదీః. వక్షణాః ఇతి నదీనామసు పఠితమ్. నిఘం...౧।౧౩. **ప్ర అభినత్** హిమభేదనేన ప్రవాహయతి. అత్ర ప్రవోచమ్, అహన్, అనుతతర్ద, ప్ర అభినత్ ఇతి లుఙ్ - లఙ్ - లిట్ప్రయోగాః సామాన్యకాలే విజ్ఞేయాః 'ఛన్దసి లుఙ్ లఙ్ లిటః. అ. ౩।౪।౬' ఇతి పాణినిప్రామాణ్యాత్.

అథ **ద్వితీయో** రాష్ట్రపరః. అహమ్ **ఇన్ద్రస్య** శత్రువిదారకస్య నృపతేః **ను** సద్యః **వీర్యాణి** వీరతాపూర్ణాని కర్మాణి శత్రువిజయరాష్ట్రనిర్మాణాదీని **ప్రవోచమ్** ప్రకృష్టతయా వర్ణయామి, **యాని ప్రథమాని** యాని శ్రేష్ఠాని కర్మాణి **వజ్రీ** అసి, భుశుణ్డీశతఘ్నీగోలకాదిశస్త్రాస్త్రయుక్తః సః **చకార** కృతవాన్ కరోతి చ. సః **అహిమ్** అహివత్ కుటిలగామినం విషధరం రాష్ట్రోన్నతౌ బాధకం శత్రుమ్ **అహన్** హన్తి, **అపః** జలవత్ ప్రవహణశీలాని శత్రుదలాని, **తతర్ద** తృణత్తి, **పర్వతానామ్** దుర్గాణామ్ **వక్షణాః** సేనాః. నదీవాచినః శబ్దాః సేనావాచకా అపి భవన్తి. **అభినత్** భినక్తి. ॥౧౧॥

**భావార్థః- యథా పరమేశ్వరః సూర్యద్వారాఽఽకాశీయవిద్యుద్ద్వారా వా మేఘం హత్వాఽవరుద్ధాని జలాన్యధః పాతయతి నదీశ్చ ప్రవాహయతి, తథైవ రాష్ట్రస్య రాజా**

**విఘ్నకారిణః శత్రూన్ హత్వా దుర్గస్థా అపి సేనాః పరాజిత్య రాష్ట్రే సకలాన్యైశ్వర్యాణి ప్రవాహయేత్. ॥౧౧॥**

౬౧౨. ఈ మంత్రముయొక్క దేవత ఇంద్రుడు. ఇంద్రనామముతో పరమాత్మ రాజు మున్నగువారి పరాక్రమముల వర్ణనగలదు.

**పదార్థము :-మొదట పరమాత్మ, సూర్యుడు మరియు విద్యుత్తు పక్షమున** :-(ఇన్ద్రస్య) వీరపరమాత్మనగు నేను, పదార్థములను అవయవరూపమున విచ్ఛిన్నమొనర్చు సూర్యుడు మరియు పరమైశ్వర్యములకు సాధనమువంటి విద్యుత్తు రూపమున (ను) శీఘ్రము (వీర్యాణి) క్రమముగ సృష్టియొక్క ఉత్పత్తి, స్థితి, సంహారమువంటి ఆకర్షణ, ప్రకాశము మున్నగు రూపములలో మరియు భూయానము, జలయానము, ఆకాశయానములు మొదలగు వివిధ యంత్రములను నడుపునట్టి వీరత్వకార్యములను (ప్ర వోచమ్) వర్ణనయొనర్చెదను. (యాని ప్రథమాని) ఏ ఉత్కృష్టకార్యములను (వజ్రీ) ఆ శక్తిశాలి (చకార) చేయునో అట్టి వీరత్వకార్యములనుండి ఒకదాని కథనమొనర్చెదము. అనగా 'ఆ పరమేశ్వరుడు, ఆ సూర్యుడు మరియు ఆ విద్యుత్తు (అహిమ్) అంతరిక్షమునందుగల మేఘములను (అహన్) సంహరించును. (అపః) మేఘములందుగల జలములను (అను తతర్ద) ముక్కలు ముక్కలుగ నొనర్చి క్రిందికి రాల్చును (పర్వతానామ్) పర్వతములపైనగల (వక్షణాః) నదుల (ప్ర అభినత్) మంచును ముక్కలుగ నొనర్చి ప్రవహింపజేయును.

**రెండవది రాష్ట్ర పక్షములో :-** నేను (ఇన్ద్రస్య) శత్రువిదారకుడగు రాజుయొక్క (ను) శీఘ్రముగనే (వీర్యాణి) శత్రు విజయము, రాష్ట్ర నిర్మాణము మున్నగు వీరత్వమువంటి కర్మలను (ప్ర వోచమ్) ఉత్తమరీతిలో వర్ణించెదను (యాని ప్రథమాని) ఏ శ్రేష్ఠ కార్యములను (వజ్రీ) ఖడ్గము, తుపాకులు, తోపుల గుండ్లు మున్నగు శస్త్రాస్త్రములతో గూడినవానిని సంహారము (చకార) చేయునో, అట్టి (అహిమ్) సర్పమువంటి వంకరనడకగల విషధారి, రాష్ట్రోన్నతియందు విఘాతము గలిగించు శత్రువులను (అహన్) సంహరించివేయును (అపః) (అభినత్) ఛిన్నాభిన్న మొనర్చివేయును.॥౧౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. 'అహన్, అను తతర్ద, ప్రాభినత్' అను నీ అనేక క్రియలలో ఒక కారకయోగముండుటచే దీపకాలంకారముకూడ కలదు.॥౧౧॥

**భావార్థము :-** పరమేశ్వరుడెటుల సూర్యునిద్వార, లేక ఆకాశీయ విద్యుత్తుద్వార మేఘములను సంహరించి నిలిచిపోయిన జలములను క్రిందికి వర్షింపజేయునో మరియ నదులను ప్రవహింపజేయునో అటులనే రాష్ట్రముయొక్క రాజు విఘ్నకారులగు శత్రువులను సంహరించి కోటలందు స్థిరమైయున్న సేనలను జయించి ఐశ్వర్యముల నన్నింటిని ప్రవహింపజేయును.॥౧౧॥

612. I describe the laudable powers of God which He as Almighty Upholder of the thunder -bolt of justice has displayed. He destroys ignorance and evil and causes to flow the streams of knowledge. He cuts asunder the knot of nescience still existing in the hearts of the learned, who are firm in their resolves like the hills. ॥11॥

౬౧౩. ఋషిః - విశ్వామిత్రః। దేవతా - ఆత్మా। ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ ద్వయోరగ్నిర్దేవతా. అత్ర పరమాత్మా జీవాత్మా చ స్వపరిచయం దదాతి.

౩౧ ౨౩ ౧౨ ౩ ౧౨ ౩ ౨
౬౧౩. అగ్నిరస్మి జన్మనా జాతవేదా ఘృతం

౩ ౧౨ ౩ ౧ ౨ ౩౨ ౩౧ ౨౩ ౧ ౨ర
మేచక్షురమృతం మ ఆసన్ । త్రిధాతురర్కో రాజసో

౩౧ ౨ర౩ ౧ ౨౩౧౨౩ ౧౨
విమానోఽజస్రం జ్యోతిర్హవిరస్మి సర్వమ్ ॥౧౨॥

౩౨ ౩ ౧౨ర ౩ ౧౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర
**ప.వి:-** అగ్నిః- అస్మి। జన్మనా। జాతవేదాః - జాత-వేదాః। ఘృతమ్। మే। చక్షుః।
౩౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩౧౨ ౩ ౧ ౨ర ౩౨ ౧ ౨ర ౩౧
అమృతమ్ - అ - మృతమ్। మే। ఆసన్। త్రిధాతుః- త్రి - ధాతుః। అర్కః। రజసః। విమా
౨ ౩ ౧ ౨ర ౧౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧౨ర
నః- వి - మానః। అజస్రమ్ - అ - జస్రమ్। జ్యోతిః। హవిః। అస్మి। సర్వమ్ ॥౧౨॥

**పదార్థః- ప్రథమః** పరమాత్మపక్షే. అహం పరమేశ్వరః **అగ్నిః అస్మి** సర్వేషామగ్రణీత్వాద్ అగ్నివత్ ప్రకాశకత్వాచ్చ అగ్నినామా వర్తే, **జన్మనా** స్వరూపేణైవ **జాతవేదాః** సర్వజ్ఞః, సర్వవ్యాపకః, వేదానాం ప్రకాశకః, సర్వవిత్తోత్పాదకశ్చ అస్మి. **మే** మమ **చక్షుః** చక్షురుపలక్షితం దర్శనసామర్థ్యమ్ **ఘృతమ్** అతీవ ప్రదీప్తం తీవ్రం వా వర్తతే. ఘృ క్షరణదీప్త్యోః, అత్ర దీప్త్యర్థః. **మే** మమ **ఆసన్** ఆసని ముఖే. అత్ర 'సుపాం సులుక్...'. అ. ౭।౧।౩౯' ఇతి విభక్తేర్లుక్. **అమృతమ్** అమృతరసః సదా విద్యమానో భవతి, నిత్యమహమ్ అమృతత్వ మాస్వాదయామి, అమరోఽస్మీత్యర్థః. అహమ్ **త్రిధాతుః** త్రయః ధాతవః క్రియాః సృష్టిస్థితిసంహృతయః యస్మాత్ తాదృశః, **అర్కః** అర్చనీయః. అర్కో దేవో భవతి యదేనమర్చన్తి. నిరు. ౫।౫. **రజసః** సూర్యచన్ద్రతారాపృథివ్యాది లోకసమూహస్య. లోకా రజాంస్యుచ్యన్తే. నిరు. ౪।౧౯. **విమానః** నిర్మాతా అధిష్ఠాతా వా, **అజస్రం జ్యోతిః** అక్షయం తేజః, అక్షయతేజోమయః ఇత్యర్థః, **హవిః** సర్వేషామ్ ఆహ్వానయోగ్యః. ఆహూయతే ఇతి హవిః. 'అర్చిశుచిహుసృ... ఉ. ౨।౧౧౦' ఇతి హు ధాతోః ఇతి ప్రత్యయః ప్రోక్తః, స హ్వేఞ్ ధాతోరపి జ్ఞేయః. 'బహులం ఛన్దసి. అ. ౬।౧।౩౪' ఇతి హ్వాః సమ్ప్రసారణమ్. **సర్వమ్** సర్వశక్తిమాంశ్చ **అస్మి** వర్తే.

అత్ర 'అమరోఽస్మి' ఇతి వ్యఙ్గ్యార్థస్యైవ 'అమృతం మ ఆసన్' ఇతి భఙ్గ్యన్తరేణాభిధానాత్ పర్యాయోక్తాలఙ్కారః.

అథ **ద్వితీయో** జీవాత్మపరః. దేహధారీ జీవాత్మా ప్రవీతి. అహమ్ **అగ్నిః అస్మి** వహ్నిః అస్మి, వహ్నిరివ ప్రకాశకో దుర్గుణానాం దుర్జనానాం చ దాహకః అస్మి, **జన్మనా** ఆచార్యగర్భాద్ ద్వితీయ జన్మప్రాప్తే రారభ్యైవ **జాతవేదాః** ప్రాప్తవేదవిజ్ఞానః అస్మి. **మే చక్షుః** మమ చక్షుషి **ఘృతమ్** స్నేహః అస్తి, సర్వానహం స్నిగ్ధేన చక్షుషా పశ్యామీత్యర్థః. **మే ఆసన్** మమ ముఖే **అమృతమ్** పీయూషం, వాఙ్మాధుర్యం విద్యతే. చక్షుః, ఆసన్ ఇత్యు భయత్ర 'సుపాం సులుక్... అ. ౭।౧।౩౯' ఇతి సప్తమ్యా లుక్.' అహమ్ **త్రిధాతుః** సత్త్వరజస్తమో - జాగ్రత్స్వప్న సుషుప్తితపఃస్వాధ్యాయేశ్వరప్రణిధాన - ఋగ్యజుః సామాదిరూపత్రిధాతుమయః, **అర్కః** పరమేశ్వరస్య అర్చకః, సదాచారిణాం విద్యావయోవృద్ధానాం చ సత్కర్తా, సూర్యసమతేజస్కః, **రజసః** గ్రహోపగ్రహసూర్యాది లోకానామ్ **విమానః** పరిమాణాదికరణే సమర్థః **అజస్రం జ్యోతిః** అక్షయ జ్యోతిర్మయః, **సర్వం హవిః** సదుద్దేశ్యాయ సర్వస్వబలిదానకర్తా చ **అస్మి** వర్తే. ॥౧౨॥

అత్ర 'అగ్నిః **వహ్నిః** అస్మి, అర్కః **సూర్యః** అస్మి' ఇతి రూపకాలఙ్కారః. 'అజస్రం జ్యోతిః' ఇత్యస్య అజస్రజ్యోతిర్మయే లక్షణా. ఏవం 'సర్వం హవిః' ఇత్యస్య సర్వస్వహవిర్దాతరి లక్షణా. నిరుక్తప్రోక్తాసు త్రివిధాసు ఋక్షు ఆధ్యాత్మికీయమ్ ఋక్. ॥౧౨॥

**భావార్థః-పరమేశ్వర ఇవ మనుష్యస్యాత్మాపి బహువిశిష్టగుణో మహాశక్తి సమ్పన్నశ్చ వర్తతే. తేన మహత్త్వం కాంక్షిణా భూత్వా మహత్సు కర్మసు పదం నిధేయమ్. ॥ ౧౨ ॥**

౬౧౩. ఈ మంత్రమునకు దేవత అగ్ని. దీనియందు పరమాత్మ, జీవాత్మలు తమ పరిచయ మిచ్చుచున్నారు.

**పదార్థము :-మొదట పరమాత్మపక్షములో :-** పరమేశ్వరుడనగు నేను (అగ్నిః అస్మి) సర్వమునకు అగ్రనాయకుడను మరియు అగ్నివంటి ప్రకాశకుడనగుటచే అగ్నియను నామము గలవాడను (జన్మనా) స్వరూపముననే (జాతవేదాః) నేను సర్వజ్ఞుడను, సర్వవ్యాపకుడును, వేదముల ప్రకాశకుడను మరియు సకల ధనముల ఉత్పాదకుడనైయున్నాను. (మే) నాయొక్క (చక్షుః) కన్నులు, అనగా దర్శనశక్తి (ఘృతమ్) అత్యంత తీవ్రమైయున్నది. (మే) నాయొక్క (ఆసన్) ముఖములో (అమృతమ్) అమృతముగలదు. నేను నిరంతరము ఆ అమృతమును ఆస్వాదనమొనర్చుచుందును. అనగా అమరుడనైయున్నాను. నేను (త్రిధాతుః) జగత్తును సృష్టి, స్థితి, ప్రళయరూప మూడు క్రియలను చేయువాడనైయున్నాను. నేను (అర్కః) అర్చనీయుడనై యున్నాను. నేను (రజసః) సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, పృథివి మున్నగు లోకములకు (విమానః) నిర్మాత, లేక అధిష్ఠాతనైయున్నాను. (అజస్రం జ్యోతిః) అక్షయమగు తేజము గలవాడను (హవిః) ఎల్లరను ఆహ్వానించదగినవాడను మరియు (సర్వం హవిః) సర్వశక్తిమంతుడనై (అస్మి) ఉన్నాను.

ఇచ్చట 'నేను అమరుడను' అను వ్యంగ్యార్థమునే 'నా ముఖములో అమృతముగలదు' అనుదానియందు చెప్పబడినందున పర్యాయోక్తాలంకారమున్నది.

**రెండవది జీవాత్మ పక్షములో :-** శరీరధారియగు జీవాత్మ చెప్పుచున్నది. నేను ( అగ్నిః అస్మి) అగ్నిని. అగ్నివలె ప్రకాశకుడను, దుర్గుణములను మరియు దుర్జనులను, భస్మమొనర్చువాడనైయున్నాను. (జన్మనా) ఆచార్యుల గర్భమునుండి రెండవ జన్మను పొందుట, ప్రారంభమునందే (జాతవేదాః) వేదవిద్యల విద్వాంసుడను (మే చక్షుః) నా కన్నులు (ఘృతమ్) స్నేహశీలమైయున్నవి. అనగా నేను అందరను స్నేహయుక్తమగు కన్నులతో చూతును. (మే ఆసన్) నా ముఖములో ( అమృతమ్) అమృతము అనగా వాణుల మాధుర్యముగలదు. నేను ( త్రిధాతుః) సత్వ రజస్, తమస్సుల, జాగ్రద, స్వప్న, సుషుప్తి, తపము స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము, ఋగ్ యజుః సామము మున్నగు త్రిగుణములచే కూడియున్నాను. నేను ( అర్కః) పరమేశ్వరుని అర్చించువాడను, సదాచారిని మరియు విద్యావృద్ధులను, వయోవృద్ధులను సత్కరించువాడనై యున్నాను. మరియు సూర్యునివలె తేజోమయుడనైయున్నాను. నేను ( రజసః) గ్రహముల, ఉపగ్రహముల సూర్యుడు మున్నగు లోకముల ( విమానః) ఖగోళగణితము ద్వార కొలతలు వేయుటయందు సమర్థుడనైయున్నాను. ( అజస్రం జ్యోతిః) అక్షయజ్యోతిగలవాడను మరియు (సర్వం హవిః) శ్రేష్ఠమగు ఉద్దేశ్యముకొరకు సర్వస్వము బలిదానమొనర్చువాడనై ( అస్మి) ఉన్నాను. ॥౧౨॥

ఈ మంత్రములో 'అగ్నిః అస్మి, అర్కః అస్మి', 'నేను అగ్నిని, నేను సూర్యుడను అను నీ అర్థములలో రూపకాలంకారము గలదు. 'అజస్రం జ్యోతిః' యొక్క అజస్ర జ్యోతియందు మరియు 'సర్వం హవిః' అను సర్వస్వము 'స్వాహా' యొనర్చునట్టివానియందు లక్షణము గలదు. నిరుక్తప్రోక్త మువ్విధ ఋచలు, పరోక్షకృత మరియు ఆధ్యాత్మికమునుండి ఈ మంత్రము ఆధ్యాత్మికమై యున్నది. ॥౧౨॥

**భావార్థము :-** పరమాత్మవలె మనుష్యుల ఆత్మయును అనేక విశిష్టగుణములు గలది మరియు మహాశక్తి సంపన్నమైయున్నది. కావున ఆతడు మహత్వాకాంక్షగలవాడై మహా ఉత్కృష్ట కార్యములందు అడుగిడుట ఉత్తమముగ నుండును. ॥౧౨॥

613. God says about Himself :- I am by my very nature an Omniscient Supreme Being All-pervading. My means of seeing and showing are very bright. There is immortality in my mouth (so to speak) i.e. in my very nature. I am Upholder of the world in three forms-creation, sustenance and dissolution or సత్, చిత్, ఆనంద (absolute existence, consciousness and bliss) and am like the sun, generator of the universe, never decaying. The Light of lights and giver of every thing. II12II

౬౧౪. ఋషిః – విశ్వామిత్రః । దేవతా – అగ్నిః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ జగదీశ్వరస్య మహిమానం వర్ణయతి.

२ ३ २ ३ १ २र ३१र २र३ १ २र३ १ २
౬౧౪. పాత్యగ్నిర్విపో అగ్రం పదం వేః పాతి యహ్వశ్చరణం సూర్యస్య ।

२ ३ १ २ ३ १ २ ३ १ २र३ १ २ ३ १ २ ३ २
పాతి నాభాసప్తశీర్షాణమగ్నిః పాతి దేవానాముపమాదమృష్వః ॥ ౧౩ ॥

१ २र ३ २ ३ २ १ २र ३ २ १ २र ३ २ १ २र
**ప.వి:–** పాతి । అగ్నిః । విపః । అగ్రమ్ । పదమ్ । వేః । పాతి । యహ్వః । చరణమ్ ।
१ २र १ २र १ २र ३ १ २ ३ २ ३ ३ २ १ २र ३ १ २
సూర్యస్య । పాతి । నాభా । సప్తశీర్షాణమ్ – సప్త–శీర్షాణమ్ । అగ్నిః । పాతి । దేవానామ్।
३ १ २ १ २र ३ २
ఉపమాదమ్ – ఉప–మాదమ్ । ఋష్వః ॥ ౧౩ ॥

**పదార్థః- విపః** మేధావీ. విపః ఇతి మేధావినామసు పఠితమ్. నిఘం...౩ ।౧౫. **అగ్నిః** అగ్రణీః జగదీశ్వరః **వేః** పక్షిణః, గన్తుః పవనస్య వా. విః ఇతి శకునినామ, వేతేర్గతికర్మణః. నిరు...౨ ।౬. **అగ్రమ్** అగ్రగన్తృ **పదమ్** ఉడ్డయనం గమనం వా. పద గతౌ, దివాదిః. **పాతి** రక్షతి. **యహ్వః** స ఏవ మహాన్ జగదీశ్వరః. యహ్వః ఇతి మహన్నామ. నిఘం...౩ ।౩. యహ్వ ఇతి మహతో నామధేయమ్, యాతశ్చ హూతశ్చ భవతి. నిరు. ౮ ।౮ **సూర్యస్య** ఆదిత్యస్య **చరణమ్** సంవత్సరచక్ర ప్రవర్తనాదివ్యాపారమ్ **పాతి** రక్షతి. **అగ్నిః** స ఏవ అగ్రణీః జగదీశ్వరః **నాభా** నాభౌ, కేన్ద్రభూతే హృదయే మస్తిష్కే వా. నాభిశబ్దాత్ 'సుపాం సులుక్... అ. ౭ ।౧ ।౩౯' ఇతి సప్తమ్యా ఆకారాదేశః. **సప్తశీర్షాణమ్** సప్త శిరాంసి శీర్షణ్యాః ప్రాణాః మనోబుద్ధిజ్ఞానేన్ద్రియరూపాః యస్య తం జీవాత్మానమ్. అత్ర 'శీర్షంశ్ఛన్దసి. అ. ౬ ।౧ ।౬౦' ఇతి శిరసః శీర్షన్నాదేశః. **పాతి** రక్షతి. **ఋష్వః** స ఏవ దర్శనీయః జగదీశ్వరః. ఋషీ గతౌ తుదాదిః, దర్శనార్థోఽప్యయం దృశ్యతే. తథా చ నిరుక్తమ్ ఋషిర్దర్శనాత్ ౨ ।౧. ఇతి. **దేవానామ్** విదుషామ్ **ఉపమాదమ్** యజ్ఞమ్. ఉపేత్య మాద్యన్తి హృష్యన్తి విద్వాంసః అత్ర ఇతి ఉపమాదో యజ్ఞః. **పాతి** రక్షతి. ॥ ౧౩ ॥

అత్ర 'పాతి' ఇత్యస్యాసకృదావృత్త్యా లాటానుప్రాసోఽలఙ్కారః. పునః పునః 'పాతి' ఇతి కథనాద్ అన్యేషామపి కర్మాణి స పాతీతి సూచ్యతే. పూర్వార్ధే పఠితమ్ అగ్నిపదమ్ ఉత్తరార్ధే పునరావృత్తం సద్ ఉత్తరార్ధస్య పృథగర్థయోజనాద్యోతకమ్. ॥ ౧౩ ॥

**భావార్థః-** జగదీశ్వర ఏవ సూర్యవాయుపృథివీచన్ద్రాదీనాం, జీవాత్మ మనోబుద్ధి ప్రాణేన్ద్రియాదీనాం, సర్వేషాం విద్వజ్జనానాం చ యజ్ఞమయస్య వ్యాపారస్య రక్షకో జాయతే. ॥ ౧౩ ॥

అత్ర ప్రజాపతిసోమాగ్న్యపాంనపాదిన్ద్రనామభిర్జగదీశ్వరమహిమవర్ణనాత్ వర్చోయశః ప్రార్థనాద్ దివ్యరాత్రివర్ణనాచ్చైతద్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సంగతిరస్తీతి బోధ్యమ్.

**ఇతి షష్ఠే ప్రపాఠకే తృతీయార్ధే తృతీయా దశతిః.**

**ఇతి షష్ఠేఽధ్యాయే తృతీయః ఖణ్డః.**

౬౧౪. ఈ మంత్రములో పరమేశ్వర మహిమను వర్ణించబడినది.

**పదార్థము :**-(విపః) మేధావి (అగ్నిః) అగ్రనాయకుడగు జగదీశ్వరుడు (వేః) పక్షియొక్క లేక వేగవంతమగు వాయువుయొక్క (అగ్రమ్) అగ్రగామి (పదమ్) ఎగురుటయందు (పాతి) రక్షణచేయును (యహ్వః) ఆ మహా జగదీశ్వరుడే (సూర్యస్య) సూర్యుని (చరణమ్) సంవత్సర మను చక్రప్రవర్తనము మున్నగు వ్యాపారముల (పాతి) రక్షకుడునై యున్నాడు. (అగ్నిః) ఆ అగ్రగామియగు పరమేశ్వరుడే (నాభా) కేంద్రమువంటి హృదయము, లేక మస్తిష్కములో (సప్తశీర్షాణమ్) మనస్సు, బుద్ధి మరియు ఐదు జ్ఞానేంద్రియములవంటి ఏడు శిరస్సులందలి ప్రాణముల స్వామియగు జీవాత్మను (పాతి) రక్షణ చేయుచుండును (ఋష్వః) అట్టి దర్శనీయ జగదీశ్వరుడే (దేవానామ్) విద్వాంసుల (ఉపమాదమ్) యజ్ఞములను (పాతి) రక్షణయొనర్చును. ॥౧౩॥

ఈ మంత్రములో 'పాతి' యనునది అనేకసార్లు ఆవృత్తి, అనగా వచ్చుటలో లాటానుప్రాస అలంకారమున్నది. మరల మరల 'పాతి' యనుటలో సూచితమగునదేమన ఇదేవిధముగ ఇతర కర్మలనుకూడ జగదీశ్వరుడు రక్షణ చేయుచుండును. మొదటి సగముతో పఠించబడిన 'అగ్నిః' యను పదముయొక్క ఉత్తరార్ధము (రెండవసగము)నందు మరల పఠితమైనందున ఉత్తరార్ధముయొక్క అర్థయోజన వేరు పరచుచున్నదని సూచితమగుచున్నది. ॥౧౩॥

**భావార్థము :**-జగదీశ్వరుడే సూర్యుడు, వాయువు, చంద్రుడు, జీవాత్మ, మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగువాని మరియు విద్వాంసులందరి యజ్ఞమయ వ్యాపారముల రక్షకుడునైయున్నాడు. ॥౩॥

ఈ దశతిలో ప్రజాపతి, సోముడు, అగ్ని, అపాంనపాత్ మరియు ఇంద్రనామములచే జగదీశ్వరుని మహిమయొక్క వర్ణన యుండుటచే; తేజము మరియు యశముయొక్క ప్రార్థనయుండుటచే; దివ్యమగు రాత్రియొక్క వర్ణన యుండుటవల్లను ఈ దశతియొక్క విషయములకు పూర్వదశతి విషయములతో సంబంధముగలదు.

**ఆరవప్రపాఠకములోని మూడవఅర్ధముయొక్క మూడవదశతి సమాప్తమైనది.**

**ఆరవఅధ్యాయమందలి మూడవఖణ్డము సమాప్తమైనది.**

614. Omniscient Great God guards the course of the earth. He guards the course of the heaven. He guards the sun which has seven rays and is located between the earth and the heaven. He the Great Lord, protects the knowledge and devotion of the truthful enlightened persons. ll13ll



## చతుర్థీ దశతిః

౬౧౫. ఋషిః - వామదేవః। దేవతా - అగ్నిః। ఛన్దః - పఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ తత్రాద్యాయా అగ్నిర్దేవతా. అగ్నినామ్నా పరమేశ్వర ఆచార్యో రాజా చ సమ్బోధ్యతే.

౧ ౨ ౩౧ ౨ ౩ ౨ ౩౧౨
౬౧౫. భ్రాజన్త్యగ్నే సమిధాన దీదివో జిహ్వా చరత్యన్తరాసని ।
౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
స త్వం నో అగ్నే పయసా వసువిద్రయిం వర్చో దృశే ఉ_దాః ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨
**ప. విః-** భ్రాజన్తీ । అగ్నే । సమిధాన - సమ్ -ఇధాన । దీదివః । జిహ్వా। చరతి । అన్తః।
౩౧౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨
ఆసని । సః । త్వమ్ । నః। అగ్నే । పయసా । వసువిత్ - వసు -విత్ । రయిమ్ । వర్చః । దృశే ।
౩
దాః ॥ ౧ ॥

660. O God, come to give us knowledge And devotion we desire. Sit in the sanctuary of our hearts And draw us out of mire. ll1ll

**౬౬౧. ఋషిః- భరద్వాజః । దేవతా- అగ్నిః । ఛన్దః-గాయత్రీ । స్వరః- షడ్జః.**

**అథ యజ్ఞాగ్నిమాత్మాగ్నిం పరమాత్మాత్మాగ్నిం చ సమ్బోధయతి.**

౧ ౨ ౩౧ ౨ ౩ ౧౨
౬౬౧. తం త్వా సమిద్భిరఙ్గిరో ఘృతేన వర్ధయామసి ।

౩ ౧ ౨
బృహచ్ఛోచా యవిష్ఠ్య ॥ ౨ ॥

౨ ౩ ౧ ౨ ౩ ౧౨ర ౩ ౧౨ ౩
**ప.విః-** తమ్ । త్వా । సమిద్భిః । సమ్ - ఇద్భిః । అఙ్గిరః । ఘృతేన । వర్ధయామసి ।
౨ ౩
బృహత్ । శోచ । యవిష్ఠ్య ॥ ౨ ॥

**పదార్థః- ప్రథమో** యజ్ఞాగ్నిపరః. హే **అఙ్గిరః** చపలజ్వాల యజ్ఞాగ్నే! [అగి గతౌ. యః అఙ్గతి గచ్ఛతి సోఽఙ్గిరాః, తత్సమ్బుద్ధౌ అఙ్గిరః ఇతి. అగి ధాతోః అఙ్గిరాః. ఉ.. ౪ । ౨౩౬ ఇతి నిపాతనాద్, అసిప్రత్యయః ఇరుడాగమశ్చ.] **తం త్వా** తాదృశం త్వామ్, వయమ్ **సమిద్భిః** కాష్ఠైః **ఘృతేన** ఆజ్యేన చ **వర్ధయామసి** వర్ధయామః. హే **యవిష్ఠ్య** యువతమ! [అతిశయేన యువా యవిష్ఠః, యవిష్ఠ ఏవ యవిష్ఠ్యః, స్వార్థే యత్.] త్వమ్ **బృహత్** అత్యధికమ్ **శోచ** దీప్యస్వ.

**ద్వితీయః** జీవాత్మపరః. స్వాత్మానం సముద్ బోధయతి- హే **అఙ్గిరః** కర్మశీల మదీయ అన్తరాత్మన్ **తం త్వా** తాదృశం బహుకర్మక్షమం త్వామ్ వయమ్ సమిద్భిః జ్ఞానేన్ధనైః **ఘృతేన** సత్కర్మరూపేణ ఆజ్యేన చ **వర్ధయామసి** వర్ధయామః. హే **యవిష్ఠ్య** తరుణతమ ! త్వమ్ సంసారే **బృహత్** అత్యధికమ్ **శోచ** ప్రదీప్యస్వ.

**తృతీయః** -పరమాత్మపరః. హే **అఙ్గిరః** ప్రాణప్రియ పరమాత్మన్! **తం త్వా** తాదృశం సర్వకర్మ సమర్థం త్వామ్, వయమ్ సమిద్భిః సమిన్ధనసాధనైః యోగాఙ్గైః ఘృతైః స్నేహయుక్తైః భక్తిభావైశ్చ, స్వాన్తఃకరణే **వర్ధయామసి** వర్ధయామః. హే **యవిష్ఠ్య** సమ్పృద్ధతమ భగవాన్! త్వమ్ అస్మదన్తఃకరణే **బృహత్** అత్యధికమ్ **శోచ** దీప్యస్వ ॥ ౨ ॥

**భావార్థః**-మనుష్యైర్యజ్ఞాగ్నిం సమిధ్య సంవర్ధ్య చ స్వయమపి తేజసా సమిద్ధైః సంవృద్ధైశ్చ భావ్యమ్. తథైవ మనుష్యైః స్వాత్మానముద్‌బోధ్య నిర్భ్రాన్తం జ్ఞానరాశిం సంచిత్య మహోజ్వలాని కర్మాణి కృత్వా మహతీ కీర్తిః ప్రాప్తవ్యా. అథ చ యోగాభ్యాసైః భక్త్యా చ పరమాత్మాగ్నిః స్వాత్మని ప్రదీపనీయః ॥ ౨ ॥

౬౬౧. ఈ మంత్రములో యజ్ఞాగ్ని, ఆత్మాగ్ని మరియు పరమాత్మాగ్నులను సంబోధించబడినది.

**పదార్థము :-మొదట యజ్ఞాగ్ని పక్షములో :-** (అఙ్గిరః) చంచలజ్వాలలుగల ఓ యజ్ఞాగ్నీ! (తం త్వా) ఈ యజ్ఞమును మేము (సమిద్భిః) సమిధలతో మరియు (ఘృతేన) ఘృతముతో (వర్ధయామసి) వృద్ధిపరతుము (యవిష్ఠ్య) అత్యంతయువతగల ఓ అగ్నీ! నీవు (బృహత్) చాల అధికముగ (శోచ) ప్రకాశించుము.

**రెండవది జీవాత్మ పక్షములో :-** మనుష్యుడు తన అంతరాత్మను ఉద్బోధించుచున్నాడు. (అఙ్గిరః) కర్మశీలవగు ఓ నా అంతరాత్మా! (తం త్వా) అనేక కర్మలొనర్చుటయందు సమర్థవంతమగునట్టి నిన్ను మేము (సమిద్భిః) జ్ఞానరూప సమిధలతో మరియు (ఘృతేన) సత్కర్మరూప ఘృతముతో (వర్ధయామసి) వృద్ధినొందింతుము (యవిష్ఠ్య) అత్యంత తరుణవగు నీవు ప్రపంచమునందు (బృహత్) అత్యధికముగ (శోచ) ప్రకాశించుము.

**మూడవది పరమాత్మ పక్షములో :-** (అఙ్గిరః) ప్రాణప్రియుడవగు ఓ పరమేశ్వరా! (తం త్వా) సమస్త కార్యములలో సమర్థుడవగు నిన్ను మేము (సమిద్భిః) ప్రదీప్తమొనర్చునట్టి సాధనములగు యోగాంగములతో మరియు (ఘృతేన) స్నేహయుక్తమగు భక్తి భావములతో మా అంతఃకరణములలో (వర్ధయామసి) వృద్ధి యొనర్చుకొందుము. (యవిష్ఠ్య) అత్యధిక సమృద్ధిగల ఓ భగవంతా! నీవు మా అంతఃకరణములలో (బృహత్) అధికముగా (శోచ) ప్రకాశించుము. ॥౨॥

ఈ మంత్రములో శ్లేషాలఙ్కారము కలదు. ॥౨॥

**భావార్థము :-** యజ్ఞాగ్నిని ప్రదీప్తము మరియు వృద్ధిపరచుటకు మనుష్యులెల్లరును ప్రయత్నించవలెను. ఇదేవిధముగ తమ అంతరాత్మను ఉద్బోధనమొనర్చి భ్రాంతిరహితజ్ఞానరాశిని సమకూర్చుకొని గొప్పకీర్తి శాలురు గావలెను. యోగాభ్యాసము మరియు భక్తితోగూడ పరమాత్మరూప అగ్నిని తమ ఆత్మలో ప్రదీప్తమొనర్చుకొనవలెను. ॥౨॥

661. O Life of our life! We enkindle Thee within us with love, devotion and splendour and with the fuel of our souls, Blaze high within us O Almighty God, Shine hully in our hearts. II2II

**౬౬౨. ఋషిః- భరద్వాజః । దేవతా- అగ్నిః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పునరపి యజ్ఞాగ్నిమాత్మాగ్నిం పరమాత్మాగ్నిం చ సమ్బోధయతి.**

౧ ౨ ౩ ౨ ౩౨ ౩ ౧ ౨
**౬౬౨.** స నః పృథు శ్రవాయ్యమచ్ఛా దేవ వివాససి ।

౩ ౧ ౨ ౩ ౧౨
బృహదగ్నే సువీర్యమ్ ॥ ౩ ॥

౧ ౨ ౨ ౩౧ ౨ ౧౨ర ౩ ౨ ౩
**ప. వి:–** సః । నః । పృథు । శ్రవాయ్యమ్ । అచ్ఛ । దేవ । వివాససి । బృహత్ । అగ్నే ।
౧౨ ౩ ౧౨ర
సువీర్యమ్ సు–వీర్యమ్ ॥ ౩ ॥

**పదార్థః-** హే **దేవ** సుప్రకాశక **అగ్నే** భౌతికాగ్నే, అన్తరాత్మన్, పరమాత్మన్ వా. **సః** ప్రసిద్ధః త్వమ్ **నః అచ్ఛ** అస్మాన్ ప్రతి **పృథు** విపులమ్, శ్రవాయ్యమ్ కీర్తిజనకమ్. [శ్రావయతీతి శ్రవాయ్యః. శ్రు ధాతోః 'శృదక్షిస్పృహిగృహిభ్య ఆయ్యః' ఉ...౩।౯౬. ఇతి ఆయ్యప్రత్యయః.] **బృహత్** మహత్. **సువీర్యమ్** సువీర్యోపేతమ్ భౌతికాధ్యాత్మికం ధనమ్ **వివాససి** పరిచర. ప్రేషయ ఇత్యర్థః'. [వివాసతిః పరిచర్యాకర్మా. నిఘం...౩।౫, విధ్యర్థే లేట్ పరిచరణం చాత్ర ప్రాపణమ్]. ॥౩॥

**భావార్థః- భౌతికాగ్నిర్యథా యజ్ఞే శిల్పకర్మణి చ యోజితః స్వాస్థ్యధనధాన్యాదికం ప్రాపయతి తథైవాత్మాగ్నిరుద్బోధితః పరమాత్మాగ్నిశ్చోపాసితో మహతీమధ్యాత్మసమ్పదం ప్రయచ్ఛతి ॥ ౩ ॥**

౬౬౨. ఈ మంత్రములో మరల యజ్ఞాగ్ని, పరమాత్మాగ్ని మరియు ఆత్మాగ్నిని సంబోధించబడినది.

**పదార్థము :-** (దేవ) ఓ ఉత్తమ ప్రకాశకా! (అగ్నే) భౌతికాగ్నీ, అంతరాత్మా మరియు పరమాత్మా! (సః) అట్టి ప్రసిద్ధుడవగు నీవు (నః అచ్ఛ) మా వైపు (పృథు) విస్తీర్ణము (శ్రవాయ్యమ్) కీర్తిజనులు (బృహత్) అధికము మరియు (సువీర్యమ్) అతిశ్రేష్ఠమగు భౌతిక మరియు ఆధ్యాత్మిక ఐశ్వర్యములను (వివాససి) ప్రేరితమొనర్చుము. ॥౩॥

**భావార్థము :-** భౌతికాగ్నిని యజ్ఞము మరియు శిల్పకార్యములందుపయోగించి ఆరోగ్యము, ధనధాన్యములు మున్నగువాని నెటుల పొందుచుందుమో, అటులనే ఆత్మాగ్నినుద్బోధనమొనర్చుకొని మరియు పరమాత్మాగ్నిని ఉపాసించుకొనుటవల్ల గొప్ప ఆధ్యాత్మిక సంపదలను సంప్రాప్తించుకొనవచ్చును. ॥౩॥

662. O Omniscient God ! Grant us heroic strength and Vedic Wisdom exceedingly great, far - spreading and of high renown. ll3ll

ఌ౩. ఋషిః-విశ్వామిత్రో జమదగ్నిర్వా । దేవతా-మిత్రావరుణౌ ।
ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్రప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౨౦ క్రమాఙ్కే బ్రాహ్మణక్షత్రియవిషయే వ్యాఖ్యాతా. అత్ర పరమాత్మజీవాత్మానౌ ప్రార్థ్యేతే.

ఌఌ౩. ఆ నో మిత్రావరుణా ఘృతైర్గవ్యూతిముక్షతమ్ ।
మధ్వా రజాంసి సుక్రతూ ॥ ౧ ॥

**ప. వి:-** ఆ । నః । మిత్రా । మి-త్రా । వరుణా । ఘృతైః । గవ్యూతిమ్ । గో-యూతిమ్। ఉక్షతమ్ । మధ్వా । రజాంసి । సుక్రతూ । సు-క్రతూ ఇతి ॥ ౧ ॥

**పదార్థః-** హే **మిత్రావరుణా** మిత్రావరుణౌ పరమాత్మజీవాత్మానౌ. యువామ్ **నః** అస్మాకమ్ **గవ్యూతిమ్** గవామ్ ఇన్ద్రియాణామ్ యూతిః సహావస్థానం యత్ర తాం తనూమ్ **ఘృతైః** తేజోభిః [జిఘర్తేః దీప్త్యర్థస్య రూపమ్.] **ఆ ఉక్షతమ్** ఆ సిఞ్చతమ్ [ఉక్ష సేచనే]. హే **సుక్రతూ** సుకర్మాణౌ ! యువామ్ **రజాంసి** శరీరస్థాన్ అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానన్దమయ లోకాన్ [లోకా రజాంస్యుచ్యన్తే. నిరు.. ४ । ౧౯.] **మధ్వా** మధునా **ఆ ఉక్షతమ్** ఆ సిఞ్చతమ్ ॥ ౧ ॥

**భావార్థః-పరమాత్మోపాసనయా జీవాత్మోద్బోధనేన చ మనుష్యైః శరీరమఙ్గప్రత్యఙ్గాని మనోబుద్ధ్యాదీని చ తేజోమయాని కార్యాణి ॥ ౧ ॥**

ఌఌ౩. పూర్వార్చికయందలి మొదటి ఋచ క్రమాంకము ౨౨౦లో బ్రాహ్మణ, క్షత్రియ పక్షములో వ్యాఖ్యయొనర్చబడియుండెను. ఇచ్చట పరమాత్మ, జీవాత్మపక్షములో ప్రార్థన యొనర్చబడినది.

**పదార్థము :-** (మిత్రావరుణా) ఓ పరమాత్మా! మరియు జీవాత్మలారా! మీరు (నః) మాయొక్క- (గవ్యూతిమ్) ఇంద్రియములస్థితి స్థానమగు శరీరముయొక్క (ఘృతైః) తేజముతో (ఆ అక్షతమ్) పూర్ణపరచుడు. (సుక్రతుమ్) ఓ ఉత్కృష్టకర్మశీలులారా! మీరు (రజాంసి) దేహములో స్థితమైయున్న

అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ మరియు ఆనందమయలోకము [కోశము]లను (మధ్వా) మధువుచే (ఆ ఉక్షతమ్) సేచనమొనర్చుడు. ॥౧॥

**భావార్థము :**- మనుష్యులు పరమాత్మనుపాసించి మరియు జీవాత్మకు ఉద్బోధననిచ్చి శరీరము, అంగ, ప్రత్యంగములు మరియు మనస్సు, బుద్ధి మున్నగువానిని తేజోవంతమొనర్చుకొనవలెను. ॥౧॥

663. O noble teacher and preacher, with showers of Divine joy, sprinkle the path of our enlightenment. Fill all parts of the world with wisdom and sweetness. II1II

**౬౬౪. ఋషిః- విశ్వామిత్రో జమదగ్నిర్వా । దేవతా- మిత్రావరుణౌ ।**

**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పునిర్మిత్రావరుణనామ్నా పరమాత్మజీవాత్మనౌ స్తౌతి.**

**౬౬౪.** ఉరుశంసా నమోవృధా మహ్నా దక్షస్య రాజథః ।

ద్రాఘిష్ఠాభిః శుచివ్రతా ॥ ౨ ॥

**ప. వి:-** ఉరుశంసా । ఉరు-శంసా । నమోవృధా । నమః -వృధా । మహ్నా । దక్షస్య । రాజథః । ద్రాఘిష్ఠాభిః । శుచివ్రతా । శుచి- వ్రతా॥ ౨ ॥

**పదార్థః**- హే **శుచివ్రతా** శుచివ్రతౌ పవిత్రకర్మాణౌ మిత్రావరుణౌ పరమాత్మజీవాత్మానౌ. **ఉరుశంసా** ఉరుశంసౌ బహుప్రశంసితౌ **నమోవృధా** నమోవృధౌ నమసా నమస్కారగ్రహణేన నమస్కారదానేన చ వర్ధకవృద్ధౌ యువామ్ **దక్షస్య** బలస్య **మహ్నా** మహిమ్నా, **ద్రాఘిష్ఠాభిః** అతిశయేన దీర్ఘాభిః క్రియాభిః సమృద్ధిః స్తుతిభిశ్చ **రాజథః** రాజేథే ॥ ౨ ॥

**భావార్థః-సమ్పూర్ణస్య బ్రహ్మాణ్డస్య సమ్రాజం మహాబలం పరమేశ్వరమ్ ధ్యాత్వా దేహపిణ్డస్య సమ్రాజం జీవాత్మానం చ సముద్‌బోధ్య సర్వైః స్త్రీపురుషైః స్వోన్నతిః కార్యా ॥ ౨ ॥**

౬౬౪. ఈ మంత్రములో మరల మిత్రా, వరుణుల నామముతో పరమాత్మ, జీవాత్మల విషయమే కలదు.

**పదార్థము :**-(శుచివ్రతా) పవిత్రకర్మలుగల ఓ పరమాత్మ, జీవాత్మలారా! (ఉరుశంసా) అనేక ప్రశంసలను పొందిన (నమోవృధా) నమస్కారములను గ్రహించి వృద్ధిపరచు మరియు నమస్కరించి

వృద్ధిపరమనట్టి మీరు (దక్షస్య) బలముచే (మహ్నా) మహిమచే మరియు (ద్రాఘిష్ఠాభిః) అత్యంత గొప్పక్రియల, సంపత్తుల లేక స్తుతులచే (రాజథః) రాజులైనారు.॥౨॥

**భావార్థము :**- బ్రహ్మాండమంతటికిని సమ్రాట్టు, మహాశక్తిశాలి, మహాశక్తిసంపన్నుడగు పరమేశ్వరుని ధ్యానమొనర్చి మరియు శరీరపిండముయొక్క సామ్రాట్టయగు జీవాత్మను ఉత్తమ శ్రద్ధ, భక్తులచే ఉద్బోధనమొనర్చి స్త్రీ పురుషులెల్లరును ఉన్నతిని పొందవలెను.॥౨॥

664. O teachers and preachers, gladdened by homage, ruling far, ye reign by majesty of might. pure in your ways, for ever more. II2II

**౬౬౫. ఋషిః-విశ్వామిత్రో జమదగ్నిర్వా । దేవతా-మిత్రావరుణౌ ।**

**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పరమాత్మాజీవాత్మానౌ ఆహ్వయతి.**

3 2 31 2 3 1 2 3 12
**౬౬౫.** గృణానా జమదగ్నినా యోనావృతస్య సీదతమ్ ।

3 1 2ర
పాతం సోమమృతావృధా ॥ 3 ॥

3 2 312 32 3 1 2ర 312 3
**ప.వి:-** గృణానా । జమదగ్నినా । జమత్ - అగ్నినా । యోనౌ । ఋతస్య । సీదతమ్ ।

2 12ర 3
పాతమ్ । సోమమ్ । ఋతావృధా । ఋత-వృధా ॥ 3 ॥

**పదార్థః**- హే మిత్రావరుణౌ పరమాత్మజీవాత్మానౌ **జమదగ్నినా** ప్రజ్వలితాగ్నినా యజమానేన. [జమదగ్నయః ప్రజమితాగ్నయో వా ప్రజ్వలితాగ్నయో వా. నిరు.. ౭।౨౪.] **గృణానా** గీర్యమాణౌ స్తూయమానౌ యువామ్. [అత్ర కర్మణిశానచ్.] **ఋతస్య యోనౌ** సత్యస్య సదనే హృదయే **సీదతమ్** తిష్ఠతమ్. హే **ఋతావృధౌ** ఋతావృధౌ సత్యస్య వర్ధకౌ యువామ్ **సోమమ్** శాన్తిమ్ పాతమ్ రక్షతమ్ ॥ 3 ॥

**భావార్థః-పరమాత్మనః సకాశాత్ ప్రేరణాం ప్రాప్య జీవాత్మానో యదా జగతి శాన్తిరక్షణాయ ప్రయతన్తే తదైవ పరస్పరం సహృదయత్వం సాంమనస్యం చ జాయతే ॥ 3 ॥**

౬౬౫. ఈ మంత్రములో పరమాత్మ మరియు జీవాత్మలను ఆహ్వానించబడినది.

**పదార్థము :**- పరమాత్మ, జీవాత్మలవంటి ఓ మిత్రావరుణులారా! (జమదగ్నినా) యజ్ఞార్థము అగ్నిని ప్రజ్వలితమొనర్చునట్టి యజమానునిచే (గృణానా) స్తుతింపబడుచు మీ రిరువురు (ఋతస్య

యోనౌ) సత్య హృదయమందిరములో (సీదతమ్) స్థిరముగ నుండుడు (ఋతావృధా) సత్యమును పెంపొందించువారలారా! మీరిరువురు (సోమమ్) శాంతిని (పాతమ్) రక్షణచేయుడు.॥3॥

**భావార్థము :-** పరమాత్మచే ప్రేరణను పొంది జీవాత్మలు జగత్తునందు శాంతిరక్షణను గురించి ప్రయత్నించునప్పుడు మాత్రమే పరస్పరము సౌహార్ద్రత మరియు సంమనస్యత ఉత్పన్నములగును. ॥3॥

665. O teachers and preachers, Praised by the song of one who possesses enlightened soul, you sit in the shrine of sacrifice, drink the juice of Diving nectar of devotion commingled with knowledge, O ye supporters of Truth. II3II

**౬౬౬. ఋషిః-ఇరిమ్బిఠిః । దేవతా- ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౬౧ క్రమాఙ్కే పరమాత్మనృపత్యాచార్య విషయే వ్యాఖ్యాతా. అత్ర జీవాత్మవిషయే వ్యాఖ్యాయతే. ఇన్ద్రనామ్నా స్వాన్తరాత్మానం సమ్బోధయతి.**

**౬౬౬.** ఆ యాహి సుషుమా హిత ఇన్ద్ర సోమం
పిబా ఇమమ్ । ఏదం బర్హిః సదో మమ ॥౧॥

**ప. విః-** ఆ । యాహి । సుషుమ । హి । తే । ఇన్ద్ర । సోమమ్ । పిబ । ఇమమ్ । ఆ - ఇదమ్ । బర్హిః । సదః । మమ ॥౧॥

**పదార్థః-** హే **ఇన్ద్ర** అన్తరాత్మన్! **త్వమ్ ఆయాహి** ఆగచ్ఛ, వయమ్ **తే** తుభ్యమ్ **సోమమ్** జ్ఞానరసం **సుషుమ** చక్షుః శ్రోత్రాదిభిః జ్ఞానసాధనైః అభిషుతవన్తః. త్వమ్ **ఇమమ్** జ్ఞానరసమ్ **పిబ** ఆస్వాదయ, జ్ఞానేన్ద్రియైరుపలబ్ధం జ్ఞానం మనసా మనుష్వేత్యర్థః. త్వమ్ **ఇదమ్** ఏతత్ **మమ** మదీయమ్ **బర్హిః** హృదయాసనమ్ **ఆ సదః** ఆసన్నోఽసి ॥౧॥

**భావార్థః-మనోమాధ్యమేన జ్ఞానేన్ద్రియైః ప్రాప్తస్య జ్ఞానస్య మనననిదిధ్యాసనాభ్యాం పూర్ణసాక్షాత్కారో విధేయః ॥౧॥**

౬౬౬. మొదటిఋచయొక్క పూర్వార్చికయందు ౧౬౧ క్రమాంకముపై పరమాత్మ, రాజు మరియు ఆచార్యుల విషయములో వ్యాఖ్య యొనర్చబడినది. ఇపుడు జీవాత్మ విషయములో వ్యాఖ్య నీయబడుచున్నది. ఇంద్రనామముతో తమ అంతరాత్మను సంబోధించబడినది.

**పదార్థము :-** (ఇన్ద్ర) ఓ అంతరాత్మా! నీవు (ఆయాహి) రమ్ము (తే) నీకొరకు మేము (సోమమ్) జ్ఞానరసమును (సుషుమ) కనులు, చెవులు మున్నగు జ్ఞానసాధనములో వడగట్టబడినది. నీవు (ఇమమ్)

ఈ జ్ఞానరసమును (పిబ) త్రాగుము. అనగా జ్ఞానేంద్రియములచే పొందిన ఈ జ్ఞానమును మననమొనర్చుము. నీవు (ఇదమ్) ఇట్టి (మమ) నాయొక్క (బర్హిః) హృదయాసనముపై (ఆ సదః) కూర్చుండుము. ॥౧॥

**భావార్థము :**- మనస్సుయొక్క మాధ్యమమున జ్ఞానేంద్రియములద్వారా పొందిన జ్ఞానమును మననము మరియు నిధిధ్యాసనములద్వారా పూర్ణముగ సాక్షాత్కారమొనర్చుకొనవలెను. ॥౧॥

666. Come, we have pressed the Divine juice of knowledge commingled with devotion. Drink (accept) this O God. Take thy seat in this heart which is like a sacred grass to sit upon. II1II

**౬౬౭. ఋషిః-ఇరిమ్బిఠిః । దేవతా- ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పునస్తమేవవిషయమాహ.**

౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౧ ౨ 3౧౨
**౬౬౭.** ఆ త్వా బ్రహ్మయుజా హరీ వహతామిన్ద్ర కేశినా।
౨3 ౧౨
ఉప బ్రహ్మాణి నః శృణు ॥ ౨ ॥

౨ 3 ౧ ౨ర 3 ౧ ౨ర 3ర ౧౨ ౧౨ర 3
**ప. వి:-** ఆ । త్వా । బ్రహ్మయుజా । బ్రహ్మ-యుజా । హ రీ ఇతి । వహతామ్ । ఇన్ద్ర ।
౧౨ ౧౨ర ౧౨ర 3
కేశినా । ఉప । బ్రహ్మాణి । నః । శృణు ॥ ౨ ॥

**పదార్థః**- హే **ఇన్ద్ర** జీవాత్మన్! **బ్రహ్మయుజా** బ్రహ్మణా పరమాత్మనా శరీరే నియుక్తౌ **కేశినా** కేశినా ప్రాప్త ప్రకాశౌ. [కేశీ కాశనాద్ వా ప్రకాశనాద్ వా. నిరు.. ౧౨ । ౨౬.] **హరీ** జ్ఞానేన్ద్రియకర్మేన్ద్రియరూపౌ అశ్వౌ **త్వా** త్వామ్ **వహతామ్** జ్ఞానే కర్మణి చ ప్రవర్తయేతామ్. త్వమ్ **నః** గురూణామ్ అస్మాకం **బ్రహ్మాణి** జ్ఞానవచాంసి **శృణు** ఆకర్ణయ ॥ ౨ ॥

**భావార్థః-శరీరే నియుక్తానామిన్ద్రియాణాం సదుపయోగేన గురూణాం చోపదేశశ్రవణేన సర్వైరధికాధికం జ్ఞానమర్జనీయమ్ ॥ ౨ ॥**

౬౬౭. ఈ మంత్రములో మరల ఆ విషయమే వర్ణించబడినది.

**పదార్థము :**-(ఇన్ద్ర) ఓ జీవాత్మా! (బ్రహ్మయుజా) పరమాత్మద్వార శరీరములో నియుక్తమైయున్న (కేశినా) ప్రకాశప్రాప్తి (హరీ) జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములవంటి అశ్వములు (త్వా)

నిన్ను (వహతామ్) జ్ఞానము మరియు కర్మలలో ప్రవృత్తమొనర్చవలెను. నీవు (నః) గురువులమగు మాయొక్క (బ్రహ్మణి) జ్ఞానమయవచనములను (శృణు) వినుము.॥౨॥

**భావార్థము** :- శరీరములో నియుక్తమైయున్న ఇంద్రియముల సదుపయోగముచే మరియు గురువుల ఉపదేశములను విని అందరును అధికాధికజ్ఞానమును పొందవలసియుండును.॥౨॥

667. O God ! Let knowledge and devotion which are united with Thee and the Veda, being full of inner light, attain Thee. Listen to our Vedic prayers.

(2) O soul, let the enlightned knowers of God who destroy all misery or the senses of perception lead thee towards God, Listen to and follow thou the Vedic instructions that are given to thee. II2II

**౬౬౮. ఋషిః-ఇరిమ్బిఠిః । దేవతా- ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పునరపి తమేవ విషయమాహ.**

3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
౬౬౮. బ్రహ్మాణస్త్వా యుజావయం సోమపామిన్ద్ర సోమినః ।

3 ౧ ౨
సుతావన్తో హవామహే ॥ 3 ॥

3 ౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౨ 3 ౨ 3
**ప.వి:-** బ్రహ్మాణః । త్వా । యుజా। వయమ్ । సోమపామ్ । సోమ - పామ్ । ఇన్ద్ర ।
౧ ౨ 3 ౧ ౨ 3
సోమినః । సుతావన్తః । హవామహే ॥ 3॥

**పదార్థః**- హే **ఇన్ద్ర** ఆత్మన్! హే శిష్య! **సోమపామ్** జ్ఞానస్య పాతారమ్ **త్వా** త్వామ్ **సోమినః** జ్ఞానవన్తః, **సుతావన్తః** అనేకే సుతాః శిష్యరూపాః పుత్రాః ఏషాం సన్తీతి తాదృశాః. [సుతవన్తః ఇతి ప్రాప్తే దీర్ఘశ్ఛాన్దసః.] **బ్రహ్మాణః** బ్రహ్మజ్ఞానినః **వయమ్** గురవః **యుజా** పారస్పరిక సహయోగేన త్వయా సహ ఘనిష్ఠసమ్బన్ధేన వా **హవామహే** విద్యాధ్యాపనార్థం సదాచారశిక్షణార్థం చ ఆహ్వయామః ॥ 3 ॥

**భావార్థః- యే స్వయం విద్యావన్తః సదాచారిణః ప్రాప్తబ్రహ్మానుభవాశ్చ గురవో భవన్తి త ఏవ శిష్యాన్ విదుషః సదాచారిణో బ్రహ్మజ్ఞానినశ్చ కర్తుం పారయన్తి ॥ 3 ॥**

౬౬౮. ఈ మంత్రమునందును మరల అదే విషయముండును.

**పదార్థము :**-(ఇన్ద్ర) ఓ ఆత్మా మరియు ఓ శిష్యా! (సోమపామ్) జ్ఞానమును పానమొనర్చునట్టి మీరు (త్వా) మిమ్ము (సోమినః) జ్ఞానవంతులు (సుతావన్తః) శిష్యరూప పుత్రులుగల (బ్రహ్మాణః) బ్రహ్మజ్ఞానులము (వయమ్) గురువులమగు మేము (యుజా) పారస్పరిక సహకారముతో లేక మీతో ఘనిష్ఠ సంబంధపూర్వకముగ (హవామహే) విద్యను చదివించుటకు మరియు సదాచారమును నేర్పుటకు పిలుచుచున్నాము. ॥3॥

**భావార్థము :**-స్వయముగ విద్వాంసులు, సదాచారులు మరి పరబ్రహ్మయొక్క అనుభవమును పొందిన ఏ గురుజనులుగలరో వారు మాత్రమే శిష్యులను విద్వాంసులు సదాచార సంపన్నులు మరియు బ్రహ్మజ్ఞానులనుగ నొనర్చగలుగుదురు. ॥3॥

668. We - the knowers of the Veda, men of peaceful nature and drinkers of the Spiritual juice of wisdom commingled with devotion, call on Thee O God, Who drinkest of the Soma (the juice of devotion) in appropriate hymns of praise. ll3ll

**౬౬౯. ఋషిః- విశ్వామిత్రో గాథినః । దేవతా-ఇన్ద్రాగ్నీ ।**

**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః**

**తత్రాదౌ 'ఇన్ద్రాగ్నీ' ఇత్యనేన జీవాత్మానం మనశ్చ ఆహ్వాయతి.**

**ఇన్ద్రః ఆత్మా ప్రసిద్ధః. అగ్నిశ్చ మనః,**

**'మన ఏవాగ్నిః' శం... బ్రా ౧౦ । ౧ । ౨ । 3 ఇతి ప్రామాణ్యాత్.**

౧ ౨3 ౧ ౨ 3 ౨ 3౨ఉ 3 ౧౨
**౬౬౯.** ఇన్ద్రాగ్నీ ఆ గతం సుతం గీర్భిర్నభో వరేణ్యమ్ ।

3౧ ౨ 3 ౨ 3 ౨
అస్య పాతం ధియేషితా ॥ ౧ ॥

**ప. వి:–** ఇన్ద్రాగ్నీ । ఇన్ద్ర – అగ్నీఇతి । ఆ గతమ్ । సుతమ్ । గీర్భిః । నభః । వరేణ్యమ్ । అస్య । పాతమ్ । ధియా । ఇషితా ॥ ౧ ॥

**పదార్థః**- హే **ఇన్ద్రాగ్నీ** ఆత్మమనసీ! యువామ్ **గీర్భిః** గురుణాం వాగ్భిః **సుతమ్** అభిషుతమ్, నిష్పాదితమ్ **నభః** సూర్యమివ ప్రకాశమానమ్. [నభః ఆదిత్యో భవతి, నేతా రసానాం నేతా భాసాం, జ్యోతిషాం ప్రణయః, అపి వా భన ఏవ స్యాద్ విపరీతః, న న భాతీతి వా. నిరు.. ౨ । ౧౪.] **వరేణ్యం**

వరణీయం శ్రేష్ఠం వా జ్ఞానరూపం సోమరసం ప్రతి.[ వృఞ్ వరణే ధాతోః 'వృఞ ఏణ్యః' ఉ.. 3 । ౯౮ ఇతి ఏణ్యః ప్రత్యయః.] **ఆ గతమ్** ఆగచ్ఛతమ్. **ధియా** బుద్ధ్యా **ఇషితా** ఇషితౌ తత్పరౌ ప్రయతమానౌ యువామ్ **అస్య** ఏతస్య జ్ఞానరసస్య ఇమం జ్ఞానరసమిత్యర్థః. [ద్వితీయార్థే షష్ఠీ.] **పాతమ్** రక్షతమ్ ॥ ౧ ॥

**అత్ర 'నభ' ఇత్యత్ర వాచకధర్మలుప్తోపమాలఙ్కారః ॥ ౧ ॥**

**భావార్థః- వాచస్పతినా గురుణా శిష్యాయ యజ్జ్ఞానముపదిశ్యతే తత్ తేన సావధానతయా స్వాత్మమనోబుద్ధియోగపూర్వకం శ్రుత్వా మత్వా చ హృది ధారణీయం ప్రచారణీయం తదనుకూలమాచరణీయం చ ॥ ౧॥**

౬౬౯. ఈ మంత్రములో 'ఇన్ద్రాగ్నీ' నామముతో జీవాత్మ మరియు మనస్సును ఆహ్వానించబడినది. ఇంద్రుడు 'ఆత్మ' యను అర్థములో ప్రసిద్ధము. అగ్ని విషయములో శతపథబ్రాహ్మణము ౧౦-౧-౨-౩లో మనస్సే అగ్నియని చెప్పబడినది.

**పదార్థము :-** (ఇన్ద్రాగ్నీ) ఓ ఆత్మ మరియు మనసా! మీరిరువురు ( గీర్భిః) గురువుల వాణులచే (సుతమ్) నిష్పాదితమైన (నభః) సూర్యునివంటి ప్రకాశవంతము (వరేణ్యమ్) వరించదగిన శ్రేష్ఠ జ్ఞానరసమును పొందుటకొరకు (ఆగతమ్) విచ్చేయుడు. (ఇషితా) తత్పరులు మరియు ప్రయత్నశీలురై మీరిరువురు (ధియా) బుద్ధిద్వార (అస్య) ఈ జ్ఞానమును (పాతమ్) రక్షించుడు. ॥౧॥

ఈ మంత్రములో 'నభః' అనగా 'సూర్యునివలె ప్రకాశమానవంతు' డని దానియందు వాచకధర్మలుప్తోప మాలంకారము గలదు. ॥౧॥

**భావార్థము :-** వాణుల అధిపతులగు గురువులు శిష్యులకు ఏ జ్ఞానమునుపదేశించెదరో దానిని సావధానపూర్వకముగా తమ ఆత్మ, మనస్సు మరియు బుద్ధిపూర్వకముగా యోగపూర్వకముగా విని మరియు దానిపై మననమొనర్చి హృదయమున ధారణ మొనర్చుకొనవలెను. దానిని ప్రచారమొనర్చవలెను. మరియు దానిననుసరించి ఆచరించుచు ఆచరింపజేయవలెను. ॥౧॥

669. O Preceptor and preacher, You who help in the acquisition of all knowledge and bind (unite)a ll with your speech and subtel intellect, drink deep of the juice of admirable knowledge and enjoin upon others to do the same. II1II

**౬౭౦. ఋషిః- విశ్వామిత్రో గాథినః । దేవతా। ఇన్ద్రాగ్నీ ।**

**ఛన్దః గాయత్రీ । స్వరః- షడ్జః**

**అథ పునస్తమేవ విషయమాహ.**

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
౬౭౦. ఇన్ద్రాగ్నీ జరితుః సచా యజ్ఞో జిగాతి చేతనః।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
అయా పాతమిమం సుతమ్ ॥ ౨ ॥

౧౨ర ౧౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౧౨ర ౩ ౨
**ప. వి:–** ఇన్ద్రాగ్నీ । ఇన్ద్ర –అగ్నీఇతి । జరితుః । సచా । యజ్ఞః । జిగాతి । చేతనః । అయా।
౩ ౨ ౩ ౨
పాతమ్ । ఇమమ్ । సుతమ్ ॥ ౨ ॥

**పదార్థః** -హే **ఇన్ద్రాగ్నీ** ఆత్మమనసీ! **జరితుః** స్తోతుః ఉపదేష్టుః ఆచార్యస్య **సచా** గురుశిష్యాభ్యాం సహ మిలిత్వా సంపాదితః **చేతనః** చేతయితా జ్ఞాపయితా **యజ్ఞః** విద్యాయజ్ఞః **జిగాతి** ప్రవర్తతే. [జిగాతి గతికర్మా. నిఘం.. ౧।౧౪] యువామ్ **అయా** అనయా దిశా **సుతమ్** నిష్పాదితమ్ **ఇమమ్** ఏతం జ్ఞానయజ్ఞమ్ **పాతమ్** రక్షతమ్.॥౨॥

**భావార్థః -గురుశిష్యాః పరస్పరం మిలిత్వైవ జ్ఞానయజ్ఞమనుష్ఠాయ రాష్ట్రే సర్వప్రకారా విద్యాః ప్రచారయన్తి.॥౨॥**

౬౭౦. ఈ మంత్రములో కూడ మరల అదేవిషయము గలదు.

**పదార్థము :**-(ఇన్ద్రాగ్నీ) ఓ ఆత్మా మరియు మనసా! (జరితుః) విద్యలను వర్ణనమొనర్చునట్టి ఉపదేశకులగు ఆచార్యుల, (సచా) గురు శిష్యులద్వార కలిసి చేయబడిన (చేతనః) చేతనమొనర్చునట్టి (యజ్ఞః) విద్యాయజ్ఞము (జిగాతి) ప్రారంభమగుచున్నది. మీరిరువురు (అయా) ఈ పద్ధతిద్వార (సుతమ్) ఏర్పరచబడిన (ఇమమ్) ఈ విద్యాయజ్ఞమును (పాతమ్) రక్షణచేయుదురుగాక!॥౨॥

**భావార్థము :**-గురువు శిష్యులిరువురును కలిసియే జ్ఞానయజ్ఞము ననుష్ఠించి రాష్ట్రములో సకలవిధములగు విద్యలను ప్రచారమొనర్చుచుందురు.॥౨॥

670. O king the lord of wealth and a learned leader ! With the conscious strength in the form of the soul that you both possess, remaining with the person who glorifies the truth and is a devotee, protect this universe. II2II

**౬౭౧. ఋషిః- విశ్వామిత్రో గాథినః । దేవతా-ఇన్ద్రాగ్నీ ।**

**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః**

**అథ పునరపి తమేవవిషయమాహ.**

౧ ౨౩ ౧ ౨౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨
**౬౭౧.** ఇన్ద్రమగ్నిం కవిచ్ఛదా యజ్ఞస్య జూత్యా వృణే ।
౧ ౨ర౩ ౧ ౨
తా సోమస్యేహ తృమ్పతామ్ ॥ ౩ ॥

౧౨ర ౩౨ ౩ ౧ ౨ ౩ ౧౨ర ౩ ౧౨ ౩ ౨ ౩ ౨
**ప.వి:–** ఇన్ద్రమ్ । అగ్నిమ్ । కవిచ్ఛదా । కవి–ఛదా । యజ్ఞస్య । జూత్యా । వృణే । తా ।
౧౨ర ౩౨ ౩
సోమస్య । ఇహ । తృమ్పతామ్ ॥౩॥

**పదార్థః-** అహమ్ **యజ్ఞస్య** విద్యాయజ్ఞస్య **జూత్యా** జూత్యై వేగాయ సద్యః సాధనాయ. [జు గతౌ. జూతిశబ్దాత్ చతుర్థ్యేకవచనే 'సుపాం సులుక్...' ఇతి విభక్తేరాకారాదేశః.] **కవిచ్ఛదా** కవిచ్ఛదౌ, కవీన్ మేధావినః ఛాదయతః దుఃఖవిపదాదిభ్యః అపవారయతః ఇతి తౌ. [ఛద అపవారణే 'సుపాం సులుక్...' ఇతి విభక్తేరాకారాదేశః.] **ఇన్ద్రమ్ అగ్నిమ్** ఆత్మానం మనశ్చ **వృణే** సంభజామి. [వృఙ్ సమ్భక్తౌ, క్ర్యాది.] **తా** తౌ **ఇహ** అస్మిన్ విద్యాయజ్ఞే **సోమస్య** జ్ఞానరసేన [తృతీయార్థే షష్ఠీ.] **తృమ్పతామ్** తృప్తిం కారయతామ్. [తృమ్ప తృప్తౌ, తుదాదిః.]॥౩॥

**భావార్థః- ఆత్మమనోరూపాభ్యాం యజమానహోతృభ్యామ్ ఆచార్యరూపేణ బ్రహ్మణా చ సమ్పాదితో విద్యాయజ్ఞః సఫలః ప్రభావకారీ చ జాయతే ॥ ౩ ॥**

**ప్రథమే ఖణ్డే పరబ్రహ్మణో బ్రహ్మానన్దస్య చ వర్ణనాద్ ద్వితీయే చ ఖణ్డే స బ్రహ్మానన్దరసస్తదైవ ప్రాప్తుం శక్యతే యదా జీవాత్మా మనశ్చ తదర్థం ప్రయతేతే ఇతి ప్రదర్శనాద్ ద్వితీయఖణ్డస్య ప్రథమఖణ్డేన సంగతిరస్తీతి విజ్ఞేయమ్॥**

**ఇతి ప్రథమాధ్యాయే ద్వితీయః ఖణ్డః**

౬౭౧. ఈ మంత్రమందును ఆ పై విషయవర్ణనయే గలదు.

**పదార్థము :-**నేను (యజ్ఞస్య) విద్యాయజ్ఞముయొక్క (జూత్యా) శీఘ్రసిద్ధికొరకు (కవిచ్ఛదా) మేధావులను దుఃఖములు, విపత్తులు మున్నగువానినుండి కాపాడుచుండునట్టి (ఇన్ద్రమ్ అగ్నిమ్) ఆత్మ మరియు మనస్సులను (వృణే) స్వీకరించుచుందును (తా) వారిరువురు (ఇహ) ఈ విద్యాయజ్ఞములో (సోమస్య) జ్ఞానరసముచే (తృమ్పతామ్) తృప్తిపరచెదరుగాక!॥౩॥

**భావార్థము :-** ఆత్మరూప యజమాని, మనోరూప హోత మరియు ఆచార్యరూప బ్రహ్మద్వార సంపాదించబడిన విద్యాయజ్ఞము సఫలవంతము మరియు ప్రభావకారియై యుండును.॥౩॥

మొదటి ఖండములో పరబ్రహ్మ మరియు బ్రహ్మానందముయొక్క వర్ణనకలదు. మరియు ద్వితీయఖండవములో ఇట్లు వర్ణించబడినది. అనగా అట్టి బ్రహ్మానందమునంతయును

ప్రాప్తించుకొనవచ్చును. అనగా ఆత్మ మరియు మనస్సు దానికొరకు ప్రయత్నమొనర్చునప్పుడు మాత్రమే. కావున రెండవ ఖండమునకు మొదటి ఖండముతో సంబంధము గలదు.

**మొదటి అధ్యాయములో రెండవఖణ్డము సమాప్తమైనది.**

671. With the force of Yajna (sacrifices) : I seek the wealthy and the learned who love the wise in this soul of mine. May They remain ever satisfied and then satisfy all. II3II

★★★

**౬౭౨. ఋషిః-అమహీయురాఙ్గిరసః । దేవతా-పవమానః సోమః।**

**ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.**

**తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౪౬౭ క్రమాంకే రసాగారస్య పరమేశ్వరస్యానన్ద రసవిషయే వ్యాఖ్యాతా. అత్ర విద్యాగారస్య గురోర్జ్ఞాన**

3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౧ ౨ర
**౬౭౨.** ఉచ్చా తే జాతమన్ధసో దివి సద్భూమ్యా దదే ।
3 ౨ఉ 3 ౨ 3 ౧౨
ఉగ్రం శర్మ మహి శ్రవః ॥౧॥

3 ౨ 3 ౨ 3 ౨ ౧౨ర 3౨ ౧ ౨ర 3
**ప. వి:-** ఉచ్చా । ఉత్ । చా । తే । జాతమ్ । అన్ధసః । దివి । సత్ - భూమి । ఆ । దదే ।
౨ ౧౨ర ౧ ౨ర ౧౨ర
ఉగ్రమ్ । శర్మ । మహి । శ్రవః ॥౧॥

**పదార్థః-** హే పవమాన సోమ జీవనస్య పవిత్రతాసమ్పాదక గురో! **తే** తవ **అన్ధసః** జ్ఞానరసస్య **జాతమ్** ఉత్పన్నం రూపమ్ **ఉచ్చా** అత్యుచ్చం వర్తతే. **దివి సత్** ప్రకాశే విద్యమానం తత్ **భూమి** భూమిః,, భూమివత్ స్వతః ప్రకాశరహితోఽహమ్ [సోర్లోపః సన్ధిశ్చ ఛాన్దసః.] **ఆ దదే** గృహ్ణామి. తజ్జ్ఞానగ్రహణేన చ మమ **ఉగ్రమ్** ప్రబలమ్ **శర్మ** సుఖమ్, **మహి** మహత్ **శ్రవః** యశః ధనం చ జనిష్యతే ॥౧॥

**భావార్థః-గురోః సకాశాచ్ఛాస్త్రాణ్యధీత్య బ్రహ్మవిద్యాం చానుభూయ శిష్యాః స్వజీవనే శాన్తాః సుఖినో యశస్వినశ్చ జాయన్తే ॥౧॥**

౬౭౨. మొదటి ఋచ పూర్వార్చికయందలి క్రమాంకము ౪౬౭పై పరమేశ్వరుని ఆనందరసము విషయములో వ్యాఖ్యానమైపోయినది. ఇచ్చట విద్యాభండారము గురువుయొక్క జ్ఞానరసపక్షములో వ్యాఖ్యానమొనర్చబడుచున్నది.

**పదార్థము** :- జీవితమును పవిత్రమొనర్చునట్టి ఓ గురువర్యా! (తే) నీ (అన్ధసః) జ్ఞానరసముయొక్క (జాతమ్) ఉత్పన్నస్వరూపము (ఉచ్చా) అత్యంత ఉన్నతమైనది. (దివి తత్) ప్రకాశముతో విద్యమానమైయున్న అనగా ప్రకాశించుచున్న ఆ జ్ఞానమును (భూమి) భూమివంటి స్వతః ప్రకాశరహిత మగు నేను (ఆదదే) గ్రహించుచున్నాను. దానిని గ్రహణమొనర్చుటచే నాకు (ఉగ్రమ్) ప్రబల (శర్మ) సుఖము మరియు (మహి) మహా (శ్రవః) యశము మరియు ధనములు ప్రాప్తించగలవు. ॥౧॥

**భావార్థము** :- గురువులచే శాస్త్రముల అధ్యయనమొనర్చి మరియు బ్రహ్మ విద్యానుభవమును ప్రాప్తించుకొని శిష్యులు తమ జీవితములో శాంతి, సుఖము మరియు యశోవంతులగుదురు. ॥౧॥

672. O God, the inhabitants of the earth obtain the vast and great shelter, created by Thy inspiring strength and set in the world. II1II

**౬౭౩. ఋషిః- అమహీయు రాఙ్గిరసః । దేవతా- పవమానః సోమః ।**

**ఛన్దః- గాయత్రీ । స్వరః- షడ్జః.**

**ద్వితీయా ఋక్ పూర్వార్చికే ४౯౨ క్రమాఙ్కే**

**పరమాత్మనృపత్యోర్విషయే వ్యాఖ్యాతా. అత్ర గురుశిష్యవిషయో వర్ణ్యతే.**

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨
**౬౭౩.** స న ఇంద్రాయ యజ్యవే వరుణాయ

౩ ౧ ౨ ౩ ౧ ౨ర
మరుద్భ్యః । వరివోవిత్పరి స్రవ ॥ ౨ ॥

౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧౨ర ౩ ౧ ౨ ౩ ౨
**ప. విః-** సః । నః । ఇన్ద్రాయ । యజ్యవే । వరుణాయ । మరుద్భ్యః । వరివోవిత్ ।
౩ ౨ ౧౨ర ౩
వరివః- విత్ - పరి । స్రవ ॥ ౨ ॥

**పదార్థః**- హే జ్ఞానరసాగార గురో! **సః** అసౌ అతిశయగుణవాన్ త్వమ్ **నః** అస్మాకమ్ **యజ్యవే** విద్యాయజ్ఞస్య యజమానభూతాయ **ఇన్ద్రాయ** ఆత్మనే, **వరుణాయ** శ్రేష్ఠాయ మనసే, **మరుద్భ్యః** ప్రాణేభ్యశ్చ **వరివోవిత్** తత్తదైశ్వర్యాణాం లమ్భకః సన్ **పరిస్రవ** శిష్యాణాం మధ్యే విచర ॥౨॥

**భావార్థః- గురూణాముచితమస్తి యత్ తే విద్యాధ్యాపనాతిరిక్తం శిష్యస్యాత్మమనః ప్రాణానామపి వికాసం కుర్యుః ॥౨॥**

౬౭౩. రెండవ ఋచయొక్క పూర్వార్చికలో ౫౯౭వ క్రమాంకముపై పరమాత్మ మరియు రాజుయొక్క విషయములో వ్యాఖ్యానమైపోయినది. ఇపుడు గురుశిష్యుల విషయము వర్ణించబడును.

**పదార్థము :**- జ్ఞానరసనిధివగు ఓ గురువర్యా! (సః) అట్టి అత్యధిక గుణములుగలిగిన నీవు (నః) మా యొక్క (యజ్యవే) విద్యాధ్యయనయజ్ఞముయొక్క యజమానివంటి (ఇన్ద్రాయ) ఆత్మకొరకు (వరుణాయ) శ్రేష్ఠమగు మనస్సుకొరకు మరియు (మరుద్భ్యః) ప్రాణములకొరకు (వరివోవిత్) వారివారికి తమ తమ ఐశ్వర్యములను ప్రాప్తింపజేయువాడవై (పరిస్రవ) శిష్యులమధ్య విహరించునట్లుచేయుము. ॥౨॥

**భావార్థము :**-గురువులు శిష్యులకు విద్యను చదివించుటయేగాక శిష్యుల ఆత్మ, మనస్సు మరియు ప్రాణముల వికాసమునుకూడ కలిగించుట తమ కర్తవ్యమని భావించవలెను. ॥౨॥

673. May God who is the giver of wealth, be manifest in our hearts, for the welfare of the soul which is of charitable disposition and engaged in the performance of devotion, is the remover of all obstacles and also for the benefit of all performers of inner and outer Yajnas. II2II

**౬౭౪. ఋషిః-అమహీయు రాఙ్గిరసః । దేవతా-పవమానః సోమః ।**
**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**తృతీయా ఋక్ పూర్వార్చికే ౫౯౩ క్రమాఙ్కే పరమాత్మానం సంబోధ్య వ్యాఖ్యాతా. అత్ర గురుః సమ్బోధ్యతే.**

౩ ౧ ౨ర ౩ ౨ఉ ౩ ౨ ౩ ౧ ౨
౬౭౪. ఏనా విశ్వాన్యర్య ఆ ద్యుమ్నాని మానుషాణామ్ ।

౧ ౨
సిషా సన్తో వనామహే ॥ ౩ ॥

౩ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౧౨ర
**ప.పా:-** ఏనా । విశ్వాని । అర్యః । ఆ । ద్యుమ్నాని । మానుషాణామ్ । సిషాసన్తః ।

౩
వనామహే ॥ ౩ ॥

**పదార్థః**- హే పవమాన సోమ! అస్మదన్తఃకరణానాం పవిత్రకర్తః గురో! **అర్యః** విద్యానామధీశ్వరః త్వమ్ **ఏనా** ఏనాని **విశ్వాని** సర్వాని **ద్యుమ్నాని** విద్యాధనాని **మానుషాణామ్** మననశీలానాం శిష్యానామస్మాకమ్ **ఆ** అగమయ, ప్రాపయ. తాని విద్యాధనాని **సిషాసన్తః** అన్యేభ్యో దాతుమిచ్ఛన్తో వయమ్ **వనామహే** సంభజామహే ॥౩॥

**భావార్థః- యే మనుష్యాః గురూణాం సకాశాద్ వివిధాః భౌతికవిద్యా అధ్యాత్మవిద్యాశ్చా ధీత్యాన్యాన్ పాఠయన్తి త ఏవ గురుఋణాన్ముచ్యన్తే ॥ 3 ॥**

౬౭౪. మూడవ ఋచ పూర్వార్చికలో ౫౫3 క్రమాంకముపై పరమాత్మను సంబోధించి వ్యాఖ్యాన మొనర్చబడినది. ఇచ్చట గురువును సంబోధించబడినది.

**పదార్థము :-** మా అంతఃకరణములను పవిత్రమొనర్చునట్టి ఓ గురువర్యా! (అర్యః) విద్యలస్వామివగు నీవు (ఏనా) ఈ (విశ్వాని) సకల (ద్యుమ్నాని) విద్యాధనములను (మానుషాణామ్) మననశీల. శిష్యులమగు మాకు (ఆ) నీవు ప్రాప్తింపజేయుము. అట్టి విద్యాధనములను (సిషాసన్తః) ఇతరులకును ప్రదానమొనర్చు కోరికగల మేము (వనామహే) మీనుండి నేర్చుకొందుము. ॥3॥

**భావార్థము :-** ఏ మనుష్యులు గురువులవద్దినుండి అనేక విధములగు భౌతిక విద్యలు మరియు ఆధ్యాత్మిక విద్యలను చదువుకొని ఇతరులకుకూడ నేర్పుచుందురో వారుమాత్రమే గురుఋణము నుండి విముక్తులు కాగలుగుదురు. ॥3॥

674. May God Who is the Lord of the world, help us in the acquirement of all kinds of secular and spiritual wealth. We desire to acquire wealth in order to distribute it among the needy and to share it with all. II3II

**౬౭౫. ఋషిః- సప్తర్షయః॥ దేవతా- పవమానః సోమః॥**

**ఛన్దః- బార్హతః ప్రగాథః । స్వరః- మధ్యమః.**

**ప్రథమా ఋక్ పూర్వార్చికే ౫౧౧ క్రమాఙ్కే పరమాత్మపక్షే వ్యాఖ్యాతా.**

**అత్ర గురుర్వర్ణ్యతే.**

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ర
**౬౭౫.** పునానః సోమ ధారయాపో వసానో అర్షసి ।

౧ ౨ 3 ౧ ౨ర3 ౧౨ 3౧ ౨ 3౧౨ 3౧ ౨
ఆ రత్నధా యోని మృతస్య సీదస్యుత్సో దేవో హిరణ్యయః ॥ ౧ ॥

3 ౨ 3 ౧౨ర 3౨ ౧౨ర 3 3 ౨ 3 ౨
**ప. వి:-** పునానః । సోమ । ధారయా అపః । వసానః । అర్షసి । ఆ । రత్నధాః । రత్న-ధాః ।
౧ ౨ర 3 ౧ ౨ 3 ౧౨ర 3 ౨ 3 ౧ ౨
యోనిమ్ । ఋతస్య । సీదసి । ఉత్సః । ఉత్ - సః । దేవః । హిరణ్యయః ॥ ౧ ॥

**పదార్థః-** హే **సోమ** జ్ఞానరసనిధే గురో! త్వమ్ **ధారయా** జ్ఞానధారయా **పునానః** శిష్యాన్ పవిత్రీకుర్వన్, **అపః** కర్తవ్యాని కర్మాణి **వసానః** ధారయన్ **అర్షసి** శిష్యాణాం మధ్యే గచ్ఛసి. **రత్నధాః**

రమణీయానాం గుణానాం ధారయితా త్వమ్ **ఋతస్య యోనిమ్** సత్యస్య గృహభూతం పరమాత్మానమ్ **ఆసీదసి** ఉపాస్సే. త్వమ్ **ఉత్సః** విద్యాయాః స్రోతః, **దేవః** ప్రకాశకః, **హిరణ్యయః** జ్యోతిర్మయశ్చ, విద్యసే. ॥౧॥

**భావార్థః- స ఏవ గురుర్భవితుం యోగ్యో యః సకలవిద్యాపారంగతోఽధ్యాపనకలా ప్రవీణశ్చారిత్ర్యవాన్ సచ్చరిత్రస్య గ్రాహయితా శిష్యాణాం పితృతుల్యస్తేజస్వీ గుణవాన్ గుణప్రశంసకః కృతపరబ్రహ్మసాక్షాత్కారో బ్రహ్మానుభూతిం కారయితుం సమర్థశ్చ భవేత్ ॥౧॥**

౬౭౫. మొదటి ఋచ పూర్వార్చికయందు ౫౧౧ క్రమాంకములో పరమాత్మ పక్షములో వ్యాఖ్యానమొనర్చబడినది. ఇచ్చట గురువును గూర్చి వర్ణించబడుచున్నది.

**పదార్థము :-** (సోమ) జ్ఞానరసనిధివగు ఓ గురువర్యా! నీవు (ధారయా) జ్ఞానధారలచే (పునానః) శిష్యులను పవిత్రమొనర్చుచు (అర్షసి) శిష్యులమధ్యకు వెళ్లుచుందువు (రత్నధాః) రమణీయ గుణములను ధారణమొనర్చునట్టి నీవు (ఋతస్య యోనిమ్) సత్యనిధియగు పరమాత్మను (ఆసీదసి) ఉపాసించెదవు. నీవు (ఉత్సః) విద్యల స్రోతవు (దేవః) ప్రకాశకుడవు మరియు (హిరణ్యయః) తేజస్వివి. ॥౧॥

**భావార్థము :-** సకలవిద్యలలో పారంగతులు, అధ్యాపన కళయందు ప్రవీణులు, చారిత్ర్యవంతులు, చరిత్ర నిర్మాతలు, శిష్యులకు తండ్రివంటివారు, తేజోవంతులు, గుణవంతులు, సద్గుణ ప్రశంసకులు, పరబ్రహ్మ ద్రష్టలు మరియు ఆయనను సాక్షాత్కారమొనర్పజేయుటయందు సమర్థులైనవారే గురువులగుటకు యోగ్యులు. ॥౧॥

675. O God ! Thou pervadest all souls and noble deeds, purifying them with Thy stream of benevolence. Thou art supporter of all good things which give joy and Thou art seated in Thy own Nature which is the origin of the Vedas and art the Light of lights and the Fountain of bliss. II1II

**౬౭౬. ఋషిః-సప్తర్షయః। దేవతా-పవమానః సోమః।**

**ఛన్దః-సతోబృహతీ। స్వరః-పఞ్చమః.**

**అథ గురోరన్తేవాసినం శిష్యం వర్ణయతి.**

౩ ౧ ౨ర౩౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨౩౧ ౨
౬౭౬. దుహాన ఊధర్దివ్యం మధు ప్రియం ప్రత్నం సధస్థమాసదత్।

౩ ౧ ౨ ౩౧ ౨ ౩క౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
ఆపృచ్ఛ్యం ధరుణం వాజ్యర్షసి నృభిర్ధౌతో విచక్షణః ॥ ౨ ॥

౩ ౨ ౧౨ర ౩౨ ౧౨ర ౩ ౨ ౩౧ ౩౧౨ ౩౨ ౩
**ప. వి:–** దుహానః । ఊధః । దివ్యమ్ । మధు । ప్రియమ్ । ప్రత్నమ్ । సధస్థమ్ । సధ-స్థమ్ ।
౨ ౩ ౩౧౨ ౩ ౧ ౨ర ౩౧౨ ౩౨ ౩ ౧౨ర ౩౨
ఆ-అసదత్ । ఆపృచ్ఛ్యమ్ । ఆ- పృచ్ఛ్యమ్ । ధరుణమ్ । వాజీ । అర్షసి । నృభిః । ధౌతః ।
౩ ౨ ౩ ౨
విచక్షణః । వి-చక్షణః ॥ ౨ ॥

**పదార్థః**- ఏష శిష్యః **ఊధః** ఊధస్వతీం గురురూపాం గామ్ [అత్ర తద్వతి లక్షణా.] **దివ్యమ్** అలౌకికమ్ **ప్రియమ్** రుచికరమ్ **మధు** బ్రహ్మవిద్యారూపం మధు **దుహానః** క్షారయన్ **ప్రత్నమ్** పురాతనమ్ **సధస్థమ్** గురూణాం ఛాత్రాణాం చ సహస్థానమ్ గురుకులమ్ **ఆసదత్** ఆసన్నః అస్తి. అథ ప్రత్యక్షకృతమాహ, హే శిష్య! **నృభిః** నేతృభిః గురుభిః **ధౌతః** శోధితః, **విచక్షణః** పణ్డితః, **వాజీ** ఆత్మబలయుక్తః సన్ త్వమ్ **ఆపృచ్ఛ్యమ్** సర్వైః ప్రష్టుం యోగ్యమ్. [తం పృచ్ఛతా స జగామా స వేద. ఋ.. ౧ । ౧౪౫ । ౧ ఇతి శ్రుతేః.] **ధరుణమ్** సర్వస్య జగతః ఆధారస్తమ్భమ్ పరమేశ్వరమ్ **అర్షసి** ప్రాప్నోషి, ఆవాగమనచక్రాదాత్మానమున్ముచ్య ఆత్యన్తికీం దుఃఖనివృత్తిమధిగచ్ఛసీత్యర్థః ॥ ౨ ॥

**భావార్థః- యోగ్యం గురుం ప్రాప్యైవ మనుష్యో బ్రహ్మసాక్షాత్కారం మోక్షం చ ప్రాప్తుమర్హతి ॥ ౨ ॥**

౬౭౬. ఈ మంత్రములో గురుకులవాసులగు శిష్యుల వర్ణన గలదు.

**పదార్థము :**- ఈ శిష్యులు (ఊధః) విశాలపాలపొదుగుగల గోవువంటి గురకులమునుండి (దివ్యమ్) అలౌకిక (ప్రియమ్) ప్రియమైన (మధు) బ్రహ్మవిద్యవంటి మధువును (దుహానః) పితుకుకొనుచు (ప్రత్నమ్) ప్రాచీనమగు (సధస్థమ్) గురువులు మరియు శిష్యులు కలిసియుండు గురుకులములో (ఆసదత్) నివసించుచుందురు. ఇక నిపుడు ప్రత్యక్ష పద్ధతిలో చెప్పబడుచున్నది. ' ఓ శిష్యులారా! (నృభిః) నాయకులగు గురువులచే (ధ్యౌతః) పవిత్రపరచబడిన (విచక్షణః) పండితులు మరియు (వాజీ) ఆత్మబలముచే బలియగు మీరు (ఆపృచ్ఛ్యమ్) అందరితో ప్రశ్నించయోగ్యులు (ధరుణమ్) విశ్వమంతటికి ఆధారస్తంభమగు పరమేశ్వరుని (అర్షసి) పొందగలరు. అనగా ఆవాగమన [వచ్చుపుట్టుకల] చక్రమునుండి విముక్తులై దుఃఖములనుండి ఎల్లప్పటికొరకు ముక్తి ప్రాప్తిని పొందగలుగుదురు. ॥౨॥

**భావార్థము :**- యోగ్య గురువులను పొందినపుడు మాత్రమే మనుష్యులు పరబ్రహ్మ సాక్షాత్కారము మరియు మోక్షప్రాప్తిని పొందగలుగుదురు. ॥౨॥

676. An intelligent pure - hearted person, made pure by wise men, gathers from the source of bliss dear and eternal, everlasting juice of devotion. He becoming mighty and wise, attains God Who is to be enquired about by men and who upholds the universe. II2II

౬౭౭. ఋషి-ఉశనాః కావ్యః॥ దేవతా-పవమానః సోమః॥

ఛన్దః-త్రిష్టుప్। స్వరః-ధైవతః.

ప్రథమా ఋక్ పూర్వార్చికే ౫౨౩ క్రమాఙ్కే

జీవాత్మోద్బోధనవిషయే వ్యాఖ్యాతా.

అత్ర శిష్యం ప్రతి ప్రోచ్యతే.

౧ ౨ర౩ ౨౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౬౭౭. ప్ర తు ద్ర వ పరి కోశం ని షీద నృభిః పునా నో

౩ ౧ ౨ర ౨౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౨
అభి వాజ మర్ష। అశ్వం న త్వా వాజినం మర్జ

౩ ౧ ౨ ౩ ౧ ౨౩ ౧ ౨
యన్తో ఽచ్ఛా బర్హీ రశనా భిర్నయన్తి ॥ ౧ ॥

౨ ౩ ౧౨ర ౧౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩
**ప. విః-** ప్ర। తు। ద్రవ। పరి। కోశమ్। ని। షీద। నృభిః। పునానః। అభి। వాజమ్। అర్ష।
౧౨ర ౩ ౧౨ ౩ ౧ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩
అశ్వమ్। న। త్వా। వాజినమ్। మర్జయన్తః। అచ్ఛ। బర్హిః। రశనాభిః। నయన్తి ॥ ౧ ॥

**పదార్థః-** హే శిష్య! త్వమ్ **తు** సద్యః ఏవ **ప్ర ద్రవ** ప్రకర్షాయ ప్రయతస్వ. తదర్థం **కోశమ్** విద్యాయాః నిధిభూతం గురుమ్ **పరి నిషీద** పరి సేవస్వ. **నృభిః** నేతృభిః గురుజనైః **పునానః** స్వాత్మానం పావయన్ **వాజమ్** శారీరమ్ ఆత్మికం చ బలమ్ **అభ్యర్ష** ప్రాప్నుహి. ఏతే గురవః **వాజినమ్** బలినమ్ **త్వా** త్వామ్ **మర్జయన్తః** శోధయన్తః సద్గుణాలఙ్కారైః అలఙ్కుర్వన్తశ్చ. [మృజూ శౌచాలఙ్కారయోః, వృద్ధ్యభావశ్ఛాన్దసః.] **రశనాభిః** నియన్త్రణైః మర్యాదాభిశ్చ **బర్హిః అచ్ఛ** జ్ఞానకాణ్డం కర్మకాణ్డం చ ప్రతి **నయన్తి** ప్రేరయన్తి. కథమివ? **వాజినమ్ అశ్వం న** బలవన్తం తురగం యథా సాంగ్రామికాః జనాః **రశనాభిః** అభీశుభిః **బర్హిః అచ్ఛ** సంగ్రామం ప్రతి. [బర్హయన్తి హింసన్తి యత్ర పరస్పరం తద్ బర్హిః సంగ్రామః. బర్హ హింసాయామ్ చురాదిః.] **నయన్తి** ప్రేరయన్తి ॥౧॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః ॥ ౧ ॥

భావార్థః-మహాన్ ఖల్వస్మాసు గురూణాముపకారో యే నిర్బోధానస్మాన్ విద్యావతస్తపస్వినః పవిత్రాచరణాంశ్చ విధాయ సమున్నయన్తి ॥ ౧ ॥

౬౭౭. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికలో ౫౨౩ క్రమాంకముపై జీవాత్మను ఉద్బోధనమొనర్చు పక్షములో చేయబడినది. ఇచ్చట శిష్యులను గురించి చెప్పబడుచున్నది.

**పదార్థము :-** ఓ శిష్యా! నీవు (త్వం) శీఘ్రముగనే (ప్ర ద్రవ) ఉన్నతుడవగుటకు ప్రయత్నించుము. అందుకొరకు (కోశమ్) విద్యయొక్క నిధి గురువువద్దగలదు (పరినిషీద) దానిని పొందుటకు వారిని సేవించుము (నృభిః) నాయకులగు గురువుల సహాయముచే (పునానః) స్వయముగ పవిత్రుడవగుము (వాజమ్) శారీరిక మరియు ఆత్మిక బలములను (అభ్యర్ష) ప్రాప్తించుకొనుము. ఈ గురువులు (వాజినమ్) శక్తిశాలురు (త్వా) నిన్ను (మర్జయన్తః) శుద్ధిపరచుచు (రశనాభిః) నియంత్రణముల మరియు మర్యాదలచే (బర్హిః అచ్ఛ) జ్ఞానకాండము మరియు కర్మకాండలయెడ (నయన్తి) ప్రేరణ నిచ్చెదరు. ఎటుల? (వాజినం అశ్వం న) శక్తివంతమగు అశ్వమునకు యోధులెటుల (రశనాభిః) కళ్లెముచే నియంత్రితమొనర్చి (బర్హిః అచ్ఛ) యుద్ధములవైపు (నయన్తి) కొనిపోవుదురో అటుల.॥౧॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు.॥౧॥

**భావార్థము :-** మనపై గురువుల ఉపకారము మహాగొప్పనైనది. వారు మనవంటి అజ్ఞానులను విద్వాంసులు, తపస్వులు మరియు పవిత్రాచరణగలవారనుగ జేసి సమున్నతులనుగ నొనర్తురు.॥౧॥

677. O Soul of the devotee, run onward to the Reservoir of wisdom and Power (God) and seat thyself there. Cleansed by leaders, speed forward to the knowledge and strength. wise men lead thee to the sacred place of Yajna by purifying thee from all sides, as they lead a horse bound with ropes to a grassy place. II1II

**౬౭౮. ఋషిః-ఉశనాఃకావ్యః। దేవతా-పవమానః సోమః।**

**ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.**

**అథ గురుః కిగుణవిశిష్టః స్యాదిత్యాహ.**

౩ ౧ ౨ ౩౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩
౬౭౮. స్వాయుధః పవతే దేవ ఇన్దురశస్తిహావృజనా
౧౨ ౩ ౨ ౩౧౨ ౩ ౨ ౩ ౧ ౨
రక్షమాణః। పితా దేవానాం జనితా సుదక్షో
౩ ౨ ౩ ౨ ౩౧ ౨ ౩ ౨
విష్టమ్భో దివో ధరుణః పృథివ్యాః ॥ ౨ ॥

3 2 3 2 3 2 12ర 3 2 3 2
**ప.వి:-** స్వాయుధః । సు - ఆయుధః । పవతే । దేవః । ఇన్దుః । అశస్తిహా । అశస్తి - హా ।

3 12 12ర 3 2 3 1 2 3 2 3 1 2 3 12ర 3 2
వృజనా । రక్షమాణః । పితా । దేవానామ్ । జనితా । సుదక్షః । సు-దక్షః । విష్టమ్భః ।

3 2 3 2 3 1 2 3 2
వి-స్తమ్భః । దివః । ధరుణః । పృథివ్యాః ॥ 2 ॥

**పదార్థః- స్వాయుధః** భద్రదణ్డః, **దేవః** సుఖాదీనాం దాతా, **అశస్తిహా** అప్రశస్తేః హన్తా, **వృజనా** వృజనాని బలాని [వృజనమ్ ఇతి బలనామ. నిఘం..2।9.] **రక్షమాణః** త్రాయమాణః, **పితా** పితృవద్ వర్తమానః, **దేవానామ్** విదుషామ్, **జనితా** జనయితా, **సుదక్షః** శోభనబలః, **దివః** విద్యాసూర్యస్య **విష్టమ్భః** ఆధారభూతః, **పృథివ్యాః** రాష్ట్రభూమేః **ధరుణః** ధారయితా, **ఇందుః** తేజసా దీప్తః గురుః **పవతే** పవిత్రతాం ప్రయచ్ఛతి ॥ 2॥

**భావార్థః-మన్త్రోక్తగుణయుక్తం గురుం యే సేవన్తే తే విద్వాంసః సదాచారాః ప్రశస్త కీర్తయశ్చ జాయన్తే ॥2॥**

678. ఈ మంత్రములో గురువు లే యే గుణములతో గూడియుందురను విషయము గలదు.

**పదార్థము :-**(స్వాయుధః) భద్రదండముగలవారు (దేవః) సుఖములు మున్నగువాని దాతలు (అశస్తిహా) అప్రశస్తమును తొలగించువారు (వృజనా) బలముల (రక్షమాణః) రక్షణనొనర్చువారు (పితా) పితృతుల్యులు (దేవానాం జనితా) విద్వాంసులనుత్పన్నమొనర్చువారు (సుదక్షః) ఉత్తమ శక్తిశాలురు (దివః) విద్యయను సూర్యుని (విష్టమ్భః) ఆధారమువంటి (పృథివ్యాః) రాష్ట్రభూమిని (ధరుణః) ధారణ మొనర్చువారు (ఇన్దుః) తేజోవంతులగు గురువులు (పవతే) పవిత్రతను గలిగించెదరు.॥2॥

**భావార్థము :-** మన్త్రోక్త గుణములచే గూడిన గురువులను సేవించువారు విద్వాంసులు, సదాచారులు మాత్రమే ప్రశస్తమగు కీర్తిసంపన్నులై యుందురు. ॥2॥

678. Resplendent God Well - armed (Possessing protective power) purifies all. He is the Slayer of all wickedness and wicked people. He saves his devotees from all misfortune and misery. He it the Protecting Father of enlightened truthful persons, possessed of suspassing might, the Support of heaven and Upholder of earth. II2II

౬౭౯. ఋషిః-ఉశనాఃకావ్యః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అథ పునరపి గురుం వర్ణయతి.

౨ ౩౧ ౨ ౩౧ ౨ర ౩ ౧ ౨ర
౬౭౯. ఋషిర్విప్రః పుర ఏతా జనానామృభుర్ధీర

౩౨౩ ౧౨ ౧ ౨ ౩ ౧౨ ౩
ఉశనా కావ్యేన । స చిద్వివేద నిహితం

౧ ౨ ౩ ౨ ౨ ౩ ౨ ౩ ౧ ౨
యదాసామపీచ్యాం౩గుహ్యం నామ గోనామ్ ॥ 3 ॥

౧ ౨ర ౧౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౨
**ప.విః-** ఋషిః । విప్రః । వి-ప్రః । పురఏతా । పురః - ఏతా । జనానామ్ । ఋభుః ।
౩ ౨ ౧౨ర ౩౧౨ ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨
ఋ-భుః । ధీరః । ఉశనా । కావ్యేన । సః । చిత్ । వివేద । నిహితమ్ । ని-హితమ్ । యత్ ।
౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
ఆసామ్ । అపీచ్యమ్ । గుహ్యమ్ । నామ । గోనామ్ ॥ 3 ॥

**పదార్థః**- అస్మాకం గురుః **ఋషిః** వేదమన్త్రాణాం రహస్యస్య ద్రష్టా, **విప్రః** బ్రాహ్మణవృత్తిః, **జనానామ్** మనుష్యాణామ్ **పురః ఏతా** అగ్రగన్తా **ఋభుః** మేధావీ. [ఋభు ఇతి మేధావినామ. నిఘం 3 ।౧౫.] **ధీరః** ధైర్యశాలీ, **కావ్యేన** కావ్యరచనయా **ఉశనా** జగతో హితం కామయమానః, అస్తి ఇతి శేషః. [వష్టి హితం కామయతే యః స ఉశనా. వశకాన్తౌ.] **సః చిత్** స ఏవ **ఆసామ్ గోనామ్** ఏతాసాం వేదవాచామ్ **యత్ అపీచ్యమ్** అన్తర్హితమ్. [అపీచ్యమితి నిర్ణీతాన్తర్హితనామ. నిఘం 3 ।౨౫. అపీచ్యమ్ అపచితమ్ అపగతమ్ అపహితం అన్తర్హితం వా నిరుం ౪ ।౨౪.] **గుహ్యమ్** రహస్యమయమ్ **నామ** అర్థః **నిహితమ్** అవస్థితమస్తి, తద్ **వివేద** విశేషేణ వేత్తి ॥ 3 ॥

భావార్థః-యః సుగమ్భీరస్యాపి వేదాదివాఙ్మయస్య రహస్యార్థం హస్తామలకవత్ ప్రత్యక్షతో వేత్తి స ఏవ ఋషిర్మేధావీ విప్రో గురుత్వేన స్వీకరణీయః ॥ 3 ॥

అస్మిన్ ఖణ్డే గురుశిష్యసమ్బన్ధవర్ణనాద్ గురోః సకాశాల్లౌకికీం విద్యాం బ్రహ్మవిద్యాం చాధీత్యైవ జనాః పరబ్రహ్మ సాక్షాత్కారం కర్తుం ప్రభవన్తీత్యేతద్వర్ణనాచ్చాస్య ఖణ్డస్య పూర్వఖణ్డేన సహ సంగతరస్తీతి వేద్యమ్.

ఇతి ప్రథమాధ్యాయే తృతీయః ఖణ్డః

౬౭౯. ఈ మంత్రములో మరల గురువు వర్ణనయే గలదు.

**పదార్థము:-** మా గురువు (ఋషిః) వేదమంత్రముల రహస్యములద్రష్ట (విప్రః) బ్రాహ్మణవృత్తిగలవారు (జనానామ్) మనుష్యులలో (పురః ఏతా) ముందుగా నడచువారు (ఋభుః) మేధావి (ధీరః) ధైర్యశాలి మరియు (కావ్యేన) కావ్యరచనలచే (ఉశనా) జగత్తుయొక్క హితమును గోరువారై యున్నారు. (సః చిత్) అట్టివారే (ఆసాం గోనామ్) ఈ వేదవాణులలో (యత్) ఎయ్యది (అపీచ్యమ్) దాగియున్న (గుహ్యమ్) రహస్యమయ (నామ) ఏ రహస్యమయ అర్థముగలదో దానిని (వివేద) విశేషరూపములో ఎరుగుదురు. ॥3॥

**భావార్థము :-** ఎవరు అతి గంభీరమగు వేదములు మున్నగు వాఙ్మయముయొక్క రహస్యములను హస్తామలకమువలె ప్రత్యక్షరూపములో ఎరుగుదురో, అట్టి ఋషి, మేధావియగు బ్రాహ్మణుని గురువు రూపములో స్వీకరించవలెను. ॥3॥

ఈ ఖండములో గురుశిష్యుల సంబంధమును గురించిన వర్ణనకలదు. మరియు గురువుచే లౌకిక విద్య మరియు బ్రహ్మవిద్యల అధ్యయనమొనర్చినప్పుడే మనుష్యులు పరబ్రహ్మయొక్క సాక్షాత్కారమును పొందగలుగుదురు అను దాని వర్ణన గలదు. కావుననే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధముగలదని తెలిసికొనవలెను.

### మొదటిఅధ్యాయమునందలి తృతీయఖణ్డము సమాప్తము

679. A seer, wise leader of men who is full of genius and the power of discrimination, un-wavering, wishing the welfare of all people, knows sthrought the study of the Vedas, the beautiful secret meaning of the Vedic Speech. II3II



౬౮౦. ఋషిః-వసిష్ఠః । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః । స్వరః-మధ్యమః.

ప్రథమా ఋక్ పూర్వార్చికే 233 క్రమాఙ్కే జగదీశ్వరవిషయే వ్యాఖ్యాత.

అత్ర స్వకీయ ఆత్మా సమ్బోధ్యతే.

3 1 2 3 1 2 3 1 2
౬౮౦. అభి త్వా శూర నోనుమోఽదుగ్ధా ఇవ ధేనవః ।

1 2 3 1 2ర 3 2 3 1 2 3 1 2
ఈశానమస్య జగతః స్వర్దృశమీశానమిన్ద్ర తస్థుషః ॥ 1 ॥

3 2 3 1 2ర 3 1 2 1 2ర
**ప. వి:–** అభి । త్వా । శూర । నోనుమః । అదుగ్ధాః । అ–దుగ్ధాః । ఇవ । ధేనవః । ఈశానమ్ ।
3 2 1 2ర 3 1 2 3 1 2ర 1 2ర 3 1 2
అస్య । జగతః । స్వర్దృశమ్ స్వః– దృశమ్ । ఈశానమ్ । ఇన్ద్ర । తస్థుషః ॥ 1 ॥

**పదార్థః**- హే **శూర ఇన్ద్ర** వీర అస్మదీయ అన్తరాత్మన్! వయమ్ **త్వా అభి** త్వామ్ అభిలక్ష్య నోనుమః భూయోభూయోఽతిశయేన స్తుమః. [ణు స్తుతౌ అదాదిః, ణూ స్తవనే వా తుదాదిః, యఙ్లుకి రూపమ్.] కథమివ? **అదుగ్ధాః** దోహనమ్ అప్రాప్తాః **ధేనవః ఇవ** గావో యథా దోహనోత్కణ్ఠాద్యోతనాయ నోనువన్తి రమ్భాయన్తే. కీదృశం త్వామ్? **అస్య** ఏతస్య **జగతః** జఙ్గమస్య మనసః. [ధ్రువం జ్యోతిర్నిహితం దృశయే కం మనో జవిష్ఠం పతయత్స్వన్తః. ఋ౦ ६ । ९ । 5 దూరఙ్గమం జ్యోతిషాం జ్యోతిరేకన్తన్మే మనః శివసంకల్పమస్తు. యం 34 । 1 ఇతి శ్రుతేః.] **ఈశానమ్** స్వామినమ్, కిఞ్చ **స్వర్దృశమ్** స్వః ఆనన్దః తస్య ద్రష్టారమ్, అపి చ **తస్థుషః** శరీరే అజఙ్గమరూపే స్థితస్య అఙ్గప్రత్యఙ్గజాతస్య **ఈశానమ్** స్వామినం త్వాం వయమ్ **నోనుమః** భూయో భూయో భృశం స్తుమః, ఉద్బోధయామః ॥ 1 ॥

**అత్ర ఉపమాలఙ్కారః ॥ 1 ॥**

**భావార్థః-మనుష్యసాత్మని మహత్యః శక్తయః ప్రసుప్తాః సన్తి. సర్వస్యాపి శరీరచక్రస్యాధిష్ఠాతారం తం సముద్బోధ్య నిఖిలా అపి లౌకిక్యోఽధ్యాత్మిక్యశ్చ సిద్ధయః ప్రాప్తుం పార్యన్తే ॥ 1 ॥**

६10. మొదటి ఋచ పూర్వార్చికయందలి 233 క్రమాంకముపై జగదీశుని పక్షములో వ్యాఖ్యానమైపోయినది. ఇచ్చట మన అంతరాత్మ యొక్క సంబోధన గలదు.

**పదార్థము :**-(శూర ఇన్ద్ర) శూరవీరత్వముగల ఓ నా అంతరాత్మా! మేము (త్వా అభి) నీ యెడ (నోనుమః) నిరంతరము స్తుతిశబ్దములను చెప్పుచుందుము. ఎటుల? (అదుగ్ధాః) పితుకుకొనబడని (ధేనవః ఇవ) గోవులెటుల పితుకుకొనునట్టి కుతూహలమును తెలియపరచుటకు పదేపదే శబ్దమొనర్చునో, నీ వట్లున్నావు. (అస్య) ఈ (జగతః) దూరదూరములవరకు వెళ్లునట్టి మనస్సుయొక్క (ఈశానమ్) స్వామి (స్వర్దృశమ్) ఆనందముయొక్క ద్రష్ట మరియు (తస్థుషః) శరీరములో చలించని రూపములో స్థిరమైయున్న అంగప్రత్యంగములకుకూడ (ఈశానమ్) స్వామివియై యున్నావు. కావున మేము (నోనుమః) నీ గుణములను పదేపదే వర్ణించుచుందుము. నిన్ను ఉద్బోధించుచుందుము. ॥1॥

**భావార్థము :**-మనుష్యుల ఆత్మలలో మహాశక్తులు నిదురించుచున్నవి. ఈ శరీరచక్రమంతటికి అధిష్ఠాతయగు ఆ ఆత్మను చైతన్యపరచి, ఉద్బోధనమొనర్చి సమస్త లౌకిక మరియు ఆధ్యాత్మిక సిద్ధులను ప్రాప్తించుకొనవచ్చును. ॥1॥

680. Like kine un-milked, we bow before Thee O Almighty and sing Thy praise. O Giver of light to the sun, and shower of the true path of Happiness, Lord of this moving world and Lord of what moveth not, we glorify Thee. ॥1॥

౬౮౧. ఋషిః- వసిష్ఠః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః- సతోబృహతీ। స్వరః-పఞ్చమః.

ఏవం స్వాత్మానముద్బోధ్య పరమాత్మానమాహ్వయతి.

౬౮౧. న త్వావాఀ అన్యో దివ్యో న పార్థివో న జాతో న జనిష్యతే ।
అశ్వాయన్తో మఘవన్నిన్ద్ర వాజినో గవ్యన్తస్త్వా హవామహే ॥ ౨ ॥

**ప.వి:-** న । త్వావాన్ । అన్యః । అన్-యః । దివ్యః । న । పార్థివః । న । జాతః । న । జనిష్యతే । అశ్వాయన్తః । మఘవన్ । ఇన్ద్ర । వాజినః । గవ్యన్తః । త్వా । హవామహే ॥ ౨ ॥

**పదార్థః**- హే పరమేశ్వర! **అన్యః** ఇతరః **త్వావాన్** త్వత్సదృశః **న దివ్యః** న దివి భవః, **న పార్థివః** న పృథివ్యాం భవః కశ్చిత్ అస్తి. **న జాతః** న పూర్వముత్పన్నః, **న జనిష్యతే** న భావిని కాలే కదాచిత్ ఉత్పత్స్యతే. హే **మఘవన్** ఐశ్వర్యశాలిన్ **ఇన్ద్ర** పరమాత్మన్! **వాజినః** బలవన్తః పురుషార్థినో వయమ్ **అశ్వాయన్తః** శ్రేష్ఠాన్ ప్రాణాన్ కామయమానాః **గవ్యన్తః** ఇన్ద్రియధేనూనాం శ్రేష్ఠం జ్ఞానకర్మరూప దుగ్ధం చ కామయమానాః **త్వా** త్వామ్ **హవామహే** ఆహ్వయామః ॥ ౨ ॥

అత్ర 'తస్యా ముఖేన సదృశం రమ్యం నాస్తి న వా నయనతుల్యమ్' ఇతి దర్పణోదాహృతవద్ [సా.. ద.. ౧౦ । ౨౦] ఉపమానలుప్తోపమాలఙ్కారః ॥ ౨ ॥

**భావార్థః- అలౌకికమద్వితీయం పరమాత్మానముపాస్య బలవన్తః పురుషార్థినశ్చ భూత్వా సర్వే ఐహలౌకికం పారలౌకికం చ సమీహితం ప్రాప్తుమర్హన్తి ॥ ౨ ॥**

౬౮౧. ఈ ప్రకారముగ అంతరాత్మను ఉద్బోధనమొనర్చి ఇపుడు పరమాత్మ నాహ్వానించుచున్నాము.

**పదార్థము :-** ఓ పరమేశ్వరా! (అన్యః) ఇతరులెవ్వరును (త్వావాన్) నీ వంటి (న దివ్యః) ఆకాశవర్తిగాని మరియు (న పార్థివః) భూలోకవర్తిగాని ఏ పదార్థముగాని నీకు సమానమైనది (న జాతః)

ఉత్పన్నముకాలేదు. (న జనిష్యతే) ఇకముందు భవిష్యత్తులో ఉత్పన్నముకాజాలవు. (మఘవన్) ఐశ్వర్యశాలివగు (ఇన్ద్ర) ఓ పరమేశ్వరా! (వాజినః) బలవంతులము మరియు పురుషార్థులమగు మేము (అశ్వాయన్తః) శ్రేష్ఠగుణములను కోరునట్టి మరియు (గవ్యన్తః) ఇంద్రియరూప గోవుల శ్రేష్ఠమగు జ్ఞానకర్మలవంటి క్షీరములను కోరువారముగనై (త్వా) నిన్ను (హవామహే) పిలుచుకొనుచున్నాము. ॥౨॥

ఈ మంత్రములో 'ఆయన ముఖమువంటి ఇతర వస్తువేదియునులేదని మరియు నేత్రములవంటివి యునులేవని ఇట్టి అర్థముగల సాహిత్యదర్పణము ౧౦-౨౦లో ఉదాహరించిన ఉక్తివంటి ఉపమాన లుప్తోపమాలంకారము గలదు. ॥౨॥

**భావార్థము :-** అలౌకిక మరియు అద్వితీయుడగు పరమాత్మయొక్క ఉపాసనచేసి శక్తిశాలురము మరియు పురుషార్థపరులమై మనము ఇహపరలోక అభీష్టములను సాధించుకొనగలుగుదుము. ॥౨॥

681. O God, There is no one to be compared with Thee either in heaven orin earth, none who existed in time past, and none who shall exist in times to come, Therefore we who anxiously desire to have strength and knowlege, healthy senses of action and perception, being mighty, call on Thee. II2II

**౬౮౨. ఋషిః-వామదేవః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౬౯ క్రమాఙ్కే**

**పరమేశ్వరపక్షే రాజపక్షే చ వ్యాఖ్యాతా.**

**అత్ర జీవాత్మనో మహిమానమాహ.**

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౬౮౨. కయా నశ్చిత్ర ఆ భువదూతీ సదా వృధః సఖా ।

౨ ౩ ౧ ౨ ౩ ౨
కయా శచిష్ఠయా వృతా ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర
**ప. వి:-** కయా । నః । చిత్రః । ఆ । భువత్ । ఊతీ । సదావృధః । సదా-వృధః । సఖా ।
౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
స-ఖా। కయా। శచిష్ఠయా । వృతా॥ ౧ ॥

**పదార్థః-** ఏష **చిత్రః** అద్భుతబలః ఇన్ద్రః శరీరాధ్యక్షో జీవాత్మా **కయా** అపూర్వయా **ఊతీ** ఊత్యా రక్షయా, **కయా** అద్వితీయయా **శచిష్ఠయా** అతిశయేన శచీమత్యా ప్రజ్ఞావత్యా క్రియావత్యా

వా. [శచీ ఇతి కర్మనామ ప్రజ్ఞానామ చ. అతిశాయనే ఇష్ఠని 'విన్మతోర్లుక్. అ.. ౫ ।3 ।౬౫' ఇతి మతుపో లుక్.] **వృతా** వృత్త్యా చ **నః** అస్మాకమ్ **సదావృధః** సదైవ వృద్ధికరః **సఖా** సువృత్ **భువత్** భవతి ॥౧॥

**భావార్థః-** యస్యాత్మనో బలేన సర్వే సర్వామైహలౌకికీం పారలౌకికీం చోన్నతిం కర్తుం క్షమన్తే స ఖలు నూనం సర్వైః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యశ్చ ॥౧॥

౬౮౨. ఈ ఋచయొక్క పూర్వార్చికలో ౧౬౯ క్రమాంకముపై పరమేశ్వరుడు మరియు రాజుపక్షములో వ్యాఖానించబడినది. ఇచ్చట జీవాత్మయొక్క మహిమ వర్ణించబడును.

**పదార్థము :-** (చిత్రః) ఈ అద్భుత శరీరముగల శరీరముయొక్క అధ్యక్షుడగు ఇంద్ర ఆత్మ (కదా) ఎట్టి అపూర్వ (ఊతీ) రక్షణద్వారా మరియు (కయా) ఎట్టి అద్వితీయ (శచిష్ఠయా) అత్యధిక బుద్ధిపూర్ణమగు మరియు క్రియా కౌశల్య పూర్ణమగు (వృతా) వృత్తిద్వారా (నః) మమ్ము (సదావృధః) నిరంతరము వృద్ధిపరచు (సఖా) మిత్రుడై (భువత్) యుండును.॥౧॥

**భావార్థము :-** ఏ యాత్మయొక్క బలముచే మనుష్యులెల్లరును సమస్త అలౌకిక మరియు పారలౌకిక ఉన్నతిని సాధించుకొనుటయందు సమర్థులగుదురో అట్టి ఆత్మయొక్క మహిమను ఎల్లరును శ్రవణము మననము నిధిధ్యాసనముల ద్వార తెలిసికొనుట ఆవశ్యకమైయుండును.॥౧॥

682. With what protection will the Lord come to us, wonderful Friend who always promotes our welfare?

With what mighty conduct full of excellent wisdom? As "Ka means happiness also, the answer is also there, bringing about happiness and with conduct which promotes happiness of others. ll1ll

**౬౮౩. ఋషిః-వామదేవః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**పూర్వమన్త్రే జీవాత్మనో బలం స్తుత్వాఽథ పరమాత్మ నో మహిమానమాహ.**

౧౨ ౩౧ ౨ర౩ ౧ ౨ ౩౧౨
౬౮౩. కస్త్వా సత్యో మదానాం మంహిష్ఠో మత్సదన్ధసః ।

౩ ౧ ౨౩౨ ౩ ౧౨
దృఢా చిదారుజే వసు ॥౨॥

౨ ౩ ౨ ౧౨ర ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩
**ప.విః-** కః । త్వా । సత్యః । మదానామ్ । మంహిష్ఠః । మత్సత్ । అన్ధసః । దృఢా । చిత్ ।
౧౨ ౩ ౧౨ర ౧౨ర
ఆరుజే । ఆ - రుజే । వసు ॥౨॥

**పదార్థః**- హే మదీయ ఆత్మన్! **కః** కమనీయః సర్వాతిక్రాన్తః, సుఖస్వరూపశ్చ. [కః కమనో వ క్రమణో వా సుఖో వా. నిరు.. ౧౦ ।౨౨.] **సత్యః** సత్యమయః, **మదానామ్** ఆనన్దానామ్ **మంహిష్ఠః** అతిశయేన దాతా ఇన్ద్రః పరమేశ్వరః. [మంహతిః దానకర్మా. నిఘం..3 ।౨౦. అతిశయేన మంహితా మంహిష్ఠః. తురిష్ఠేమేయస్సు. అ.. ౬ ।౪ ।౧౫౪ ఇతి తృచో లోపః.] **త్వా** త్వామ్ **అన్ధసః** అన్నరసాత్ **మత్సత్** ఆనన్దయేత్. [మదీ హర్షే ధాతోర్లేటి రూపమ్.] అపి చ సః **దృఢా చిత్** దృఢాని అపి విఘ్నబాధాదీని **ఆరుజే** ఆ సమన్తాత్ భఙ్క్తుమ్ **వసు** శక్తిరూపమ్ ఐశ్వర్యం ప్రయచ్ఛేదితి శేషః ॥౨॥

**భావార్థః- జీవాత్మా పరమాత్మనా ప్రదత్తేనైవ బలేనాన్నేన చ బలవానానన్దవాంశ్చ జాయతే ॥౨॥**

౬౮౩. పూర్వమంత్రములో జీవాత్మబలమును తెలిసికొని ఈ మంత్రములో పరమాత్మ మహిమను వర్ణించుచున్నాము.

**పదార్థము :**- ఓ నా అంతరాత్మా! (కః) సుందరము, మహాగొప్ప మరియు సుఖస్వరూపము (సత్యః) సత్యమయము (మదానామ్) ఆనందముల (మంహిష్ఠః) మహాగొప్పదాతయగు ఇంద్రపరమేశ్వరుడు (త్వా) నిన్ను (అన్ధసః) ఆనందరసముచే (మత్సత్) ఆనందపరచుగాక! మరియు ఆయన (దృఢాచిత్) కఠినాతి కఠినములగు విఘ్నబాధలు మున్నగువానిని (ఆరుజే) ఛిన్నాభిన్న మొనర్చుటకై (వసు) శక్తిరూప ఐశ్వర్యములను ప్రదానమొనర్చుగాక! ॥౨॥

**భావార్థము :**-జీవాత్మ మరియు పరమాత్మలద్వార ఇచ్చినట్టి బలము మరియు ఆనందములతోనే మనుష్యులు శక్తిశాలురు మరియు ఆనందితులు కాగలుగుదురు. ॥౨॥

683. O man ! God the Most advanced in happiness, the Embodiment of joy grants thee happiness through food; and gives the soul. the eradication of misery and durable wealth (material as well as spiritual). ll2ll

**౬౮౪. ఋషిః-వామదేవః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పరమాత్మానం ప్రార్థయతే.**

3 ౨ఉ 3 ౧౨ 3౧ ౨ 3 ౨
౬౮౪. అభీ షు ణః సఖీనామవితా జరితౄణామ్ ।

3౧ ౨ 3 ౧ ౨
శతం భవాస్యూతయే ॥ 3 ॥

**ప. వి:-** అభి । సు । నః । సఖీనామ్ । స-ఖీనామ్ । అవితా । జరితౄణామ్ । శతమ్ । భవాసి । ఊతయే ॥ 3 ॥

౭౩౨. ఈ మంత్రములో మరల తమ అంతరాత్మను ఉద్బోధించబడినది.

**పదార్థము :**- ఓ నా అంతరాత్మా! (మా మూరాః) నీవు మూఢుడవు, అవివేకివి కావు (అవిష్యవః) హింసయొనర్చు కోరికతో లోకులు మరియు (మా ఉపహస్వానః) ఎగతాళియొనర్చువారు (త్వా) నిన్ను (ఆ దభన్) హింసింపలేరు. మరియు (మా కీమ్) నీవు (బ్రహ్మద్విషమ్) బ్రహ్మద్వేషుల (వనః) స్నేహముగాని చేయకుము.॥౨॥

**భావార్థము :**- మనుష్యుల అంతరాత్మ ఒకవేళ జాగరూకతతో నుండినచో దాని నేవిధమగు బాహ్య, లేక ఆంతరిక శత్రువులు పరాజయమొనర్చజాలరు.॥౨॥

732. O soul ! Let not the selfish fools or those who mook, degrade or injure thee. Do not keep company with those persons who are haters of knowledge and wise men. II2II

**౭౩౩. ఋషిః- త్రిశోకః కాణ్వః । దేవతా- ఇన్ద్రః । ఛన్దః- గాయత్రీ । స్వరః- షడ్జః.**

**అథ పునరప్యన్తరాత్మానముద్బోధయతి.**

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౩ ౧ ౨
౭౩౩. ఇహ త్వా గో పరీణసం మహే మన్దన్తు రాధసే ।

౧ ౨ ౩ ౧ ౨ర
సరో గౌరో యథా పిబ ॥ ౩ ॥

౩ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౩ ౧౨ర ౧౨ర
**ప. వి:**-ఇహ । త్వా । గోపరీణసమ్ । గో-పరీణసమ్ । మహే । మన్దన్తు । రాధసే । సరః ।
౩ ౨ ౧౨ర ౩
గౌరః । యథా । పిబ ॥ ౩ ॥

**పదార్థః**- హే మదీయ అన్తరాత్మన్! **ఇహ** అస్మిన్ దేహే **గోపరీణసమ్** గావః మనోబుద్ధి ప్రాణేన్ద్రియాదిరూపాః పరీణసా బహ్వ్యో యస్య తాదృశమ్. [పరీణసా ఇతి బహునామ. నిఘ. ౦౩

౧.] **త్వా** త్వామ్, అస్మదీయా ఉద్‌బోధనవాచః **మహే రాధసే** మహతే ఐశ్వర్యాయ, మహదైశ్వర్యం ప్రాప్తుమిత్యర్థః **మన్దన్తు** ఉత్సాహయన్తు. [మది స్తుతిమోదమదస్వప్న కాన్తిగతిషు భ్వాదిః, పరస్మైపదం ఛాన్దసమ్.) **గౌరః** గౌరమృగః, పిపాసాక్రాన్తో **యథా** యద్వత్ ఉత్కణ్ఠయా **సరః** ఉదకం పిబతి, తథైవ త్వమ్ **సరః** వేదవాగ్‌రసం జ్ఞానరసం కర్మరసం బ్రహ్మానన్దరసం చ **పిబ** ఆస్వాదయ. [సరః ఇతి వాక్ నామ ఉదకనామ చ. నిఘం ...౧।౧౧, ౧।౧౨.] ॥ 3 ॥

**అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ॥ 3 ॥**

**భావార్థః- మనుష్యైరాత్మానముద్‌బోధ్య స్వమహత్వాకాంక్షానురూపం సర్వా లౌకిక్యో దివ్యాశ్చ సమ్పదః ప్రాప్తుం శక్యన్తే ॥ 3 ॥**

౭33. ఈ మంత్రమునందును మరల అంతరాత్మను ఉద్బోధనమొనర్చబడినది.

**పదార్థము :-** ఓ నా అంతరాత్మా! (ఇహ) ఈ శరీరములో (గోపరీణసమ్) మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగు అనేక గోవులు ఎవరివద్దగలవో, అట్టి (త్వా) నిన్ను మా ఉద్బోధన వాణులు (మహే రాధసే) మహదైశ్వర్యములకొరకు (మన్దన్తు) ఉత్సాహపరచవలెను. (గౌరః) గౌరమృగము అనగా హరిణము దప్పికతో కలతజెంది (యథా) ఎటుల వ్యాకులతతో (సరః) జలమును త్రాగునో, అటులనే నీవు (సరః) వేదవాణుల జ్ఞానరసము, కర్మరసము మరియు బ్రహ్మానందరసమును (పిబ) త్రాగుము. ॥3॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలఙ్కారము గలదు. ॥3॥

**భావార్థము :-** మనుష్యులు తమ అంతరాత్మలను ఉద్బోధనమొనర్చి తమ మహత్వాకాంక్షననుసరించి సకల లౌకిక మరియు దివ్యసంపదలను ప్రాప్తించుకొనగలుగుదురు. ॥3॥

733. An acharya (Preceptor) addressing his pupil says :-

O my disciple! Let my other pupils cheer thee well as thou art full of noble speech and hast come here for the acquisition of the great wealth of wisdom. Drink its juice as the deer drinks the water of the lake. II3II

**౭3౪. ఋషిః-మేధాతిథిప్రియమేధౌ । దేవతా ఇన్ద్రః ।**

**ఛన్దః - గాయత్రీ । స్వరః-షడ్జః.**

**తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౨౪ క్రమాఙ్కే**

**పరమాత్మ విషయేఽతిథివిషయే చ వ్యాఖ్యాతా.**

**అత్ర గురవః శిష్యం బ్రహ్మజ్ఞానరసం పాయయన్తి.**

౩౧ ౨ ౩ ౨ఉ ౩ ౨౩ ౧ ౨ ౩ ౧౨
౭౩౪. ఇదం వసో సుత మన్ధః పిబా సుపూర్ణముదరమ్ ।

౧౨ ౩౧ ౨
అనాభయిన్రరిమా తే ॥౧॥

౩ ౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౧౨
**ప.వి:–** ఇదమ్ । వసో । సుతమ్ । అన్ధః । పిబ । సుపూర్ణమ్ । సు–పూర్ణమ్ । ఉదరమ్ ।
౩ ౧౨ర ౧౨ర ౩ ౨ ౩
ఉ–దరమ్ । అనాభయిన్ । అన్–అభయిన్ । రరిమ । తే ॥౧॥

**పదార్థః-** హే **వసో** గురుకులే కృతనివాస వ్రతపాలక బ్రహ్మచారిన్! **ఇదమ్ అన్ధః** ఏతద్ బ్రహ్మవిజ్ఞానమ్ తుభ్యమ్ **సుతమ్** అభిషుతమస్తి, త్వమ్ ఏతత్ **సుపూర్ణమ్ ఉదరమ్** కణ్ఠేహత్య **పిబ** ఆస్వాదయ. హే **అనాభయిన్** నిర్భయ శిష్య! వయమ్ **తే** తుభ్యమ్, ఏతద్ విజ్ఞానమ్ **రరిమ** ప్రయచ్ఛామః ॥౧॥

**భావార్థః-** కృతబ్రహ్మసాక్షాత్కారైర్గురుభిశ్ఛాత్రా బ్రహ్మజ్ఞానదానేనానుగ్రాహ్యాః ॥౧॥

౭౩౪. పూర్వార్చికయందలి ౧౨౪వ మంత్రముపై, పరమాత్మ మరియు అతిథివిషయములో వ్యాఖ్యానించబడినది. ఇపుడీ మంత్రములో బ్రహ్మానందరసపాన మొనర్చబడుచున్నది.

**పదార్థము :-** (వసో) గురుకుల నివాసివి, వ్రతపాలకుడవునగు ఓ బ్రహ్మచారీ! (ఇదమ్ అన్ధః) ఈ బ్రహ్మవిజ్ఞానము నీకొరకు (సుతమ్) అభిషుతమైయున్నది. నీవు దీనిని (సుపూర్ణమ్ ఉదరమ్) పొట్టనిండ (పిబ) త్రాగుము (అనాభయిన్) ఓ నిర్భయ శిష్యా! మేము (తే) నీకొరకు ఈ విజ్ఞానమును (రరిమ) ఇచ్చుచున్నాము. ॥౧॥

**భావార్థము :-** బ్రహ్మసాక్షాత్కారమొనర్చుకొనిన గురుజనము తమ శిష్యులకు బ్రహ్మజ్ఞానము నిచ్చి అనుగ్రహించుట ఉచితముగ నుండును. ॥౧॥

734. O spirit residing in body! Drink well to thy satisfaction the divine juice of devotion, combined with wisdom, O fearless one! We offer it to thee. II1II

**౭౩౫. ఋషిః-మేధాతిథిప్రియమేధౌ। దేవతా-ఇన్ద్రః ।**

**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ కీదృశః స బ్రహ్మవిజ్ఞానరస ఇత్యాహ.**

౧ ౨౩ ౨ ౩ ౨ఉ ౩ ౨౩ ౨ ౩ ౧౨
**౭౩౫.** నృభిర్ధౌతః సుతో అశ్నైరవ్యా వారైః పరిపూతః ।
౨౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
అశ్వో న నిక్తో నదీషు ॥ ౨ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩
**ప. విః–** నృభిః । ధౌతః । సుతః । అశ్నైః । అవ్యాః । వారైః । పరిపూతః । పరి –పూతః ।
౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
అశ్వః । న । నిక్తః । నదీషు ॥ ౨ ॥

**పదార్థః**- హే శిష్య! మయా తుభ్యమ్ దీయమానః ఏష బ్రహ్మవిజ్ఞానరసః **నృభిః** ఉన్నాయకైః సద్విచారైః **ధౌతః** ప్రక్షాలితః అస్తి, **అశ్నైః** అశ్మభిరివ కఠోరైః వ్రతాచరణైః **సుతః** అభిషుతః అస్తి, **అవ్యాః** రక్షికాయాః బుద్ధేః **వారైః** దోషనివారయితృభిః తర్కైః **పరిపూతః** పవిత్రీకృతః అస్తి, కించ, **నదీషు** సరిత్ప్రవాహేషు **నిక్తః** స్నానేన శోధితః **అశ్వః న** తురగః ఇవ **నదీషు** వేదవాగ్ధారాసు **నిక్తః** శోధితః విద్యతే ॥ ౨ ॥

అత్ర శ్లిష్టోపమాలంకారః. కించ శ్లేషేణ సోమౌషధిపక్షే ఉప్యర్థో యోజనీయః. తేన బ్రహ్మవిజ్ఞానం సోమరస ఇవేత్యుపమానోపమేయభావో ద్యోత్యతే ॥ ౨ ॥

**భావార్థః- యథా ఋత్విజః సోమలతాం పవిత్రేణ జలేన ప్రక్షాల్య పాషాణైః కుట్టయిత్వా రసం నిశ్చోత్య దశాపవిత్రేణ పరిపూయ శుద్ధం సోమరసమ్ అగ్నౌ జుహ్వతి తథైవ గురవో బ్రహ్మవిద్యాలతాం సద్ విచారైః ప్రక్షాల్య, కఠోరవ్రతాచరణైః సంకుట్య, బుద్ధేస్తర్కైః పరిపూయ, వేదవాగ్ధారాసు పవిత్రీకృత్య శిష్యస్యాత్మాగ్నౌ జుహ్వతి ॥౨॥**

౭౩౫. ఈ మంత్రములో ఆ బ్రహ్మవిజ్ఞానరసమెటుల నుండునను విషయముండును.

**పదార్థము :**- ఓ శిష్యులారా! మా ద్వారా ఏ బ్రహ్మజ్ఞానరసము నీయబడుచున్నదో, అది (నృభిః) ఉన్నతపరచు ఆలోచనాపరులద్వారా (ధౌతః) ఉతకబడినది. (అశ్నైః) పాషాణములవంటి కఠోర వ్రతాచరణలద్వార (సుతః) శుద్ధపరచబడినది (అవ్యాః) రక్షణయొనర్చునట్టి బుద్ధియొక్క (వారైః) దోషనివారక తర్కములద్వార (పరిపూతః) పవిత్రపరచబడినది. మరియు (నదీషు) నదులలో (నిక్తః) స్నానమాడించి శుద్ధపరచబడినది. (అశ్వః న) అశ్వమువంటి (నదీషు) వేదవాణులధారలలో (నిక్తః) పవిత్ర పరచబడినది. ॥౨॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు. ఇచ్చట శ్లేషముచే సోమఓషధిపక్షమునందును అర్థయోజన నొనర్చవలసియుండును. దీనిచే 'బ్రహ్మవిజ్ఞానము సోమరసమువంటి దైనదను ఉపమానోపమేయ భావము ద్యోతకము కాగలదు. ॥౨॥

**భావార్థము :**- ఋత్విజులెటుల సోమలతను పవిత్రజలముచే శుభ్రపరచి కల్వములో మర్దించి, రసమును పిండి దశాపవిత్ర మను జల్లెడద్వారా జల్లించుకొని శుద్ధపరచబడిన సోమరసమును అగ్నియందు హోమ మొనర్చెదరో, అటులనే గురవులు బ్రహ్మవిద్యారూపసోమరసమును సదాలోచనల ద్వారా శుభ్రమొనర్చి కఠోర వ్రతాచరణలచే మర్దించుకొని బుద్ధియొక్క తర్కములచే వడబోసి వేదవాణుల ధారలలో పవిత్రపరచి శిష్యుల ఆత్మాగ్నిలో హోమమొనర్చెదరు.॥౨॥

735. Purified and made cultured by wise men. taught or trained by scholars well - versed in various sciences and made absolutely spotless by preceptors, a pupil becomes clean as a horse bathed in rivers. II2II

**౭౩౬. ఋషిః-మేధాతిథిప్రియమేధౌ। దేవతా-ఇన్ద్రః ।**

**ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పునస్తమేవ విషయమాహ.**

౭౩౬. తంతే యవం యథాగోభిః స్వాదుమకర్మ శ్రీణన్తః ।
ఇన్ద్ర త్వాస్మిన్త్సధమాదే ॥ 3 ॥

**ప. విః**- తమ్ । తే । యవమ్ । యథా । గోభిః । స్వాదుమ్ । అకర్మ । శ్రీణన్తః । ఇన్ద్ర । త్వా । అస్మిన్ । సధమాదే । సధ-మాదే ॥ 3 ॥

**పదార్థః**- హే శిష్య! **తమ్** బ్రహ్మవిజ్ఞానరూపం సోమరసం **గోభిః** మధురాభిః వాగ్భిః **శ్రీణన్తః** పరిపచన్తః వయమ్. [శ్రీఞ్ పాకే, క్ర్యాదిః.] **స్వాదుమ్** మధురమ్ **అకర్మ** అకార్ష్మ. కథమివ? **యథా** యేన ప్రకారేణ **యవమ్** యవరసమ్ **గోభిః** గవ్యైః క్షీరైః స్వాదుం కుర్మః తద్వత్. హే **ఇన్ద్ర** ప్రియ శిష్య! **అస్మిన్** ఏతస్మిన్ సధమాదే సహ మాద్యన్తి బ్రహ్మజ్ఞానదానేన శిష్యా అత్ర ఇతి సధమాదః విద్యాయజ్ఞః తత్ర **త్వా** త్వామ్ బ్రహ్మజ్ఞానరసం పాతుమ్ ఆహ్వయామ ఇతి శేషః ॥ 3 ॥

**అత్ర శ్లిష్టోపమాలఙ్కారః ॥ 3 ॥**

**భావార్థః**- గురుభిః శిష్యేభ్యో లౌకికం జ్ఞానం బ్రహ్మజ్ఞానం చ నీరసరూపేణ న కిన్తు సరసరూపేణ ప్రదాతవ్యం, యేన తత్ర తేషాం రుచిర్భవేత్ ॥ 3 ॥

అస్మిన్ ఖణ్డే గురుశిష్యవిషయస్య, పరమేశ్వర జీవాత్మ విషయస్య బ్రహ్మజ్ఞానవిషయస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సహ సంగతిరస్తి.

**ఇతి ద్వితీయాధ్యాయే ద్వితీయః ఖణ్డః**

౭౩౬. ఈ మంత్రములో మరల అదేవిషయవర్ణన కలదు.

**పదార్థము :**- ఓ శిష్యా! (తమ్) అట్టి బ్రహ్మవిద్యారూపసోమరసమును (గోభిః) మధురవాణులచే (శ్రీణన్తః) పరిపక్వమొనర్చుచు మేము (స్వాదుమ్) రుచికరముగ (అకర్మ) చేసికొనినాము (యథా) ఎటుల (యవమ్) యవలరసమును (గోభిః) ఆవుపాలతో మధరమొనర్చుకొనెదరో (ఇన్ద్ర) ఓ ప్రియశిష్యులారా! (అస్మిన్) ఈ (సధమాదే) దీనియందు కలిసి బ్రహ్మజ్ఞానమును ఎటుల పానమొనర్చెదరో, అటులనే విద్యాయజ్ఞములో (త్వా) మిమ్ము మేము బ్రహ్మజ్ఞానరసమును త్రాగుటకొరకు పిలుచుచున్నాము. ॥3॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలఙ్కారము గలదు. ॥3॥

**భావార్థము :**- గురుజనము శిష్యులకు లౌకికజ్ఞానము మరియు బ్రహ్మజ్ఞానములను నీ రసరూపమున గాక సరసరూపములో ఉపదేశించవలెను. అందువల్ల వారికి దానియందు అభిరుచి గలుగుచుండును. ॥3॥

ఈ ఖండములో గురుశిష్యుల విషయము, పరమాత్మ, జీవాత్మల విషయము, బ్రహ్మజ్ఞాన విషయముల వర్ణన యుండుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముచే సంబంధము కలదు.

**రెండవ అధ్యాయములో రెండవ ఖణ్డముసమాప్తము.**

736. As cooks make some preparations delicious and sweet by mixing milk with barley, in the same way, the Sadhakas (practisers of yoga) mixing the juice of devotion with the essence got from the senses of perception, make them source of joy in Samadhi (contemplation). II3II



౭౩౭. ఋషిః- విశ్వామిత్రః । దేవతా- ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౬౫ క్రమాఙ్కే పరమాత్మ విషయే వ్యాఖ్యాతా. అత్ర స్వాత్మానం సమ్బోధయతి.

౩౧ ౨ర ౩ ౧ ౨
౭౩౭. ఇదం హ్యన్వోజసా సుతం రాధానాం పతే ।

౨౩ ౨ ౧ ౨
పిబా త్వా౩స్య గిర్వణః ॥ ౧ ॥

౩ ౨ ౧౨ర ౧౨ర ౩ ౨ ౩ ౧౨ర ౩ ౨
**ప. విః–** ఇదమ్ । హి । అను । ఓజసా । సుతమ్ । రాధానామ్ । పతే । పిబ । తు । అస్య ।
౩
గిర్వణః । గిః – వనః ॥ ౧ ॥

**పదార్థః-** హే **రాధానాం పతే** సదిచ్ఛామహత్వాకాంక్షాసత్ప్రయత్నసుఖజ్ఞానాదీనాం స్వామిన్ మదీయ అన్తరాత్మన్! **ఇదం హి** ఏష ఖలు బ్రహ్మానన్దరసః **ఓజసా** బలేన వేగేన చ **అను సుతమ్** ఆనుకూల్యేన అభిషుతః అస్తి. హే **గిర్వణః** గీర్భిః ప్రభుభక్తిపరాయణ ఆత్మన్! [ గీర్భిః వనతి సంభజతే యః స గిర్వణాః, తత్సమ్బుద్ధౌ .] త్వమ్ **అస్య** ఏతం బ్రహ్మానన్దరూపం సోమరసం **తు** శీఘ్రమ్ **పిబ** ఆస్వాదయ ॥ ౧ ॥

**భావార్థః-** యోగానుష్ఠానేన బ్రహ్మానన్దరసప్రవాహసన్తతిర్యదాఽఽత్మానం వ్యాప్నోతి తదా యోగీ కృతకృత్యో జాయతే ॥ ౧ ॥

౭౩౭. ఈ మంత్రముయొక్క వ్యాఖ్యానము పూర్వార్చికయందలి ౧౬౫వ మంత్రముపై పరమాత్మ విషయములో చేయబడినది. ఇచ్చట మన అంతరాత్మను సంబోధించబడుచున్నది.

**పదార్థము :-** ( రాధానాం పతే ) సదాకాంక్ష, మహత్వాకాంక్ష, సత్ప్రయత్నము సుఖము, జ్ఞానము మున్నగువాని స్వామివగు ఓ అంతరాత్మా! ( ఇదం హి ) ఈ బ్రహ్మానందరసము. ( ఓజసా ) బలము మరియు వేగముతో గూడ ( అను సుతమ్ ) అనుకూలరూపములో అభిషుతమొనర్చబడినది. ( గిర్వణః ) వాణులచే ఈశ్వరభక్తిలో సంలగ్నమొనర్చునట్టి ఓ ఆత్మా! నీవు ( అస్య ) ఈ బ్రహ్మానందరూప సోమరసమును ( తు ) శీఘ్రముగ ( పిబ ) పానమొనర్చుకొనుము. ॥౧॥

**భావార్థము :-** యోగానుష్ఠానమొనర్చుటచే బ్రహ్మానందరసధారలు ఆత్మను వ్యాప్తపరచికొనినప్పుడు యోగి కృతకృత్యుడైపోవును. ॥౧॥

737. O Lord of all wealth! This juice (of the nectar of devotion combined with knowledge ) hath been expressed for Thee with spiritual strength and sincerely. Accept it O Thou worthy of praise with our speech. II1II

౭౩౮. ఋషిః-విశ్వామిత్రః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పునరప్యాత్మానం సమ్బోధయతి.

౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర౩ ౧ ౨ర ౩క౨ర
౭౩౮. యస్తే అను స్వధామస త్సుతే ని యచ్ఛ త న్వమ్।
౧ ౨
స త్వా మమత్తు సోమ్య ॥ ౨ ॥

౨ ౩ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౩క౨
**ప. విః –** యః । తే । అను । స్వధామ్ । స్వ-ధామ్ । అసత్ । సుతే । ని । యచ్ఛ । తన్వమ్ ।
౩
సః । త్వా । మమత్తు । సోమ్య ॥ ౨ ॥

**పదార్థః**- హే మదీయ అన్తరాత్మన్! యః బ్రహ్మానన్దరసః **తే** తవ **స్వధామ్ అను** ఆనన్దభోగేచ్ఛానుకూలమ్ **అసత్** ఉత్పన్నోఽస్తి. [అస్తేర్లేటి రూపమ్. యద్ వృత్తనియోగాన్నిఘాతా భావః.] తస్మిన్ బ్రహ్మానన్దరూపే సోమరసే **సుతే** అనుభూతే సతి, త్వమ్ **తన్వమ్** స్వకీయం శరీరమ్ నియచ్ఛ యమనియమరజ్జుభిః సన్నియన్త్రయ చాలయ. హే **సోమ్య** సౌమ్య ఆత్మన్! **సః** బ్రహ్మానన్దరసః **త్వా** త్వామ్ **మమత్తు** హర్షయతు తరంగయతు చ ॥ ౨ ॥

**భావార్థః-ఉపాసనయా యదా బ్రహ్మానన్దరస ఆత్మానం ప్రాప్నోతి తదా శరీరస్య మనో బుద్ధిప్రాణేన్ద్రియాదీనాం చాపి సర్వే వ్యవహారాః సాత్త్వికా ఏవ జాయన్తే ॥ ౨ ॥**

౭౩౮. ఈ మంత్రములో మరల ఆత్మసంబోధనమే కలదు.

**పదార్థము :**- ఓ నాయొక్క అంతరాత్మా! (యః) ఏ బ్రహ్మానందరసముచే (తే) నీయొక్క (స్వధామ్ అను) ఆనందభోగేచ్ఛకు అనుకూలముగ (అసత్) ఉత్పన్నమైనదో, అట్టి బ్రహ్మానందరూప సోమరసము (సుతే) అనుభవమునకు వచ్చునప్పుడు నీవు (తన్వమ్) నీ శరీరమును (నియచ్ఛ) యమ నియమములను త్రాళ్ళచే నియంత్రించుచు నడుపుము. (సోమ్య) సౌమ్యమగు ఓ ఆత్మా! (సః) ఆ బ్రహ్మానందరసము (త్వా) నిన్ను (మమత్తు) హర్షితము మరియు తరంగితమొనర్చివేయగలదు. ॥౨॥

**భావార్థము :**- ఉపాసనచే బ్రహ్మానందరసము ఆత్మను చేరినప్పుడు శరీరముయొక్క మరియు మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగువాని వ్యవహారములన్నియును సాత్త్వికమైపోవును. ॥౨॥

738. O Soul ! Incline thy body to the Divine juice of devotion which suits thy divine nature well. O soul of peaceful nature, let it cheer thee. II2II

౭౩౯. ఋషిః-విశ్వామిత్రః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౭౩౯. ప్ర తే అశ్నోతు కుక్ష్యోః ప్రేన్ద్ర బ్రహ్మణా శిరః ।
ప్ర బాహూ శూర రాధసా ॥ 3 ॥

**ప.వి:-** ప్ర । తే । అశ్నోతు । కుక్ష్యోః । ప్ర । ఇన్ద్ర । బ్రహ్మణా । శిరః । ప్ర । బాహూఇతి । శూర । రాధసా ॥ 3 ॥

**పదార్థః-** హే **ఇన్ద్ర** మదీయ అన్తరాత్మన్! స బ్రహ్మానన్దరసః **తే** తవ **కుక్ష్యోః** ఉభయోః కుక్షిప్రదేశయోర్మధ్యే **ప్ర అశ్నోతు** ప్రకర్షేణ వ్యాప్నోతు, **బ్రహ్మణా**, బ్రహ్మజ్ఞానేన సహ **శిరః** మూర్ధానమ్ **ప్ర** ప్రకర్షేణ వ్యాప్నోతు. హే **శూర** వీర మదీయ అన్తరాత్మన్! **రాధసా** సంసిద్ధ్యా సాఫల్యేన వా సహ **బాహూ** భుజౌ **ప్ర** ప్రకర్షేణ వ్యాప్నోతు ॥ 3 ॥

**భావార్థః- బ్రహ్మజ్ఞానం బ్రహ్మానన్దశ్చ యదా జీవాత్మానం వ్యాప్నోతి తదా తత్ప్రభావః దేహస్థేషు సర్వేష్వంగేషు సంజాయతే. మనసి సత్సంకల్పాః, శిరసి జ్ఞానేన్ద్రియాణాం బుద్ధేశ్చ వ్యాపారాః బాహ్వోశ్చ సత్కర్మాణి సుతరాం తరంగాయన్తే ॥ 3 ॥**

౭౩౯. ఈ మంత్రములో మరల ఆ విషయమే వర్ణించబడినది.

**పదార్థము :-** (ఇన్ద్ర) ఓ నాయొక్క అంతరాత్మా! ఆ బ్రహ్మానందరసము (తే) నీ (కుక్ష్యోః) రెండు గర్భాశయాలలో (ప్ర అశ్నోతు) చక్కగా వ్యాప్తమగుగాక (బ్రహ్మణా) బ్రహ్మజ్ఞానముతోగూడ (శిరః) శిరమునందు (ప్ర) ఉత్తమముగా వ్యాపకముగుగాక (శూర) శూరవీరత్వముగల ఓ నా అంతరాత్మా! (రాధసా) సిద్ధి మరియు సఫలతతోబాటు (బాహూ) రెండు భుజములలో (ప్ర) ఉత్తమముగా వ్యాప్తమగుగాక! ॥3॥

**భావార్థము :-** బ్రహ్మజ్ఞానము మరియు బ్రహ్మానందము జీవాత్మయందు వ్యాప్తమగునప్పుడు దాని ప్రభావము శరీరమందలి సర్వాంగములపై పడగలదు. మనస్సులో శ్రేష్ఠసంకల్పములు, శిరస్సులో జ్ఞానేంద్రియములలో బుద్ధివ్యాపారము మరియు భుజములందు సత్కార్మలు ఉత్తమరీతిలో తరంగితమగుచుండును. ॥3॥

739. O soul! Let this juice of bliss enter both thy flanks (of knowledge and action) and let it enterthy head with the Vedic Wisdom and with bounty O hero both thy arms. II3II

౭౪౦. ఋషిః-మధుచ్ఛన్దాః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౬౪ క్రమాఙ్కే

పరమాత్మపక్షే రాష్ట్రపక్షే చ వ్యాఖ్యాతా.

అత్ర ఆత్మోద్బోధన మాహ.

౭౪౦. ఆ త్వేతా ని షీదతేన్ద్రమభి ప్ర గాయత ।
సఖాయః స్తోమవాహసః ॥ ౧ ॥

**ప.విః-** ఆ । తు । ఆ । ఇత । ని । సీదత । ఇన్ద్రమ్ । అభి । ప్ర । గాయత । సఖాయః । స-ఖాయః । స్తోమవాహసః । స్తోమ-వాహసః ॥ ౧ ॥

**పదార్థః-** హే **స్తోమవాహసః** స్తోమాన్ గీతాని వాహయన్తి గాయన్తీతి తాదృశాః **సఖాయః** సుహృదః! యూయమ్ **తు** క్షిప్రమ్ **ఆ ఇత** ఆగచ్ఛత, **ని షీదత** ఉపవిశత, **ఇన్ద్రమ్ అభి** స్వస్వాన్తరాత్మానమభిలక్ష్య **ప్ర గాయత** ప్రకృష్టతయా ఉద్బోధనగీతాని ఉచ్చారయత ॥ ౧ ॥

**భావార్థః- పరస్పరమేకీభూయాఽఽత్మోద్బోధనేన సా శక్తిర్జాగర్తి యయా మార్గస్య సర్వా అపి బాధా నిరాకర్తుం శక్యన్తే ॥ ౧ ॥**

౭౪౦. ఈ మొదటియది పూర్వార్చిక ౧౬౪వ మంత్రముపై పరమాత్మవిషయములో వ్యాఖ్యానించబడినది. ఇపుడు దీనిపై ఆత్మోద్బోధన విషయమున్ను కలదు.

**పదార్థము :-**(స్తోమవాహసః) గీతములను గానమొనర్చువారైన (సఖాయః) ఓ మిత్రులారా! మీరు (తు) శీఘ్రముగా (ఆ ఇత) విచ్చేయుడు (నిషీదత) కూర్చుండుడు (ఇన్ద్రమ్ అభి) మీ అంతరాత్మలను లక్ష్యమునందుంచుకొని (ప్ర గాయత) ఉత్తమముగా ఉద్బోధనయగు గీతములను పాడుడు. ॥౧॥

**భావార్థము :-**పరస్పరము కలిసి ఆత్మను ఉద్బోధ మొనర్చుటచే ఆ శక్తి జాగృతినొందును. దానివల్ల మార్గమునందలి బాధలన్నియును తొలగించుకొనబడగలవు. ॥౧॥

740. O come ye hither soon, sit ye down. To God sing ye forth your song O companions, bringing the hymns of praise. ||1||

౭౪౧. ఋషిః- మధుచ్ఛన్దాః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

ఆత్మోద్బోధనానన్తరమథ పరమాత్మ విషయమాహ.

౩ ౧౨ ౩ ౧ ౨ర౩ ౧ ౨ర
౭౪౧. పురూతమం పురూణా మీశా నం వార్యాణామ్ ।

౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౨
ఇన్ద్రం సోమేసచా సుతే ॥ ౨ ॥

౩ ౧౨ ౩ ౨ ౧ ౨ర ౧౨ర ౧ ౨ర ౧ ౨ర
**ప. వి:-** పురూతమమ్ । పురూణామ్ । ఈశానమ్ । వార్యాణామ్ । ఇన్ద్రమ్ । సోమే ।
౧౨ర ౩ ౨
సచా । సుతే ॥ ౨ ॥

**పదార్థః**- హే సఖాయః! **పురూణామ్** పూర్ణానాం పాలకానాం వా **పురూతమమ్** పూర్ణతమం పాలకతమం వా. [పృ పాలనపూరణయోః ఇత్యస్మాత్ 'పృభిదివ్య ధిగృధిధృషిహృషిభ్యః.' ఉ. ౧ ।౨౩ ఇత్యనేన కుః ప్రత్యయః.] **వార్యాణామ్** వరణీయానాం గుణానామ్ **ఈశానమ్** అధీశ్వరమ్ **ఇన్ద్రమ్** పరమాత్మానం ప్రతి **సుతే** శ్రద్ధారసే అభిషుతే సతి **సచా** సమ్మిల్య, 'ప్ర గాయత' ఇతి పూర్వ మన్త్రాదాకృష్యతే, స్తుతిగీతాని గాయత ॥ ౨ ॥

**భావార్థః-యః స్వయం పూర్ణోఽన్యేషాం చ పూరకో నిఖిలగుణగణవిభూషితః పరమేశ్వరోఽస్తి స సర్వైః సమ్మిల్య శ్రద్ధయా సముపాస్యః ॥ ౨ ॥**

౭౪౧. ఆత్మనుద్బోధించిన పిదప ఇపుడు పరమాత్మవిషయములో చెప్పబడుచున్నది.

**పదార్థము :-** ఓ మిత్రులారా! (పురూణామ్) పరిపూర్ణులు మరియు పాలనకర్తలలో (పురూతమమ్) సంపూర్ణము మరియు సర్వాధికపాలక (వార్యాణామ్) వరించదగిన గుణముల (ఈశానమ్) అధినాయకుడగు (ఇన్ద్రమ్) పరమాత్మయెడ (సుతే) శ్రద్ధారసము సిద్ధమైన తరువాత (సచా) ఎల్లరును కలిసి (ప్ర గాయత) స్తుతిగీతములను గానమొనర్చుడు. ఇచ్చట 'ప్రగాయత' అను శబ్దము పూర్వమంత్రమునుండి వచ్చినది. ॥౨॥

**భావార్థము :-** స్వయముగ పరిపూర్ణుడైయుండి ఇతరులను పూర్ణపరచునట్టి, సమస్త గుణములచే విభూషితుడగు ఏ పరమేశ్వరుడుగలడో ఆయనను ఎల్లరును కలిసి శ్రద్ధతో ఉపాసనయొనర్చవలెను. ॥౨॥

741. During the performance of the Yajna (non-violent sacrifice) with devotion and knowledge, do ye, O men; unitedly praise the Lord, the Slayer of hosts of foes and the Possessor of much valuable Wealth and Wisdom. II2II

౭౪౨. ఋషిః-మధుచ్ఛన్దాః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

**అథ పునరపి తమేవవిషయమాహ.**

౧౨ 3 ౨ 3 ౧ ౨3౨ 3 ౧ ౨ర
౭౪౨. సఘా నో యోగ ఆ భువత్స రాయే స పురన్ధ్యా ।

౨3 ౧ ౨3౧ ౨ర
గమద్వాజేభిరా స నః ॥ 3 ॥

౨ 3 ౧ ౨ర 3 ౨ 3 ౨ ౧౨ర ౧౨ర 3
**ప. వి:–** స । ఘ । నః । యోగే । ఆ । భువత్ । సః । రాయే । సః । పురన్ధ్యా పుర –ధ్యా ।
౧౨ర ౧౨ర 3
గమత్ । వాజేభిః । ఆ । సః । నః ॥ 3 ॥

**పదార్థః-** **సః** అసౌ ప్రసిద్ధః ఇన్ద్రః పరమాత్మా, **నః** అస్మాకమ్ **యోగే** అష్టాంగయోగసాధనే **ఆ భువత్** సహాయకో భవతు. **సః** అసౌ **రాయే** అణిమలఘిమమహిమాద్యైశ్వర్యప్రాప్తయే, అస్మాకం సహాయకో భవతు. **సః** అసౌ **పురన్ధ్యా** పాలనకర్త్ర్యా బుద్ధ్యా అస్మాన్ సంయునక్తు ఇతి శేషః. **సః** అసౌ **వాజేభిః** అధ్యాత్మబలైః సహ **నః** అస్మాన్ **ఆ గమత్** ఆగచ్ఛతు ॥ 3 ॥

**భావార్థః- యోగసిద్ధిమార్గే యే విఘ్నాః సముపతిష్ఠన్తే తే పరమాత్మసాహాయ్యేన నిరాకర్తుం శక్యన్తే ॥ 3 ॥**

౭౪౨. దీనియందును అదే విషయముకలదు.

**పదార్థము :-** (సః) ఆ ప్రసిద్ధుడగు ఇన్ద్ర పరమాత్మ (నః) మాయొక్క (యోగే) అష్టాంగయోగ సిద్ధియందు (ఆ భువత్) సహకరించవలెను. (సః) ఆయన (రాయే) అణిమా, లఘిమా, మహిమా మొదలగు ఐశ్వర్యముల గురించి మా సహాయకులగుదురు గాక! (సః) ఆయన (పురన్ధ్యా) పాలనమొనర్చు బుద్ధిచే మమ్ము సంయుక్తపరచవలెను. (సః) ఆయన (వాజేభిః) ఆధ్యాత్మబలముతో (నః) మావద్దికి (ఆగమత్) రావలెను (సః) ఆయన (రాయే) అణిమ, లఘిమ, మహిమ మున్నగు ఐశ్వర్యముల ప్రాప్తికొరకు మాకు సహాయకుడై యుండవలెను. ॥3॥

**భావార్థము :-** యోగసిద్ధి మార్గములో కలుగునట్టి విఘ్నములను పరమాత్మయొక్క సహాయముతో దూరమొనర్చుకొనవచ్చును. ॥3॥

742. May God be present with us in the practice of Yoga (Communion with Him) in wealth (secular as well as spiritual) and in the bestowal of an enlarged understanding. May He without fail come to us with knowledge and Power. II3II

౭౪౩. ఋషిః-శునః శేపః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్ర ప్రథమాఋక్ పూర్వార్చికే ౧౬౩ క్రమాఙ్కే యోగపక్షే సేనాధ్యక్ష పక్షే చ వ్యాఖ్యాతా. అత్ర పరమేశ్వర ఆ చార్యో విద్యుదగ్నిశ్చాహూయతే.

౧ ౨ ౩౧౨౩ ౧ ౨
౭౪౩. యోగే యోగే తవస్తరం వాజేవాజే హవామహే ।

౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సఖాయ ఇన్ద్రమూతయే ॥ ౧ ॥

౧ ౨ర ౧ ౨ర ౩ ౧౨ ౧౨ర ౧౨ర ౩
**ప. వి:-** యోగే యోగే । యోగే - యోగే । తవస్తరమ్ । వాజే వాజే । వాజే - వాజే ।
౧౨ర ౩ ౧౨ర ౩ ౧ ౨
హవామహే । సఖాయ ః। స-ఖాయః । ఇన్ద్రమ్ । ఊతయే ॥ ౧ ॥

**పదార్థః- ప్రథమః** పరమేశ్వర పక్షః. **సఖాయః** సహయోగినః ఉపాసకాః వయమ్ **యోగేయోగే** అప్రాప్తస్య ప్రాప్తిర్యోగః ప్రతి నూతనోపలబ్ధినిమిత్తమ్, **వాజే వాజే** ప్రతి బలప్రాప్తి నిమిత్తమ్, **ఊతయే** ప్రగతయే చ **తవస్తరమ్** బలవత్తరమ్ **ఇన్ద్రం** విఘ్నవిఘాతకం పరమైశ్వర్యవన్తం పరమేశ్వరమ్ **హవామహే** స్తుమః.

**ద్వితీయః** ఆచార్యపరః. **సఖాయః** పరస్పరం సఖ్యేన ఆబద్ధాః సహాధ్యాయినో వయమ్ **యోగే యోగే** ప్రతి విద్యాయోగమ్ **వాజేవాజే** వాజః అవిద్యాకామక్రోధలోభ మోహాదిభిః సంగ్రామః, ప్రతిసంగ్రామమ్ **ఊతయే** రక్షణాయ **తవస్తరమ్** అతిశయేన విద్యాబలయోగ బలాదిభిర్యుక్తమ్ **ఇన్ద్రమ్** ఆచార్యమ్ **హవామహే** ఆహ్వయామః.

**తృతీయః** శిల్పవిద్యాపరః. యన్త్రకలాసు విద్యుతం ప్రయుంజానః శిల్పీ ప్రాహ - సఖాయః సహయోగినో వయమ్ **యోగే యోగే** పదార్థానాం పరస్పరం యోజనేన నవీనానాం వస్తూనాం నిర్మాణం యోగః, ప్రతినిర్మాణమ్ **వాజే వాజే** వాజో బలమ్, ప్రతి బలకర్మ చ **ఊతయే** శిల్పవిద్యావ్యవహారాయ **తవస్తరమ్** బలవత్తరమ్ **ఇన్ద్రమ్** విద్యుదగ్నిమ్ **హవామహే** ఆహ్వయామః, యన్త్రకలాసు ప్రయుంజ్మహే ఇత్యర్థః ॥ ౧ ॥

అత్ర **శ్లేషాలంకారః** ॥ ౧ ॥

**భావార్థః- యథా బలాదిప్రాప్తయే పరమేశ్వర ఉపాసనీయస్తథైవ నిఖిలవిద్యాధ్యయనాయ అభ్యన్తరం జాయమానేసు దేవాసుర సంగ్రామేషు విజయాయ చ విద్వాన్ సదాచారీ గురురంగీకార్యః. యంత్రాగారేషు వ్యవహారోపయోగినాం పదార్థానాం నిర్మాణాయ సంగ్రామేషు శస్త్రాస్త్ర చాలనాయ చ విద్యుత్ప్రయోగః కార్యః.॥౧॥**

౭౪౩. ఈ మొదటి మంత్రముయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందు ౧౬౩వ మంత్రముపై యోగము మరియు సేనాధ్యక్షుని పక్షముతో చేయబడినది. ఇచ్చట పరమేశ్వరుడు, ఆచార్యుడు మరియు విద్యుద్రూప అగ్నిని ఆహ్వానించబడుచున్నది.

**పదార్థము :-మొదట పరమేశ్వర పక్షములో :-** (సఖాయః) పరస్పర సహకారముగనుండు ఉపాసకులమగు మేము (యోగేయోగే) ప్రతి సరికొత్త ఉపలబ్ధికొరకు మరియు (వాజేవాజే) ప్రతి బలమును పొందుటకు మరియు (ఊతయే) ప్రగతికొరకు (తవస్తరమ్) అత్యంత శక్తిశాలియగు (ఇన్ద్రమ్) విఘ్న విఘాతకుడు మరియు పరమైశ్వర్యశాలియగు పరమేశ్వరుని (హవామహే) స్తుతియొనర్చెదము.

**రెండవది ఆచార్యుల పక్షమున:-** (సఖాయః) పరస్పరము మిత్రత్వములో బంధించబడియున్న సహధ్యాయులమగు మేము (యోగేయోగే) ప్రతి విద్యను పొందుటయందు మరియు (వాజేవాజే) అజ్ఞానము, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు మున్నగు వానితో జరుగుచుండు ప్రతి సంగ్రామములో (ఊతయే) రక్షణకొరకు (తవస్తరమ్) విద్యాబలము, యోగబలము మున్నగువానియందు సర్వాధిక సమృద్ధిపరులగు (ఇన్ద్రమ్) ఆచార్యప్రవరులను (హవామహే) పిలిచికొనుచుందుము.

**మూడవది శిల్పవిద్యాపక్షములో :-** యంత్రకళలలో విద్యుత్తును ప్రయోగించుకొను శిల్పియనుచున్నాడు. (సఖాయః) శిల్పవిద్వాంసులమగు మేమెల్లరము (యోగే యోగే) పదార్థముల మిశ్రణమువల్ల నిర్మాణమగు ప్రతి క్రొత్తవస్తువుయొక్క నిర్మాణములో మరియు (వాజేవాజే) ప్రతి బలసాధ్య కార్యములందు (ఊతయే) శిల్పవిద్యావ్యవహారములకొరకు (తవస్తరమ్) అత్యంత శక్తిశాలి (ఇన్ద్రమ్) విద్యుత్తురూప అగ్నిని (హవామహే) పిలిచికొనుచుందుము. అనగా యంత్రకళలయందు ప్రయోగించుకొందుము. ॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము కలదు. ॥౧॥

**భావార్థము :-** శక్తి మున్నగువాని ప్రాప్తికొరకు పరమేశ్వరునెటుల ఉపాసించవలసియుండునో, అటులనే సకలవిద్యలను నేర్చుటకు, మరియు అంతఃకరణములో జరుగుచుండు దేవాసురసంగ్రామములందు విజయముకొరకు విద్వాంసులు, సదాచారులగు గురువులను స్వీకరించవలెను. కర్మాగారములలో వ్యవహారోపయోగపదార్థముల నిర్మాణముకొరకు మరియు యుద్ధములందు శస్త్రాస్త్రములను ప్రయోగించుటకొరకు విద్యుత్తును వినియోగించవలసి యుండును. ॥౧॥

743. On the occasion of every communion, when commencing any noble work and on the occasion of every battle (internal against evil tendencies or external with the wicked) we as friends call the Almighty Lord for our protection. II1II

౭౪౪. ఋషిః-శునః శేపః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమేశ్వరస్తుతిం గురుశిష్యవిషయం చాహ.

౧౨ ౩౧ ౨ర ౩ ౧ ౨ ౩౧ ౨ర
౭౪౪. అను ప్రత్నస్యౌకసో హువే తువిప్రతిం నరమ్ ।
౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
యం తే పూర్వం పితా హువే ॥ ౨ ॥

౧౨ర ౩౧ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర
**ప. విః** – అను । ప్రత్నస్య । ఓకసః । హువే । తువిప్రతిమ్ । తువి – ప్రతిమ్ । నరమ్ ।
౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨
యమ్ । తే । పూర్వమ్ । పితా । హువే ॥ ౨ ॥

**పదార్థః**- **ప్రథమః** పరమేశ్వర పరః. అహం ఉపాసకః ప్రత్నస్య చిరన్తనస్య **ఓకసః** బ్రహ్మాణ్డ-గృహస్య **నరమ్** నేతారమ్, **తువిప్రతిమ్** బహూనాం పదార్థానాం ప్రతి మాతారమ్ ఇన్ద్రమ్ జగదీశ్వరం త్వామ్ **అనుహువే** అనుకూలయితుం ఆహ్వయామి, **యం తే** యం త్వామ్ **పూర్వం** ప్రాక్ **పితా** మమ జనకః **హువే** ఆహ్వయతి స్మ.

**ద్వితీయః** ఆచార్యపరః. హే బాలక! అహం త్వదీయః పితృవ్యాదిః **తువిప్రతిమ్** బహ్వీనాం విద్యానాం ప్రతికృతిభూతమ్, **ప్రత్నస్య** పురాతనస్య **ఓకసః** విద్యాగృహస్య **నరమ్** నేతారమ్ ఆచార్యమ్ **అను** అనుకూల్య, తవాధ్యాపనాయ సదాచారశిక్షణాయ చ **హువే** ఆహ్వయామి, **యమ్** ఆచార్యమ్ **పూర్వమ్** ప్రాక్ **తే** తవ **పితా** జనకః, అన్యేషాం బాలకానామధ్యాపనాయ **హువే** ఆహ్వయతి స్మ. ॥ ౨ ॥

**భావార్థః- సర్వైర్మనుష్యైః పరమేశ్వర ఉపాసనీయః. కించ బాలకానాం సంరక్షకైః పితృపితృవ్యాదిభిర్విద్యాధ్యయనాయ బాలకాః సుయోగ్యస్య గురోః సమీపం ప్రేషణీయాః, యేన తే విద్వాంసో భూత్వా కుశలా నాగరికా భవేయుః ॥ ౨ ॥**

౭౪౪. ఈ మంత్రములో పరమేశ్వర స్తుతి మరియు గురుశిష్యుల విషయము కలదు.

**పదార్థము :-మొదట పరమేశ్వరపక్షములో :-** ఉపాసకుడనగు నేను (ప్రత్నస్య) చిరకాలమునుండి నిర్మాణమైయున్న (ఓకసః) బ్రహ్మాండరూప గృహమునకు (నరమ్) నాయకుడవు, (తువిప్రతిమ్) అనేకపదార్థముల నిర్మాణకర్తవు ఇంద్రపరమేశ్వరుడవగు నిన్ను (అనుహువే) అనుకూలుని నొనర్చుకొనుటకొరకు పిలుచుచున్నాను (యం తే) అట్టి జగదీశ్వరుడవగు నిన్ను (పూర్వమ్) పూర్వము (పితా) పితరులరూపమున (హువే) పిలుచుకొనుచుంటిమి.

**రెండవది ఆచార్యుల పక్షములో :-** ఓ బాలకా! నేను మీ తండ్రి, పినతండ్రిరూపములలో (తువిప్రతిమ్) అనేక విద్యల ప్రతిరూపములలో (ప్రత్నస్య) పురాతన (ఓకసః) విద్యామందిర (నరమ్)

నాయకులు, ఆచార్యులను (అను) అనుకూలముగ నొనర్చుకొని నిన్ను చదివించుటకు మరియు సదాచారములను నేర్పుటకొరకు (హువే) పిలుచుచున్నాను (యమ్) ఏ ఆచార్యులను (పూర్వమ్) మొదట (తే) నీయొక్క (పితా) తండ్రి ఇతరబాలకులను చదివించుటకు (హువే) పిలుచుచుండిరో, అటులనే. ॥౨॥

**భావార్థము :-** మానవులెల్లరును పరమేశ్వరుని ఉపాసనయొనర్చవలసియుండును. మరియు బాలకుల సంరక్షకులగు తండ్రులు, పినతండ్రులు మున్నగు బాలబాలికలను చదివించుటకొరకు యోగ్యులగు గురువుల వద్ది' ·ించవలెను. అందువల్ల వారు విద్వాంసులై ఉత్తమ నాగరికులుగ కాగలుగుదురు. ॥౨॥

744. I call On God Whom Our Father-like preceptors always remember as the Fulfiller of all noble desires and Supreme Leader. ll2ll

**౭౪౫. ఋషిః-శునః శేపః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.**

**అథ పునరపి తమేవ విషయమాహ.**

౧ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
**౭౪౫:** ఆ ఘా గమద్యది శ్రవత్సహస్రిణీభి రూతిభిః ।

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
వాజేభిరుప నో హవమ్ ॥ ౩ ॥

౨ ౩ ౧ ౨ర ౧౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧౨ర ౧౨ర
**ప. వి:-** ఆ । ఘ । గమత్ । యది । శ్రవత్ । సహస్రిణీభిః । ఊతిభిః । వాజేభిః । ఉప ।
౩ ౧౨ర
నః । హవమ్ ॥ ౩ ॥

**పదార్థః- ప్రథమః** పరమేశ్వరపరః. ఇన్ద్రో జగదీశ్వరః **యది** చేత్ **శ్రవత్** అస్మదీయమ్ ఆహ్వానం శృణుయాత్ తర్హి సః **ఘ** అవశ్యమేవ **సహస్రిణీభిః** సహస్రసంఖ్యాకాభిః **ఊతిభిః** రక్షాభిః **వాజేభిః** బలైః ఐశ్వర్యైశ్చ సహ **నః** అస్మాకమ్ **హవమ్** ఆహ్వానమ్ **ఉప ఆగమత్** ఉపాగచ్ఛేత్.

**ద్వితీయః** గురుశిష్యపరః. **యది** ఏష విద్యార్థీ చేత్ **శ్రవత్** గురుముఖాత్ శాస్త్రాణి శ్రోష్యతి, తదా **సహస్రిణీభిః** సహస్రసంఖ్యాకాభిః **ఊతిభిః** విద్యాతృప్తిభిః. [అవ రక్షణగతికాన్తిప్రీతితృప్త్యాదిషు, క్తిని రూపమ్.] **వాజేభిః** ఆత్మబలైశ్చ సహ **నః** నాగరికాణామ్ అస్మాకమ్ **హవమ్** ఉత్సవాదిసమారోహమ్ **ఘ** నిశ్చయేన **ఉప ఆ గమత్** ఉపాగమిష్యతి. స్వకీయైర్విద్వత్తా పూర్ణైర్విచారైశ్చాస్మాన్ కృతార్థయిష్యతి. [శ్రు శ్రవణే, గమ్లృగతౌ లేటి ప్రథమైకవచనే శ్రవత్, గమత్ ఇతి]. ॥౩॥

**భావార్థః-** హార్దికమాహ్వానం జగదీశ్వరో ఉవశ్యమేవ శృణోతి. సుయోగ్యానాం గురూణాం సాన్నిధ్యే గురుకులే వసన్తో విద్యార్థినో విద్వాంసో భూత్వా సమావర్తనానన్తరం యదా బహిరాగచ్ఛేయుస్తదా సర్వానుపదిశ్య సన్మార్గే ప్రవర్తయేయుః ॥ 3 ॥

౭౪౫. ఈ మంత్రములో మరల ఆ విషయమే కలదు.

**పదార్థము :-మొదట పరమేశ్వరుని పక్షములో :-** ఇంద్ర జగదీశ్వరుడు (యది) ఒకవేళ (శ్రవత్) మా పిలుపును వినుచుండినట్లైన ఆయన (ఘ) అవశ్యముగనే (సహస్రిణీభిః) వేలాది (ఊతిభిః) రక్షణాలతోగూడ మరియు (వాజేభిః) బలముల, ఐశ్వర్యములతోగూడ (నః) మాయొక్క (హవమ్) పిలుపుపై (ఉప ఆ గమత్) మావద్దికి రావలెను.

**రెండవది గురుశిష్యుల పక్షములో:-** (యది) ఒకవేళ ఈ విద్యార్థులు (శ్రవత్) గురుముఖమున శాస్త్రములను వినుచుండినచో (సహస్రిణీభిః) వేలాది (ఊతిభిః) విద్యవల్ల కలిగినట్టి తృప్తి మరియు (వాజేభిః) ఆత్మబలములతోగూడ (నః) నాగరికులమగు మాయొక్క (హవమ్) ఉత్సవములు మున్నగు సమారోహములకు (ఘ) నిశ్చయముగనే (ఉప ఆ గమత్) రాగలడు. మరియు తన విద్వత్తపూర్ణమగు ఆలోచనలచే మమ్ము కృతార్థులనొనర్చగలడు. ॥3॥

**భావార్థము :-** హృదయమునుండి వెడలినట్టి పిలుపును జగదీశ్వరుడు అవశ్యముగ వినగలడు. సుయోగ్యులగు గురువుల సాన్నిధ్యమున గురుకులములలో నివసించుచుండు విద్యార్థులు విద్వాంసులై సమావర్తన సంస్కారమును పొంది బయటికి వచ్చినప్పుడు అందరకు ఉపదేశము నిచ్చుచు శ్రేష్ఠమార్గములందు ప్రవృత్తుల నొనర్చవలెను. ॥3॥

745. If God will hear us, He will come at our call with succour of a thousand kinds, with strength and knowledge. ll3ll

౭౪౬. ఋషిః-నారదః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-ఉష్ణిక్। స్వరః-ఋషభః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౩౧౧ క్రమాఙ్కే

పరమేశ్వర మహత్వవిషయే వ్యాఖ్యాతా.

అత్రాచార్యస్య మహత్వం వర్ణయతి.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩క ౨ర
౭౪౬. ఇన్ద్ర సుతేషు సోమేషు క్రతుం పునీష ఉక్థ్యమ్।

౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
విదే వృధస్య దక్షస్య మహాగ్ం హి షః ॥ ౧ ॥

౧౨ర ౩౧౨ ౧౨ర ౧౨ర ౩ ౩క౨ ౩౨ ౩౧౨
**ప.వి:–** ఇన్ద్రః । సుతేషు । సోమేషు । క్రతుమ్ । పునీషే । ఉక్థ్యమ్ । విదే । వృధస్య ।
౧౨ర ౩౨
దక్షస్య । మహాన్ । హి । సః ॥ ౧ ॥

**పదార్థః-** హే **ఇన్ద్ర** విద్యైశ్వర్యసమ్పన్న ఆచార్యవర! త్వమ్ **సోమేషు** జ్ఞానరసేషు **సుతేషు** అభిషుతేషు, విద్యార్థినామ్ అస్మాకమ్ **క్రతుమ్** కర్మ అపి **ఉక్థ్యమ్** ప్రశంసనీయం యథా స్యాత్తథా **పునీషే** పవిత్రయసి. **వృధస్య** వృద్ధస్య **దక్షస్య** ఉత్సాహస్య [దక్షతిః ఉత్సాహకర్మా. నిరుం ౧ । ౭.] **విదే** లమ్భనార్థమ్ సః స త్వమ్ **మహాన్ హి** మహత్త్వావాన్ ఖలు వర్తసే. ॥౧॥

**భావార్థః- యథా విద్యాప్రదానమాచార్యస్య కర్తవ్యం తథైవ పవిత్రాచార ప్రదానమపి. యథోక్తమ్ - ఆచార్యః కస్మాత్? ఆచారం గ్రాహయతీతి (నిరుం ౧ । ౪) ॥ ౧ ॥**

౭౪౬. ఈ మంత్రముయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందు ౩౮౧వ మంత్రముపై పరమేశ్వరుని మహత్వ విషయములో చెప్పబడినది. ఇచ్చట ఆచార్యుల మహత్వము వర్ణించబడుచున్నది.

**పదార్థము :-** (ఇన్ద్ర) విద్యయను మహదైశ్వర్యవంతుడవగు ఓ ఆచార్యవరా! నీవు (సోమేషు) జ్ఞానరసమును (సుతేషు) శుద్ధపరచుటతోగూడ విద్యార్థులమగు మాయొక్క (క్రతుమ్) కర్మనుగూడ (ఉక్థ్యమ్) ప్రశంసనీయరూపములో (పునీషే) పవిత్రపరచెదవు (వృధస్య) వృద్ధియైన (దక్షస్య) ఉత్సాహమును (విదే) ప్రాప్తింపజేయు (సః) నట్టి నీవు (మహాన్ హి) మహా మహత్వపూర్ణుడవై యున్నావు.॥౧॥

**భావార్థము :-** విద్యాప్రదానమొనర్చుట ఎటుల ఆచార్యుల కర్తవ్యమో అటులనే పవిత్ర ఆచారముల శిక్షణ నిచ్చుటయును వారి కర్తవ్యమే. ఆచార్యులను ' ఆచార్యులని ఏలయందురనగా ఆయన ఆచారములను గ్రహింపజేయువారగుటయే (నిరుక్త.౧-౪)'.॥౧॥

746. O God, Thou sanctifiest the devotees' rightful actions on the accomplishment of their devotion commingled with knowledge. Thou art the Highest means of securing increased power. Thou art truly Great. ll1ll

**౭౪౭. ఋషిః-నారదః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-ఉష్ణిక్। స్వరః-ఋషభః.**

**అథ పునస్తమేవ విషయమాహ.**

౧ ౨౩౧ ౨ ౩౨౩ ౧౨ ౩౨
౭౪౭. స ప్రథమే వ్యోమని దేవానాం సదనే వృధః ।
౩ ౨౩ ౧౨ ౩ ౧౨౩ ౨
సుపారః సుశ్రవస్తమః సమప్సుజిత్ ॥ ౨ ॥

౨ 3 ౨ ౧ ౨ 3 3౧౨ ౧౨ర 3 ౨ 3 ౨
**ప. వి:–** సః । ప్రథమే । వ్యోమని । వి–ఓమని । దేవానామ్ । సదనే । వృధః । సుపారః ।
3 ౨ 3౧౨ 3 ౧౨ర 3 ౨ 3 ౨
సు–పారః । సుశ్రవస్తమః । సు–శ్రవస్తమః । సమ్ । అప్సుజిత్ । అప్సు–జిత్ ॥౨॥

**పదార్థః-సః** అసౌ విద్యాదాతా ఆచార్యః **ప్రథమే** శ్రేష్ఠే **వ్యోమని** వ్యోమవద్ వ్యాపకే ఓంకారపదవాచ్యే బ్రహ్మణి స్థితః **దేవానాం సదనే** విదుషాం గృహే, గురుకులే ఇత్యర్థః విద్యమానః వృధః ఛాత్రాణాం వర్ధయితా, **సుపారః** విద్యార్ణవాత్ సమ్యక్ పారయితా, సుశ్రవస్తమః యశస్వితమః. [శోభనం శ్రవః యశో యస్య స సుశ్రవాః, అతిశయేన సుశ్రవాః సుశ్రవస్తమః.] **అప్సుజిత్** అప్సు వ్యాప్తాసు విద్యాసు శుభకర్మసు చ అన్యాన్ జయతీతి తాదృశః **అస్తి,** అహం తమ్ **సమ్** సమ్యక్ స్తౌమి ॥ ౨ ॥

**భావార్థః-సుయోగ్యం విద్యార్ణవం కర్మయోగినమాచార్యం ప్రాప్య విద్యార్థినోఽపి తాదృశా ఏవ జాయన్తే ॥ ౨ ॥**

౭౪౭. ఈ మంత్రమునందును పై విషయమే యుండును.

**పదార్థము :-**(సః) అట్టి విద్యాప్రదానమొనర్చు ఆచార్యులు (ప్రథమే) శ్రేష్ఠమగు (వ్యోమని) ఆకాశమువలె వ్యాపకమగు ఓంకార పదవాచ్య బ్రహ్మయందు స్థితమైయున్న (దేవానాం సదనే) విద్వాంసుల సదనమగు గురుకులములందు నివసించుచు (వృధః) శిష్యులనున్నతి యొనర్చునట్టి (సుపారః) విద్యాసముద్రమునుండి తరింపజేయువారు (సుశ్రవస్తమః) అత్యంత యశస్వులు (అప్సుజిత్) వ్యాప్తమగు విద్యలలో మరియు శుభకర్మలలో ఇతరులను జయించునట్టి అనగా ఇతరులకన్న అధికపారంగతులైన వారిని నేను (సమ్) ఉత్తమముగ స్తుతించెదను. ॥౨॥

**భావార్థము :-** ఉత్తమయోగ్యుడు, విద్యాసముద్రుడు, కర్మయోగియగు ఆచార్యులను పొందిన విద్యార్థియును అటులనే నిర్మాణమగును. ॥౨॥

747. God is pervading the vast heaven which is the abode of the sun and other shining bodies i.e. He is Omnipresent. He gives more and more strength to His devotees being present in their hearts. He carries His devotees through every difficulty; He is Most Glorious and the Controller of the Matter. He is also the Giver of the fruit of actions. II2II

**౭౪౮. ఋషిః-నారదః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-ఉష్ణిక్ । స్వరః-ఋషభః.**

**అథ పునరపి తమేవ విషయమాహ.**

౧౨ 3౧౨ 3 ౨3 ౧౨ 3౧ ౨
౭౪౮. తము హువే వాజసాతయ ఇన్ద్రం భరాయ శుష్మిణమ్ ।
౧౨ 3 ౧ ౨ర3 ౧౨ 3 ౨
భవా నః సుమ్నే అన్తమః సఖా వృధే ॥ 3 ॥

౨ 3 ౧౨ర ౧౨ర 3 ౧౨ర ౧౨ర
**ప. వి:-** తమ్ । ఉ । హువే । వాజసాతయే । వాజ-సాతయే । ఇన్ద్రమ్ । భరాయ ।
3౧ ౨ ౧౨ర 3 ౨ ౧౨ర ౧౨ర 3 ౨
శుష్మిణమ్ । భవ । నః । సుమ్నే । అన్తమః । సఖా । స-ఖా। వృధే ॥ 3 ॥

**పదార్థః-** అహం విద్యార్థీ **వాజసాతయే** వాజానాం విద్యాబలానామ్ ఆత్మబలానాం చ సాతిః ప్రాప్తిః యస్మిన్ తస్మై **భరాయ** అధ్యయనాధ్యాపనయజ్ఞాయ. [భ్రియన్తే ధార్యన్తే వివిధా విద్యా యస్మిన్ స భరః జ్ఞానయజ్ఞః.] **తమ్ ఉ** తమేవ **శుష్మిణమ్** ఆత్మబలేన విద్యాబలేన చ యుక్తమ్ **ఇన్ద్రమ్** ఆచార్యమ్ **హువే** ఆహ్వయామి. హే ఆచార్యవర! త్వమ్ **సుమ్నే** సుఖే నిమిత్తే, సుఖాయ ఇత్యర్థః **వృధే** వర్ధనాయ చ **నః** అస్మాకమ్ **అన్తమః** అన్తికతమః **సఖా** సుహృద్ **భవ** సమ్పద్యస్వ ॥ 3 ॥

**భావార్థః-సాన్నిధ్యేన సఖిత్వేన సౌహార్దేన చ సర్వా లోకవిద్యా బ్రహ్మవిద్యాశ్చ శిక్షయన్ సుఖం ప్రయచ్ఛన్నాచార్యశ్ఛాత్రాణాం చతుర్ముఖీమున్నతిం కుర్యాత్ ॥ 3 ॥**

**అస్మిన్ ఖణ్డే పరమాత్మ విషయస్యాత్మోద్బోధనవిషయస్య గురుశిష్య విషయస్య ప్రసంగతః శిల్పవిజ్ఞాన విషయస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిర్వేదితవ్యా.**

**ఇతి ద్వితీయాధ్యాయే తృతీయః ఖణ్డః**

౭౪౮. ఈ మంత్రమునందును మరల పైవిషయమే.

**పదార్థము :-** విద్యార్థినగు నేను (వాజసాతయే) విద్యాబలము మరియు ఆత్మబలములను ప్రాప్తింపజేయునట్టి (భరాయ) అధ్యయన, అధ్యాపనరూప యజ్ఞముకొరకు (తమ్ ఉ) అట్టి (శుష్మిణమ్) ఆత్మబలము, విద్యాబలములతో గూడిన (ఇన్ద్రమ్) ఆచార్యులను (హువే) పిలిచికొందును. ఓ ఆచార్యవర్యా! నీవు (సుమ్నే) సుఖములకొరకు మరియు (వృధే) ఉన్నతికొరకు (నః) మాయొక్క (అన్తమః) అతిసన్నిహిత (సఖా) మిత్రుడవు (భవ) అగుము. ॥3॥

**భావార్థము :-** సన్నిహితత్వము, మిత్రభావము మరియు సౌహార్ద్రత్వముతో బాటు సకల లౌకిక విద్యలు మరియు బ్రహ్మవిద్యల శిక్షణల నిచ్చుచు మరియు సుఖములను ప్రసాదించుచు ఆచార్యులు శిష్యులను చతుర్విధ పురుషార్థులనుగ ఉన్నతిపరచుచుండవలెను. ॥3॥

ఈ ఖండములో పరమాత్మ, ఆత్మోద్బోధన, గురుశిష్యుల విషయములు మరియు ప్రశంసవశమున శిల్పవిజ్ఞానము కూడ వర్ణించబడుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధముగలదని యెరుగవలెను.

**రెండవఅధ్యాయమందలి మూడవఖణ్డము సమాప్తము**

748. I invoke Almighty God for gaining strength and for waging war against evils. Be Thou most near to us for bliss, a Friend to aid, O God. ॥3॥



౭౪౯. ఋషిః- వసిష్ఠః। దేవతా- అగ్నిః।

ఛన్దః- బార్హతః ప్రగాథః (బృహతీ)। స్వరః- మధ్యమః.

తత్ర ప్రథమాఋక్ పూర్వార్చికే ౪౫ క్రమాఙ్కే పరమాత్మవిషయే వ్యాఖ్యాతా. అత్రాగ్నిహోత్ర విషయ ఉచ్యతే.

౩౧ ౨౩౧ ౨ర౩ ౧ ౨ర౩౧ ౨
౭౪౯. ఏనా వో అగ్నిం నమ సోర్జోనపా తమా హువే।

౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧
ప్రియం చేతిష్ఠమరతిం స్వధ్వరం

౨ర ౩ ౨ ౩ ౧ ౨
విశ్వస్య దూతమమృతమ్ ॥ ౧ ॥

**ప. విః-** ఏనా। వః। అగ్నిమ్। నమసా। ఊర్జః। నపాతమ్। ఆ హువే। ప్రియమ్। చేతిష్ఠమ్। అరతిమ్। స్వధ్వరమ్। సు-అధ్వరమ్। విశ్వస్య। దూతమ్। అమృతమ్। అ-మృతమ్ ॥ ౧ ॥

**పదార్థః-** హే సఖాయః! అహమ్ **ఊర్జోనపాతమ్** బలస్య ప్రాణశక్తేశ్చ న పాతయితారమ్, వర్ధకమితి యావత్, **ప్రియమ్** ప్రేమార్హమ్, **చేతిష్ఠమ్** అతిశయేన చేతయితారమ్, **అరతిమ్** గతిశీలమ్, **స్వధ్వరమ్** శోభనః అధ్వరః యజ్ఞః యేన తమ్, **విశ్వస్య దూతమ్** సర్వస్యాపి యజమానజనస్య దౌత్యమివాచరన్తమ్, యథా దూతో వార్తాహరణే ఉభయోః పక్షయోః మాధ్యమం జాయతే తథైవ యోఽగ్నిర్హుతం ద్రవ్యం సూక్ష్మీకృత్య తత్సుగన్ధస్య సర్వత్ర ప్రసారణే మాధ్యమం భవతీతి కృత్వా తస్య దూతత్వముక్తమ్, అమృతమ్ సర్వేషు పదార్థేషు వ్యాప్తతయాఽక్షానాద్ అమరణధర్మాణమ్ **అగ్నిమ్** యజ్ఞాగ్నిమ్ **వః** యుష్మభ్యమ్, **అస్మభ్యమ్** చేత్యపి ద్యోత్యతే, యుష్మదస్మద్ధితాయేతి భావః **ఏనా** ఏనేన ప్రత్యక్షం దృశ్యమానేన **నమసా** శ్రద్ధాభావేన, అన్నాదిహవిషా వా. [నమః ఇత్యన్ననామసు పఠితమ్.] **ఆహువే** ఆజుహోమి. [హు దానాదనయోః, జుహోత్యాదిః, ఛాన్దసః శపః శ్లోరభావః] ॥ ౧ ॥

**భావార్థః- అగ్నిహోత్రేణ యథా జలవాయ్వాదికస్య శుద్ధిర్జాయతే తథైవాన్తఃకరణస్యాపి శుద్ధిర్భవతి, దేహాత్మబలం ప్రాణశక్తిజాగరూకతా త్యాగభావనా చాపి ప్రాప్యతే ॥ ౧ ॥**

౭౪౯. పూర్వార్చికయందలి ౪౫వ మంత్రముపై పరమాత్మవిషయములో వ్యాఖ్యానించబడినది. ఇచ్చట అగ్నిహోత్రవిషయము వర్ణించబడుచున్నది.

**పదార్థము :-** ఓ స్నేహితులారా! నేను (ఊర్జః నపాతమ్) బలము మరియు ప్రాణశక్తిని పెంపొందించునట్టి (ప్రియమ్) ప్రియమగు (చేతిష్ఠమ్) అత్యంత జాగ్రతపరచునట్టి (అరతిమ్) గతిశీలమగు (స్వధ్వరమ్) ఉత్కృష్టమగు యజ్ఞము దేనిచే నడపబడునో, అట్టి (విశ్వస్య దూతమ్) యజమానులెల్లరకు దూతవంటికార్యములనొనర్చు, అనగా దూతవలె సందేశములను తెచ్చుట మరియు కొనిపోవుటవంటి ఇరుపక్షములమధ్య వర్తిగనుండునట్టి అటులనే హోమమొనర్చిన పదార్థములను సూక్ష్మమొనర్చి వాని సుగంధమును అన్నివైపులకు వ్యాప్తమొనర్చుటయందు మధ్యవర్తిగ కార్యమునొనర్చునట్టి (అమృతమ్) సకలపదార్థములందును అవ్యక్తరూపములందు స్థిరమైయుండు కారణమున అమరుడగు (అగ్నిమ్) యజ్ఞాగ్నిలో (వః) మీయొక్క మరియు అందరిహితముకొరకు (ఏనా) ఈ ప్రత్యక్షముగ కాన్పించుచున్న (నమసా) శ్రద్ధాభావముతో, లేక అన్నములు మున్నగువాని హవిస్సులతో (ఆహువే) ఆహుతినిత్తును. ॥౧॥

**భావార్థము :-** అగ్నిహోత్రముచే జలవాయువులెటుల శుద్ధియగునో, అటులనే అంతఃకరణముల శుద్ధియును జరుగుచుండును. మరియు శారీరిక బలము, ఆత్మబలము, ప్రాణశక్తి, జాగరూకత మరియు త్యాగభావనల ప్రాప్తియును జరుగుచుండును. ॥౧॥

749. With this my homage, I invoke the Lord for your welfare, Who is the Preserver and Source of strength;

Dear, Wisest Giver of happiness, Eternal and shining in noble non-violent sacrifices, Immortal Messenger of Truth, giving true knowledge. II1II

**౭౫౦. ఋషిః- వసిష్ఠః। దేవతా- అగ్నిః ।**

**ఛన్దః- బార్హతః ప్రగాథః(సతోబృహతీ) స్వరః- పఞ్చమః.**

**అథాగ్నిహోత్రస్య లాభానాహ.**

౧ ౨ ౩ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ ౩క ౨ర
౭౫౦. స యోజతే అరుషా విశ్వభోజసా స దుద్రవ త్స్వా

౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨౩ ౧౨
హుతః । సుబ్రహ్మా యజ్ఞః సుశ మీ వసూనాం

౩ ౨ఉ ౩ ౧౨
దేవం రాధో జనానామ్ ॥ ౨ ॥

౨ ౩ ౨ ౩౧ ౨ ౩౨ ౩ ౨ ౩
**ప.వి:-** సః । యో జతే । అరుషా । విశ్వభోజసా । విశ్వ-భోజసా । సః । దు్రద్రవత్ ।
౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౩౧౨ ౩ ౧౨ర
స్వాహుతః । సు-ఆహుతః । సుబ్రహ్మా । సు-బ్రహ్మా । యజ్ఞః । సుశమీ । సు-శమీ ।
౧౨ర ౩౨ ౧౨ర ౧౨ర
వసూనామ్ । దేవమ్ । రాధః । జనానామ్ ॥ ౨ ॥

**పదార్థః-సః** అసౌ యజ్ఞాగ్నిః **విశ్వభోజసా** విశ్వపాలకేన. [విశ్వం సర్వం యజమానహోత్రాదికం భునక్తి పాలయతీతి విశ్వభోజాః తేన.] **అరుషా** ఆరోచమానేన తేజసా. [అరుషమ్ ఇతి రూపనామ. నిఘం. ౩ । ౭.] **యోజతే** యుజ్యతే యోజయతి వా యజమానాన్. **సః** యజ్ఞాగ్నిః **స్వాహుతః** సమ్యక్ ప్రాప్తాహుతిః సన్ **దుద్రవత్** భృశం ద్రవతి గచ్ఛతి, జ్వాలాభిర్లేలాయతే. [దు గతౌ యఙ్లుగన్తః, లఙ్, అడభావః.] **సుబ్రహ్మా** ఉత్కృష్టో బ్రహ్మా ఋత్విగ్ యత్ర తాదృశః **యజ్ఞః** అధ్వరః **వసూనామ్** ఆహితాగ్నీనాం యజమానానామ్ **సుశమీ** సుశాన్తికరః జాయతే. స చ యజ్ఞః **జనానామ్** అగ్నిహోత్రిణాం ప్రజానామ్ **దేవం** ప్రకాశకమ్ **రాధః** జ్యోతీరూపం ధనం, ప్రయచ్ఛతీతి శేషః. ॥౨॥

**భావార్థః-** సుయోగ్యం బ్రహ్మాణమధ్యక్షపదే నియుజ్య కృతో యజ్ఞః సుఖశాన్తిస్వాస్థ్యకరో జనానాం జ్యోతిష్ప్రదోఽధ్యాత్మమార్గే ప్రేరకశ్చ జాయతే ॥ ౨ ॥

౭౫౦. ఈ మంత్రములో అగ్నిహోత్రముల లాభములను గురించిన వర్ణన గలదు.

**పదార్థము :-** (సః) అట్టి యజ్ఞాగ్ని (విశ్వభోజసా) అందరను పాలించునదిగ (అరుషా) ప్రకాశించు తేజముతో (యోజతే) కలిసిపోవును. మరియు యజమానులను కలిపియుంచును. (సః) ఆ యజ్ఞాగ్ని (స్వాహుతః) చక్కగా ఆహుతి ఇచ్చుటవల్ల (దుద్రవత్) అత్యధిక గతిశీలమైపోవును. జ్వాలలను ధగధగలాడించును (సుబ్రహ్మా) శ్రేష్ఠ బ్రహ్మ దేనియందు నిలిచియుండునో అట్టి (యజ్ఞః) యజ్ఞము (వసూనామ్) ఆహితాగ్ని [ఆరిపోని నిరంతరము ప్రకాశించు అగ్ని)] యజమానులకు (సుశమీ) ఉత్తమయశస్సును, శక్తిని, శాంతిని ప్రసాదించునదైయుండును. అట్టి యజ్ఞము (జనానామ్) అగ్నిహోత్రులకు (దేవమ్) ప్రకాశము (రాధః) జ్యోతిరూపధనమునిచ్చును. ॥౨॥

**భావార్థము :-** ఉత్తమ యోగ్యుడగు బ్రహ్మను అధ్యక్షపదవిపై నియుక్త మొనర్చి చేయబడిన యజ్ఞము సుఖము, శాంతి మరియు ఆరోగ్యములనిచ్చునది, లోకులకు జ్యోతిని ప్రదానమొనర్చునట్టిది మరియు అధ్యాత్మ మార్గమున ప్రేరణమొనర్చునదిగ నుండును. ॥౨॥

750. God creates all - supporting earth and heaven. When invoked well, He comes runing (so to speak). [He responds to our earnest prayer]. He is the Recipient of praise, being the Supreme Being to Whom Yajnas are offered and He is the Performer of meritorious acts. Therefore the wealth of the inhabitants of the world, is offered to this Resplendent Divinity. II2II

**౭౫౧. ఋషిః- వసిష్ఠః। దేవతా- ఉషాః ।**

**ఛన్దః- బార్హతః ప్రగాథః(బృహతీ)। స్వరః- మధ్యమః.**

**తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే 303 క్రమాఙ్కే ప్రాకృతికాయా ఉషసః పక్షే వ్యాఖ్యాతా. అత్రాధ్యాత్మికీ ఉషా వర్ణ్యతే.**

౭౫౧. ప్రత్యు అదర్శ్యాయత్యూ3చ్ఛన్తీ దుహితా దివః।
అపో మహీ వృణుతే చక్షుషా తమో జ్యోతి
ష్కృణోతి సూనరీ ॥ ౧ ॥

**ప. విః-** ప్రతి । ఉ । అదర్శి । ఆయతీ । ఆ-యతీ। ఉచ్ఛన్తీ । దుహితా। దివః । అప । ఉ। మహీ। వృణుతే । చక్షుషా । తమః । జ్యోతిః । కృణోతి । సూనరీ । సు-నరీ ॥ ౧ ॥

**పదార్థః- ఆయతీ** ఆగచ్ఛన్తీ **ఉచ్ఛన్తీ** హృదయప్రాఙ్గణే ఉదయం భజమానా **దివః దుహితా** ద్యోతమానస్య పరమాత్మనః పుత్రీవ విద్యమానా అధ్యాత్మప్రభారూపిణీ ఉషాః **ప్రతి అదర్శి ఉ** ఉపాసకేన మయా అనుభూతాఽస్తి ఖలు **మహీ** మహతీ ఏషా అధ్యాత్మప్రభా **చక్షుషా** చక్షసా, స్వకీయేన దివ్యప్రకాశేన **తమః** మోహాన్ధకారమ్ **అప ఉ వృణుతే** అపాకరోతి. **సూనరీ** సునేత్రీ ఏషా అధ్యాత్మప్రభారూపిణీ ఉషాః **జ్యోతిః** వివేకఖ్యాతిరూపం జ్యోతిః **కృణోతి** జనయతి ॥ ౧ ॥

**భావార్థః- పరమాత్మోపాసనేన హృదయే ప్రాదుర్భవన్తీ దివ్యప్రభా సర్వం తమోజాలం విచ్ఛిద్యాన్తఃకరణం నిర్మలం కరోతి ॥ ౧ ॥**

౭౫౧. ఈ మొదటిఋచ (మంత్రము) పూర్వార్చికయందు 303వ మంత్రముపై ప్రాకృతిక ఉషపక్షములో వాఖ్యయొనర్చబడినది. ఇచ్చట ఆధ్యాత్మికపక్షములో వర్ణించబడుచున్నది.

**పదార్థము :-** (ఆయతీ) వచ్చుచు (ఉచ్ఛన్తీ) హృదయప్రాంగణములో ఉదయించుచు (దివః దుహితా) తేజస్వియగు పరమాత్మ పుత్రికవలె విద్యమానమగు అధ్యాత్మప్రభ (చక్షుషా) తన దివ్యప్రకాశముచే (తమః) మోహరూప అంధకారమును (అప ఉ వృణుతే) దూరమొనర్చుచున్నది (సూనరీ) ఉత్కృష్టమగు నేతృత్వమొనర్చునట్టి ఈ ఆధ్యాత్మిక ప్రకాశరూప ఉష (జ్యోతిః) వివేక ఖ్యాతిరూపజ్యోతిని (కృణోతి) ఉత్పన్నమొనర్చుచున్నది. ॥౧॥

**భావార్థము :-** పరమాత్మయొక్క ఉపాసనవల్ల హృదయములో ప్రకాశించుచుండు దివ్యప్రభ సమస్త తామసికత్వజాలమును విచ్ఛిన్నమొనర్చి అంతఃకరణమును నిర్మలమొనర్చివేయును. ॥౧॥

751. Advancing, sending forth her rays, the Divine Dawn is seen as the Daughter of the Source of Light. The Mighty one dispels the darkness with her brilliance and enlightens all, as a true Guide. II1II

**౭౫౨. ఋషిః-వసిష్ఠః। దేవతా-ఉషాః ।**

**ఛన్దః-బార్హతః ప్రగాథః(సతోబృహతీ) స్వరః-పఞ్చమః.**

**అథ సూర్యోషసౌ వర్ణ్యేతే.**

౨౩ ౧౨ ౩౨ ౩ ౧౨ ౩౧ ౨ర ౩౨
౭౫౨. ఉదుస్రియాః సృజతే సూర్యః సచా ఉద్యన్నక్షత్రమర్చివత్ ।
౧ ౨ర౩ ౨ ౩౧ ౨ ౩౨ ౩౧౨
తవేదుషో వ్యుషి సూర్యస్య చ సం భక్తేన గమేమహి ॥ ౨ ॥

౨ ౩౧౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర ౧౨ర ౩౨
**ప. విః–** ఉత్ ఉస్రియాః । ఉ-స్రియాః । సృజతే । సూర్యః । సచా । ఉద్యత్ ।
౩ ౨ ౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨ర ౩ ౧౨ర ౧ ౨ర ౩
ఉత్-యత్ । నక్షత్రమ్ । అర్చివత్ । తవ । ఇత్ । ఉషః । వ్యుషి । వి-ఉషి । సూర్యస్య । చ ।
౨ ౩౧౨ ౩
సమ్ । భక్తేన । గమేమహి ॥ ౨ ॥

**పదార్థః- ప్రథమః** ప్రాకృతికసూర్యోషః పక్షే, **సూర్యః** ఆదిత్యః **సచా** సహ, యుగపత్ **ఉస్రియాః** కిరణాన్. [ఉస్రా ఇతి రశ్మినామ. నిఘం ...౧।౫. ద్వితీయైకవచనే ఇయాడియాజీకారాణాముపసఖ్యానమ్. అ... ౭।౧।౩౯ వా... ఇతి శసః స్థానే డియాజ్ ఆదేశః.] **ఉత్సృజతే** ఉద్గమయతి, యేన **ఉద్యత్** ఉద్గచ్ఛత్ **నక్షత్రమ్** గతిమయం గ్రహోపగ్రహాదికమ్. [నక్షత్రాణి నక్షతేర్గతికర్మణః ఇతి నిరుక్తమ్. ౩।౨౦.] **అర్చివత్** దీప్తియుక్తం జాయతే ఇతి శేషః. హే **ఉషః** ప్రభాతవేలే! **తవ ఇత్** తవ ఖలు **సూర్యస్య చ** ఆదిత్యస్య చ **వ్యుషి** వివాసనే ప్రకాశనే సతి, వయమ్ **భక్తేన** ఐశ్వర్యేణ **సంగమేమహి** సంగచ్ఛేమహి.

**ద్వితీయః** అధ్యాత్మపరః. **సూర్యః** సూర్యవత్ ప్రకాశమానః ప్రకాశకశ్చ పరమాత్మా **సచా** యుగపత్ **ఉస్రియాః** దివ్యప్రకాశస్య రశ్మీన్ **ఉత్సృజతే** విసృజతి, తేన చ **ఉద్యత్** ఉద్ గచ్ఛత్ **నక్షత్రమ్** ప్రగతిశీలం మనోబుద్ధ్యాదికం **అర్చివత్** ప్రకాశమయం జాయతే. హే **ఉషః** అధ్యాత్మప్రభే! **తవ ఇత్** తవ ఖలు **సూర్యస్య చ** పరమాత్మరూపస్య ఆదిత్యస్య చ **వ్యుషి** ప్రకాశనే సతి, వయమ్ **భక్తేన** దివ్యేన ఐశ్వర్యేణ సం గమేమహి సంగచ్ఛేమహి ॥ ౨ ॥

**అత్ర శ్లేషాలఙ్కారః. ఉపమానోపమేయభావశ్చ గమ్యతే. ॥౨॥**

**భావార్థః- యథోషసః సూర్యస్య చోదయే సర్వం ప్రకాశతే తథైవాధ్యాత్మిక్యాః ప్రభాయాః పరమాత్మనశ్చోదయాదుపాసకానాం హృదయం ప్రకాశతే ॥ ౨ ॥**

౭౫౨. ఈ మంత్రములో సూర్యుడు మరియు ఉషయొక్క వర్ణన కలదు.

**పదార్థము :**-మొదట ప్రాకృతిక సూర్యుడు మరియు ఉష పక్షములో:- (సూర్యః) సూర్యుడు (సచా) కలిసికట్టుగ (ఉస్రియాః) కిరణములను (ఉత్సృజతే) వదలివేయును. దీనివల్ల (ఉద్యత్) ఉదయించుచు (నక్షత్రమ్) గతిశీలమగు గ్రహ ఉపగ్రహములు మున్నగునవి (అర్చివత్) దీప్తిమంతమైపోవును. (ఉషః) ఓ ఉషా! (తవ ఇత్) నీయొక్క (సూర్యస్య చ) మరియు సూర్యుని (వ్యుషి) ప్రకాశమగుతోడనే మేము (భక్తేన) ఐశ్వర్యములతో (సంగమేమహి) సంయుక్తులమగుచుందుము.

**రెండవది అధ్యాత్మ పక్షములో :**- (సూర్యః) సూర్యునివలె ప్రకాశవంతుడు మరియు ప్రకాశపరచు పరమేశ్వరుడు (సచా) తోడ్తోడ (ఉస్రియాః) దివ్యప్రకాశరశ్మలను (ఉత్సృజతే) వదలుచుందురు. ఇందువల్ల (ఉద్యత్) ఉన్నతమగుచు (నక్షత్రమ్) ప్రగతిశీలమగు మనస్సు, బుద్ధి మున్నగునవి (అర్చివత్) ప్రకాశవంతమైపోవును (ఉషః) ఓ అధ్యాత్మప్రభా! (తవ ఇత్) నీయొక్క (సూర్యస్య చ) మరియు పరమాత్మరూప సూర్యుడు (వ్యుషి) ప్రకాశించుటతోనే మేము (భక్తేన) దివ్యమగు ఐశ్వర్యములతో (సంగమేమహి) సంయుక్తమగుచుందుము. ।౨॥

**భావార్థము :**-ఉషా మరియు సూర్యుని రాకతో అంతా ప్రకాశమైనట్లు ఆధ్యాత్మిక కాంతి మరియు పరమాత్మ సాక్షాత్కారముతో ఉపాసకుల హృదయం ప్రకాశవంతమవుతుంది. ।౨॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు. ఇందువల్ల ఉపమానోపమేయభావములు వ్యంగ్యములుగనైనవి.

752. God Who is Impeller and the Creator of the world generates the earth and illumines rising and moving shining planets O Divine Dawn! Let us moditate on and be united with the Lord at thine and the Sun's rising.

[Meditation at the time of the dawn and sun-rise is particularly beneficial and suitable]. II2II

౭౫౩. ఋషిః-వసిష్ఠః। దేవతా-అశ్వినౌ ।

ఛన్దః-బార్హతః ప్రగాథః(బృహతీ)। స్వరః-మధ్యమః.

తత్ర అశ్వినీదేవతాకా ప్రథమా ఋక్ పూర్వార్చికే ౩౦౪

క్రమాఙ్కే పరమాత్మజీవాత్మ పక్షేఽధ్యాపకోపదేశకపక్షే చ వ్యాఖ్యాతా.

అత్ర రాష్ట్రోన్నతయే బ్రాహ్మణక్షత్రియౌ ఆహ్వయతి.

౩౧ ౨౩ ౧౨ ౩౧౨
౭౫౩. ఇమా ఉ వాం దివిష్టయ ఉస్రా హవన్తే అశ్వినా ।

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర
అయం వామహ్వేఽవసే శచీవసూ విశంవిశం హిగచ్ఛథః ॥ ౧ ॥

**ప. వి:-** ఇమాః । ఉ । వామ్ । దివిష్టయః । ఉస్రా । ఉ-స్రా । హవన్తే । అశ్వినా । అయమ్ । వామ్ । అహ్వే । అవసే । శచీవసూ । శచీ-వసూఇతి । విశంవిశమ్ । విశమ్-విశమ్ । హి । గచ్ఛథః ॥ ౧ ॥

**పదార్థః**-హే **అశ్వినా** జ్ఞానేన రక్షయా చ వ్యాప్తిమన్తౌ బ్రాహ్మణక్షత్రియౌ! **ఇమాః ఉ** ఏతాః ఖలు **దివిష్టయః** యశః ప్రకాశేచ్ఛవః ప్రజాః **ఉస్రా వామ్** వాసకౌ యువామ్ హవన్తే ఆహ్వయన్తి. హే శచీవసూ కర్మధనౌ ప్రజ్ఞాధనౌ వా! **అయమ్** ఏషః అహమపి **అవసే** రక్షణాయ **వామ్** యువామ్ **అహ్వే** ఆహ్వయామి, **హి** యతః, యువామ్ **విశం విశం** ప్రజాం ప్రజామ్ **గచ్ఛథః** ప్రాప్నుథః ॥ ౧ ॥

**భావార్థః-యత్ర బ్రహ్మ చ క్షత్రం చ సమ్యంచౌ చరతః సహ. తం లోకం పుణ్యం ప్రజ్ఞేషమ్ [యం ౨౦ । ౨౫] ఇతి శ్రుత్యుక్తదిశా యౌ బ్రాహ్మణక్షత్రియౌ రాష్ట్రం సౌభాగ్యశాలినం కర్తుమర్హతః, తయోః సంరక్షణం సర్వాభిః ప్రజాభిః ప్రాప్తవ్యమ్ ॥ ౧ ॥**

౭౫౩. 'అశ్వినౌ' దేవతగల ఈ మొదటి మంత్రము పూర్వార్చికయందు ౩౦౪వ మంత్రముపై పరమాత్మ మరియు అధ్యాపకులు ఉపదేశకుల పక్షములో వ్యాఖ్యానించబడినది. ఇచ్చట రాష్ట్రముయొక్క ఉన్నతికొరకు బ్రాహ్మణులు, క్షత్రియులను ఆహ్వానించబడినది.

**పదార్థము :-**(అశ్వినా) జ్ఞానము మరియు రక్షణ వ్యాప్తపరచునట్టి ఓ బ్రాహ్మణ మరియు క్షత్రియులారా! (ఇమాః ఉ) ఇట్టి (దివిష్టయః) యశః ప్రకాశమును గోరు (ఉస్రాః) ప్రజలమగు మేము (వామ్) నివాసకులగు మిమ్ము (హవన్తే) పిలుచుచున్నాము. (శచీవసూ) కర్మధర్మము మరియు ప్రజ్ఞాధనముల ధనికులారా! (అయమ్) నేనుకూడ ఈ (అవసే) రక్షణకొరకు (వామ్) మిమ్ము (అహ్వే) ఆహ్వానించుచున్నాను. (హి) ఏలన నీవు (విశం విశమ్) ప్రజలందరివద్దకు (గచ్ఛథః) చేరుచుందువుగదా! ॥౧॥

**భావార్థము :-**' ఏ రాష్ట్రములో బ్రాహ్మణ, క్షత్రియశక్తులు కలిసికట్టుగనుండునో, అట్టిరాష్ట్రమును నేను పుణ్యవంతమైనదిగా దలతును (యజు౨౦-౨౫) ఈ వేదవాక్యమునుసరించి బ్రాహ్మణులు మరియు క్షత్రియులు ఏ రాష్ట్రమును సౌభాగ్యవంతమొనర్చుటకు సమర్థవంతులైయుండెదరో, వారి సంరక్షణ ప్రజలందరును వహించవలసియుండును. ॥౧॥

753. O God and the Divine Power! All these people who desire to attain emancipation, call on you, O dwellers in the right knowledge and action! I also invoke you for help, for you are present in all beings who are your subjucts. [By Ashvinau are also meant teachers and preceptors.] II1II

౭౫౪. ఋషిః- వసిష్ఠః దేవతా- అశ్వినౌ ।

ఛన్దః- బార్హతః ప్రగాథః(సతోబృహతీ)। స్వరః- పఞ్చమః.

అథ పునస్తమేవ విషయమాహ.

౩ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨
౭౫౪. యువం చిత్రం దదథుర్భోజనం నరా చోదేథాం

౩ ౧ ౨ ౨౨ఉ ౩ ౧౨ ౩ ౧
సూనృతావతే । అర్వాగ్రథం సమనసా ని

౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర
యచ్ఛతం పిబతం సోమ్యం మధు ॥ ౨ ॥

౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర ౩ ౧౨ర ౩ ౧ ౨
